834.

VALLABHABHYUDAYAMU

KODANDARAMA KAVI

GOVERNMENT ORIENTAL MSS. LIBRARY
20 OCT 1943
TRIPLICANE P.O. MADRAS

UNIVERSITY OF MADRAS

834.

GOVERNMENT ORIENTAL MSS. LIBRARY
20 OCT 1943
TRIPLICANE P.O. MADRAS

GOVERNMENT ORIENTAL
20 OCT 1943
TRIPLICANE P

Madras University Telugu Series No. 8

834

GENERAL EDITOR

K. RAMAKRISHNAIYA, M. A.,

VALLABHABHYUDAYAMU

BY

BHATLAPENUMARTI

KODANDARAM KAVI

Madras University Telugu Series No. 8

834

VALLABHABHYUDAYAMU

BY

KODANDARAMA KAVI

EDITED BY

K. RAMAKRISHNAIYA, M.A.,

S. LAKSHMIPATHI SASTRY

UNIVERSITY OF MADRAS

1940

Price Rs. 1-8-0

మద్రాసు విశ్వవిద్యాలయాంధ్రగ్రంథమాల — నెం. 8

వల్లభాభ్యుదయము

భట్లపెనుమర్తి కోదండరామకవి

విరచితము

సంపాదకులు

కోరాడ రామకృష్ణయ్య ఎం. ఏ.,

శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రి

తెలుఁగు శాఖ

ప్రాచ్య పరిశోధన సంస్థ

మద్రాసు విశ్వవిద్యాలయము

రావు బ్రదర్సు (రిజిస్టర్డు) వారివలన,

మద్రాసు

శక్తిప్రెస్ లిమిటెడ్., (శాంతి ప్రెస్సున), ముద్రితము.

1940

వెల రు. 1-8-0

GOVERNMENT ORIENTAL MSS LIBRARY
20 OCT 1943
TRIPLICANE P.O., MADRAS

INTRODUCTION

"Vallabhābhyudaya", otherwise called "Srīkākulamāhāthmyam" by Kōdaṇḍarāmakavi of Bhatlapenumarti village in the Kistna District is a work in five āsvasās, dealing with the greatness and importance of Srikākula on the banks of the Kistna. It was the first capital city of the Andhras and the seat of their God "Andhra Vallabha" worshipped there by the Andhras and their kings from times immemorial down to the times of Krishna Devaraya—the poet Emperor of the Vijianagara Kingdom. It is this God Andhra Vallabha of Srikakula that making himself known to Krishna Devaraya of Vijianagar in a dream as the Telugu Raya, addressed the emperor as Kannada Raya and encouraged him to write the story of His (God's) marriage with Gōdā Devi otherwise called Āmuktamālyada, in the Telugu Language, since he considered this language to be the best of all vernaculars in the country. This work by Kōdaṇḍarāmakavi seems to be the only work in Telugu that attempted to record in a literary form the old traditions connected with the advent of the Andhras in this country and the commemoration of their coming into power in these parts by deification of their first king Andhra Vishnu as the God Hari. The King Andhra Vallabha is said to have ruled from Srikakula his first capital after overcoming his foe the Daitya Nisumbha, probably a powerful leader of the aboriginal (Nāga) tribes inhabiting this part of the Dandakāraṇya. Round the simple story of the Andhra settlement in Dandakāranya and their rise into power under the leadership of Andhra Vishnu, there grew up a lot of mystery and legend almost choking down the original historical truth. If from this overgrowth of centuries, we weed out the legendary matter we may get a glimpse of some facts connected with the early history of Andhras.

This work has already been acquired by Colonel Mackenzie more than a century ago and included in his memorable

collections. Soon after it was noticed by Prof. W. W. Wilson in his descriptive catalogue of the Oriental Manuscripts of Colonel Mackenzie as No. 26, Srīkākula Māhātmya, under the 'head Puranic and legendary literature in' Telugu. After giving a brief account of the legends connected with Srikakula and its greatness, Professor Wilson observes: "the form of Vishnu now worshipped at Srikakula is the Andhra Madhusudana, a celebrated king of ancient Telingana or Andhra Raya, the king being identified with the deity Madhusudana." It may be noted here that Andhra Kaumudi (a work on Telugu Grammar) refers to an old tradition that Hari having been born in the Kakula as the son of the king Suchandra (at the beginning of Kaliyuga) killed the demon Nisumbha and came to be worshipped by the world as "Āndhra Nādha." Brahmanda Purana also, it is said, records the same tradition though in a different manner while attempting to explain the significance of the name Trilinga as applied to this country. According to this, Andhra Vishnu ruled over this country with a big fort around it with Srisaila, Bhīmakālêsa, and Mahendragiri as its three limits, at whose gates Mahesa, the God Siva, kept watch with Trisula in his hand. This Andhra Vishnu fought with Nisumbha a great Rakshasa for thirteen yugas and having killed him in the end, lived in that country on the banks of the Godavary along with the Sages being worshipped by the three worlds.

A close study of this work of Kōdaṇḍarāmakavi seems to corroborate the tradition that it was the first king of the Andhras who established sovereignty and ruled over this part of the country some centuries before the Christian era, that was later deified and worshipped as the Andhra Vishnu, Andhra Nayaka or Andhra Vallabha.

After narrating a story attempting to justify the name given to the place, viz., Srīkākula, whose significance will be considered later, the poet adverts to the narration of an incident said to have happened a thousand years after Andhra Vishnu began to be worshipped as a God at Srikakula. At that time the emperor Sumati of the "*Hariti*" or "*Ahahpati*" family, the ruler

of the vast Indian empire and of world wide fame, started with a large army on a campaign of conquest, came to Andhradesa and with great pleasure paid a visit to Srikakula the seat of Vishnu. After being duly honoured by the sages then residing at the place, he was much pleased with them and wanted to do some good to them in return as a token of his friendliness towards them, and asked them "What can I do for you in this forest land?" The sages showed him the Lord Vishnu and requested him to raise for the Lord a temple with all the necessary gopuras and mandapas etc. and to make provision for the daily, monthly and annual celebrations of the God, so that it may shine as an ornament of his kingdom. Having heard the request of the sages the King Sumati paid his respects to the deity and exclaimed that the God there, was the very Lord of his own family, and that the Vishnu residing there was none else than the illustrious "*Āndhranādha*" the first Lord of Andhras. The sages were very happy to learn such a thing from him and told him the old story how Brahma made tapas and made Kākulādhipa reside there. Then the king made his offering to the God and called himself "*Āndhra Nāyaka Dāsa*", the servant of the Andhra Nayaka. This is how, it seems that the God Kākuladhipa came to be known henceforward as "Andhra Nādha". The king Sumati stayed there for a time to fulfil his promise to the sages, called for the best architects, sculptors and other workmen and got a grand temple built with all the necessary accompaniments, and gardens laid. Then when the summer season came he was very sorry to find the river Sahyaja (Kistna) getting dry, and water not being available for the worship of the God. He got a big tank constructed but was not satisfied with the water as it was unfit to be used for the worship of the Lord. Then the Lord himself came to the rescue of the king and sent his Chakra which broke the earth instantaneously and brought the water from *Rasātala*. That is how the tank got the name of "*Chakra theertha*". After making all other provisions for the worship of the Lord he brought a number of families of Brahmins learned in Vaishnava cult and got them settled there. Then having worshipped

the God the king Sumati is said to have returned with all his armies to his capital city '*Visālā Nagara*', in great pomp. The descendants of this King also worshipped the Lord on the banks of the Kistna and thus prospered.

Though it is not possible to identify the king Sumati of our story with any personage so far known to history, considerable significance has to be attached at least to some of the points connected with the king of this story. He is described as ruling over the whole of Bharata Varsha and as belonging to *Hantikula* which may be read as the *Haritikula* according to one Ms, and '*ahahpatikula*' solar family according to the other. He knows the Andhra country and was much interested in seeing it and visiting the God at Srikakula, whom he identified as the God of his own family and called himself "Āndhra nāyaka dāsa." These points may be taken to indicate that this Sumati was a king of the Andhra Bhritya dynasty and of the Haritikula branch, and was also the monarch of at least a large part of Bharata Varsha, with Visālānagara as his capital. The second reading *ahahpatikula* does not seem to fit in, as the Andhras are not known to have belonged to the solar family.

Among the early kings of the Andhra dynasty we do not hear of any belonging to the Haritikula or Harita branch. But an inscription found at Malavelli of the Shimoga District, on a pillar in front of the Kaleswara temple makes mention of a Satakarni who is said to be a 'Hariti-putto,' son of Hariti, and at the same time he is called 'Viṇhu Kadda Chutu Kulānanda' and he was ruling southern Kuntala with Vaijayanti (Banavasi) as his capital under the suzerainty of the Andhra monarchs. Thus we learn from the inscription that among the Satakarni or Andhra kings there were some who were sons of Hariti or who belong to Hariti family and our Sumati may be one of those of the Hariti family who were ruling as governors of the Malva country with Visalanagara as their capital since Ujjaini of Malva is otherwise known as Visalanagara. Whether the Sumati of our story had his capital at 'Visalanagara' in Magadha or in

Malva he must have lived sometime before the end of the 2nd century A.D., *i.e.*, before the fall of the Andhra Empire.

When Sumati visited Sri-kakula it appears that it was not in a very flourishing condition. It was the seat of some sages and the god was without a temple. Though this was the first capital city of the Andhras where Andhra Vishnu the son of Suchandra—according to the tradition recorded in the Andhra Kaumudi—is said to have established his kingdom, it must have fallen into decay since the Dhanyakataka has come into prominence as a great Buddhist centre and also as the capital. We learn from the account given by Magesthenese that even by the 3rd century B.C. when Chandragupta Maurya was ruling over the empire, Andhras were very powerful and were said to be second in power to the emperor, and to have possessed 1,00,000 infantry, 20,000 cavalry and 1,000 elephants, etc. So this Srikakula could not have been the capital of such a powerful state about the 3rd century B.C. We have therefore to presume that the original capital of Srikakula of Andhra Vishnu had been washed* away by the river, and that the capital already transferred to some other neighbouring place, most probably to Dhanyakataka, which even by that time must have been in a very flourishing condition, since its neighbouring place Amaravati seems to have already become the seat of a magnificent† Buddhist Stupa, bearing sculptures and inscriptions in old Maurya character of about 200 years before the Christian era.

* The site of the ancient town (N. lat. 20, 28 E. Long. 85, 55) has been washed away by the river. (Rea. Proc. Govt. of Madras, Publication No. 428, dated June 18, 1892). (Foot note on p. 195 Early History of India by Vincent A. Smith).

† The date of the early Andhra kings whose inscriptions are found at Amaravati through whose influence the outer rail is said to have been erected may be fixed to about the middle of the 2nd century A.D.........The Stupa itself is much older as is shown both by the sculptures and the inscriptions—especially one in the Maurya character recording the gift of a pillar by the General Munda Kuntala. This inscription (No. 4) was a fragment in letters of the Mauryan type. This shows that though in the second century vast additions if not almost an entire reconstruction was effected, the great Chaitya dates originally from perhaps 200 B.C. (Burgess: Stupas of Amaravati and Jaggayya Peta)."

It is perhaps foreseeing such a contingency as this that the Lord Vishnu, it is said, when requested by Brahma to stay there, told him that he would stay there according to his request, for a thousand years, but, when with the advent of the Kali age, the Brahmins become corrupt and loose in their customs, he would go away to his original seat on the banks of the Ganges.

In the second Aswasa in an answer to a question by the sages, Suta informs them that Vishnu became invisible at the end of the Kali age, along with his temple and Prākāra, the compound wall and lived in a cavity of the earth, thus accepting a temporary residence in *Nāgaloka.* He would thus stay in the cavity of the earth being worshipped there by Varuna and Naga chiefs till the advent of Kritayuga. When the Lord left the place of Kākula, the tank *Chakratheertha* also became dry. Seeing this the river Kistna took *Chakratheertha* into her bosom.

This answer of Suta to sages clearly shows that the city of Kākula along with the temple, prakaras and the tank has fallen into the bed of the river Kistna, washed away by the innundations of the river. So naturally the God Andhra Vallabha had to disappear and go back to his original seat at Ahichatrapura on the banks of the Ganges. Whatever be the original name of this place, there is a tradition that this city owed its name to a Buddhist brahmin controversy that was once held there in which Brahmanism prevailed over Buddhism. A king by name Mahāmati was on a visit to the place to worship Lord Srivallabha. In his presence there was held a big controversy between the upholders of the rival faiths of Buddhism and Brahmanism. The king placed a snake in a pot, and covered it up without their knowledge. Both the parties were asked to say what exactly it contained and that was made the test of the greatness of their rival faiths. The Buddhists answered that the pot contained nothing but a snake. But the Brahmins said that even if it should contain a snake, it would turn into a white umbrella. When the king opened the cover of the pot

before them lo! there was a white umbrella in it. The king was much pleased and worshipped the Brahmins, the Buddhists having had to part from the country. From that time onwards the seat of Srivallabha got the name of Ahichatrapura.

Another story indicative of the predominance or the triumph of Brahminism over Buddhism, and the proficiency of the Brahmins of those days in 'Ābhicārika' or magic cult, as inculcated in Atharva Veda, is also narrated. It is significant that it was about this time that the God Srivallabha wanted to go back to Srikakula. Sudakshina, otherwise called Mukkantiswara, who was born by the grace of Sankara was the king of *Dharanivarana nagara* which is no other than 'Dharanikota' on the banks of Kistna. He was a devotee of Sankara and having pleased Him by tapas, obtained a pair of magic sandals. Encouraged by Narada he went to Ahichatrapura to worship the Lord Srivallabha. While he was bathing in the Ganges, his sandals were stolen away, but the Brahmins of Ahichatrapura, by their magical powers got the sandals restored to him. Being pleased he invited them to his country and offered grants of land. Accordingly when there was a famine in North India six thousand families of Brahmins migrated to the banks of Kistna, and were provided with lands and agraharas by the king Mukkantiswara. These were known afterwards as '*ārvēla*' Brahmins, who formed into a sect of Telugu Brahmins by themselves. This Mukkantijanapati seems to be no other than the 'Trilochana pallava' who about the beginning of the sixth century A.D. ruled over the Telugu country with 'Dharanikota' as his capital. Some of the Agraharas granted by him were renewed by some later kings like Vikramaditya I of 660 A.D., and by Kōtakēta rāja of the 12th century A.D. Palkuriki Somana in his Basavapurana mentions about the encounter of this Mukkanti with the Chola king *Karikāla* who is said to have deprived him of his third eye. Thus this Mukkantiswara who was a staunch saivite, endeavoured to revive Brahmanic religion in this country by establishing extensive Brahminic settlements and by rooting out Buddhist and Jaina faiths from the country. In this manner he seems to have

paved the way for the return of the God Andhra Vallabha to Srikākula.

But it is not until six or seven centuries later that the God chose to get himself reinstalled in his seat at Srikakula. The credit of having done this fell to the lot of one Anantapāla, minister and commander-in-chief of Narasimhavarman son of Anangapala the king of Orissa. Narasimhavarman has sent Anantapala on a mission to conquer southern country and subdue the kingdom of Kanchi. The latter started with a large army to the south and visited many holy places on the way. After visiting Srikurma, Simhachala, he had his bath in the river Godavary, and after crossing it came to Srikakula on the banks of the Kistna. Here he met his parents who left him long ago in the Orissa country on their way to Kasi, while he was yet a child. He heard from them the greatness of the God of Srikakula, and wanted to reinstall him in his place, but the idol could not be found. He fasts and the God appears in a dream and informs him that He is the Lord of Ahichatrapura, that he desires to reside in Kakula and that he would find him in a pit of the *Kāravellika* plant in the backyard of the house of a Brahmin named Vamana Sarma in Sankarapura on the banks of the river Brahmakundin. The commander was much pleased, sent his purohit, got the idol of the Lord and with great pomp and splendour had him reinstalled in the temple of Kakula according to the rites of Vikhānasa cult. Thus Andhra Vishnu came back and took his seat at Srikakula fulfilling his promise made to Brahma.

From the tradition recorded in this work we learn that the place 'Srikakula' derived its name from the incident of Brahma performing tapas on the banks of the river Kistna at the bidding of Vishnu himself. When he came to this place and saw the river Kistna flowing through the thick forest of Dandaka, it seems he was so much astonished at the beauty and grandeur of the place, that he assumed many forms to see and enjoy the beauty of the scene. Gods from heaven paid a visit to him there at the same time, and requested him to name the place as '*Kākula*', since he, the Brahma, became

perturbed or assumed many a form at that place (Kā+ākula). The derivation offered and the story in justification of that Sanskritic derivation of the word, seem to be clearly the result of later puranic or legendry development. For, the name of the place as referred to in some of the inscriptions of the 12th and 13th centuries and in '*Kridābhirāma*' a kind of dramatic composition of the 15th century, appears as '*Kākolanu*' (Kākolani-tirunāḷḷu) which seems to indicate that the place got its name from a big tank nearby in that great forest of Dandaka. Kāṟ-(kāḍu=Forest)+Kolanu (=a tank)=Kārkolanu 7Kākolanu. The Chakratirtha referred to in the story as having been brought into existence by the Chakra of God Vishnu, is perhaps a tank that has already been there, later sanctified by being connected with the story of Vishnu's advent to that place. Kulam is the earlier Dravidian form of the Telugu word 'Kolanu' (*cf.* Tam.Kan.kulam=tank) and this form seems to have been preserved in the word 'Kākulam,' a form more amenable than the other to the Sanskrit derivation offered. This, no doubt, may be considered as an apt illustration of the remark made by Kumārilabhatta, the Mimamsa Scholar of the 7th century A.D. in his work 'Tantravartika', as to how foreign words—and indigenous Dravidian words also among them—are construed by Sanskrit scholars to be of Sanskritic origin, and plausible derivations from Sanskrit roots and words which fit in with their meanings are offered to them. Even the names of some of the rivers of the country like the Kistna (perhaps originally Mysoliyāṟ—black-river, the Godavary (perhaps—godā—(v.) ēru (∠ār=river), the Kāveri—(Kāvu—red, ēri=ēru∠āru=river) etc. seem to have been considered as Sanskrit forms and later construed as such. Whether it was the big tank constructed by the king Sumati or some other earlier one that has been washed away by the river, that gave the name to the place, the inscriptional as well as the literary evidence regarding the form of the word, from 12th century onwards goes to show that the place got its name from a great tank nearby.

The tradition regarding the migrations of the Lord Andhra Vallabha from the original seat at Ahichatrapura on

the banks of the Ganges to Kakula on the banks of the river Kistna, and back again, might perhaps indicate some remenisences of the migrations of the Andhras themselves who were his devotees. From the account given in *Aitareya Brahmana* the Andhras appear to be a mixed tribe that migrated from the Gangetic plain to the South of the Vindhyas, having been ostracised from society by the more orthodox section of the Aryans. Having crossed the Vindhyas this adventurous tribe moved further South and formed settlements in the fertile valleys of the Godavary and Kistna, and later on having subdued some of the Naga rulers of the country, seem to have carved out a kingdom on the banks of the river Kistna, which in course of time extended its dominion and became so powerful as to establish an empire with Magadha as its capital. Ahichatrapura on the Ganges which according to the tradition recorded in this work is the original seat of Andhra Vishnu, is very near Magadha. Hence it may perhaps be said that the God preferred to go to his original seat when his devotees came into power in that country. But the legend attributes his going back to Ahichatrapura to the advent of Kaliyuga with all the evils attached to it according to the Puranic writers, which perhaps indicates the predominance of the rival faith of Buddhism in the Telugu country over the Brahmanic religion. During the period of the rule of Andhra Dynasty, Buddhism was really holding sway over the Telugu country, as is evidenced by the Buddhist Bremains discovered at Amaravati, Dharanikota and other places on the banks of Kistna and generally traced to that period. Later when Andhra Vishnu who first established the kingdom came to be identified with God Vishnu, the votaries of the Brahmanic religion seem to have interpreted the colapsing of the temple and the tank in the river bed as the God himself going away from Srikakula owing to the corruption that prevailed during the Buddhistic period. Then the narration of the story of Mukkantiswara—a staunch saivite king, who encouraged the Brahmanic faith in this land by making large grants of land to thousands of Brahmin immigrants from the banks of the Ganges, seems to

pave the way for the return of the God of Ahichatrapura, from the banks of the Ganges to his old seat on the banks of the Kistna. But it is not until after the lapse of some more centuries, (*i.e.*, perhaps until Buddhism has been completely banished from the country) that, as the story says, the God got himself reinstalled in his place at Srikakula, through the services of Anantapala the commander of the king of Kalinga. Thus though the kings of the Andhra Dynasty who ruled an empire, were heard of no more in the literature of the language of the country, at least their presiding deity, the Andhra Vishnu of Srikakula who later called himself *Telugu Vallabha*, has ever been in the memory of Andhras and worshipped by later emperors, poets, and devotees.

The author mentions in the colophon at the end of each Aswasa that this story of Srikakula Mahatmya forms part of the Uttarakhanda of Brahmandapurana. A small work in Sanskrit recently discovered claims that it is a part of the Narada Samhita of the Brahmandapurana. But in the copies of the Brahmandapurana available to us, this portion is not to be found. The poet Kodandarama Kavi mentions in the introductory portion of his work that Lord Sree Ranganadha came to him in the form of a Brahmin and gave him a copy of the work in Sanskrit which was in a disordered condition and requested him to put it in proper order in Telugu. But this is after all in a dream, and the Sanskrit work of that name now available to us varies in many respects from the Telugu work of Kodandarama Kavi.

As in most of the Puranas the story is narrated by Suta to the congregation of the sages in Naimisaranya at the great sacrifice performed there. Narada was introduced, who informed the sages that he was coming from Srikakula where he went to witness the great festival of the Lord Andhra Vishnu. The sages ask him to speak about the greatness of the place, but he throws the burden on Suta and departs. The Sanskrit version now available makes Narada narrate the story of Srikakula Mahatmya and since there are more points of difference than agreement between the two we can be sure that our poet

had not followed this version in Sanskrit when he composed his work in Telugu.

This work is written in a simple narrative style and though it contains many Prabandha characteristics, elaborate descriptions are generally avoided and lively interest is kept up throughout the narration. The author himself says that he has undertaken the work even without a proper study of Siddhanta Kaumudi. But that did not stand in his way, since he was proficient in his knowledge of *lakshya* and *lakshana* of the Telugu language in which he proposed to write his poem by the grace of Lord Andhra Vallabha. He belongs to Haritasagotra and is the son of Gopala Sachiva. As he himself, unlike many other Telugu poets, refrained from giving any more particulars about his family and relationship considering it to be a mere waste of breath, we know nothing more about them. He mentioned 'Srimat Tirumala Tatacharya' as his guru. But we are not sure that he is the same as the one coupled with the name of Tenali Ramakrishna Kavi of the 17th century A.D. There is no other clue to fix his date.

Thus though Srikakulam and its presiding deity are so closely connected with the early history of the Andhras, they do not seem to have paid sufficient attention to them. The great and invaluable monuments of their art and culture that lay imbeded in the old Buddhistic stupas at Amaravati, Jaggayyapeta, Nagarjunakonda and other neighbouring places on the banks of Kistna were unearthed only very recently. In fact even Telugu Literature contains very few references to the Lord Andhra Vishnu of Srikakula. Anantamatya mentions in his Bhojarajeeya that his father Mummadi Tikka was a devotee of Andhra Vallabha the Lord of Srikakula. The next reference is that in 'Kridabhirama' where one or two incidents connected with the story of Andhra Vallabha were referred to, in connection with a reference to the festival of the Lord. It is really the Emperor Krishnadevaraya that revived after a long time the imperial greatness of Andhras and of their presiding deity of Srikakula. We find only two more Satakas in Telugu Literature connected with

this Lord of Andhras *viz., Āndhra nāyaka sataka* ' by Kāsulapati Purushothama Kavi and *Srihari Sataka* by an unknown author.

This work has been edited with the help of two manuscripts one available in the Government Oriental Manuscript Library of Madras, and another secured for me from the neighbourhood of Srikakula by Vidvan Sringaram Ayyamacharyulu Garu a native of Srikakulam. The latter has supplied many readings and portions lost in the other manuscript. My thanks are due to him for the help rendered in securing this manuscript.

I hope that this work of Kodandarama Kavi will be a welcome addition to the Literature of the Andhras, since it happens to be the only work that records in a literary form some of the oldest traditions connected with these people and their God on the banks of the river Kistna.

University Buildings
Madras.
1—10—1940.

K. R.

—

GOVERNMENT ORIENTAL MSS LIBRARY
20 OCT 1943
TRIPLICANE P.O. MADRAS

వల్లభాభ్యుదయము

పీఠిక

శ్రీవల్లభుని - విష్ణుని - అభ్యుదయము ఇందు వర్ణింపఁబడుట చేత శ్రీవల్లభాభ్యుదయ మనియు సంగ్రహముగా వల్లభాభ్యుదయ మనియు నీ గ్రంథమునకుఁ బేరు. ఆంధ్రవిష్ణునకు - ఆంధ్రవల్లభుఁ డనియుఁ గవి వాడెను. దీనికి కాకుళక్షేత్రమాహాత్మ్యమను నామాంతరమును కవియే తెలిపియున్నాఁడు. కాకుళక్షేత్ర నాయకునకుఁ గాకుళేశ్వరుఁ డనియు ఆంధ్రనాయకుండనియు ఆంధ్ర వల్లభుఁడనియుఁ బేళ్లు గలవు. ఇది గద్యపద్యాత్మక చంపూ ప్రబంధము. ఇది రచించిన కవీశ్వరుఁడు భట్లపెనుమర్తి కోదండ రామకవి. వీనిది హారితసగోత్రము. ఈతఁడు గోపాల సచివతనూభవుఁడు, శ్రీమత్తిరుమల తాతాచార్యుల శిష్యుఁడు, విష్ణుభక్తి గల వాఁడు. సచివ పుత్రుఁడును తాతాచార్యులవారి శిష్యుఁడును ననుటచే వైష్ణవమత మవలంబించిన నియోగులశాఖవాఁడని యుఁ దోఁచుచున్నది. ఈ ఆశ్వాసాంత గద్యము లం దిట్లున్నది :—

"ఇది శ్రీమత్తిరుమల తాతగురు గురుచరణాబ్జయుగళీ సమాశ్రయణ దురితలతాలవిత్ర హారితసగోత్రపవిత్ర భట్లపెనుమర్తికులోద్భవ గోపాలసచివ తనూభవ విద్వజ్జనవినుతాభిరామ కోదండరామ ప్రణీతంబైన బ్రహ్మాండోత్తర ఖండంబున శ్రీవల్లభాభ్యుదయం బను కాకుళక్షేత్రమాహాత్మ్యంబునందు"

కవులు తమ గ్రంథములలోఁ దమ వంశాదికమును వర్ణించు సందర్భమును బట్టి యా కవి కాలమును, కవి వంశవిశేషములను గ్రహించుట సంప్రదాయసిద్ధము. మన కవి తనవంశము మొదలగు వానిని వర్ణింపకుండుటయే కాక, 'తనుబంధ సంబంధాన్వయ పరంపరాభి వర్ణనసేయుట వృథానులాపం'బని మనంబున నిశ్చయించెను.—

'నా నేర్చిన విధంబున (కృతి) రచియింప నుద్యుక్తుండనై,

క. తొలిజన్మ సంప్రదాయము
తెలమి వితర్కించిచూడ నెయ్యెయ్యవియో

తెలియవు ఇఁకముందఱిరాఁ
గల తత్తత్ సంప్రదాయ కథ యెయ్యెదియో.

వ. అని వితర్కించి చూడఁబ్రకృతి నస్మదీయ తనుబంధ సంబంధాన్వయపరంపరాభి వర్ణన సేయుట వృథానులాపం బని మనంబున నిశ్చయించి యంచితంబగు భగవద్గుణానుభవంబు సేయ నిఖిల కల్మషాపహారంబును నతిపావనంబు నగు నని తలంచి తన్మాహాత్మ్యం బభివర్ణించెద”

అని చెప్పినాఁడు ఈతఁడు గావించిన కవిస్తుతిలో వాల్మీకిని భక్తుల గణములోఁజేర్చి తలంచెను. ‘ఆదిము వామలూరుతనయాగ్రణి నారదునిం బరాశరుర్ - - - - సాత్యవతేయు, భీష్ము, కాళిదాస, మాఘు, భారవి, దండి, సౌమిల్ల మయూర చోరులను స్మరించి ప్రాకృత సత్కవీంద్రుల...... నుతించి సూరిజనుల్ సేవించి భావించెదన్’ అని యనెనుగాని ఆంధ్రకవులపేళ్లు నెత్తనేలేదు. ఒక పద్యమున “ఋషివర్యుల బురాతన కవి సార్వభౌముల బుధప్రకరంబుల సన్నుతించి యాధునిక కవీంద్రులం బొగడి” అని చెప్పుటచే నడుమ నాంధ్రకవి స్తుతి చేసిన పద్యముండి యుండునా యని యొక యూహ పొడముట కవకాశము గలదు గాని నామములు ప్రత్యేకము చెప్పక మొత్తముమీఁదఁ గవీంద్రుల నుతియించి యని చెప్పుటయుఁ గొందఱి సంప్రదాయమునఁ గలదు.

ఈతఁడు శ్రీమత్తిరుమల తాతాచార్యుల శిష్యుఁ డగుటచేఁ బదునాఱవ శతాబ్ది చివరభాగమున నున్నవాఁ డనవచ్చును. కాని యాతని గురువు పదునాఱవ శతాబ్దిలో నున్న తాతాచార్యులే యనుట కాధారము గనఁబడు.

గ్రంథాంతమునఁ గల యీక్రింది పద్యములో విక్రమ సంవత్సర కార్తికపూర్ణిమనాఁడు కవి గ్రంథము పూర్తిచేసినట్లున్నది. అందు వారాదులపేళ్లు లేక పోవుటచేత నేవిక్రమ సంవత్సరమో నిర్ణయింప నవకాశము లేదు.

“విక్రమాఖ్యాబ్ద కార్తికవిశద పక్ష పూర్ణమాసికి వల్లభాభ్యుదయమెల్లఁ,
బూర్తిగావించె భట్లపెన్మర్తి వంశ రత్న మీభువి కోదండ రామ సుకవి.”

ఈకవి యితరప్రబంధకర్తలవలెనే ఇష్టదేవతాస్తుతి చేసెను. అందు మొట్టమొదట ‘శ్రీ కాకుళ నాథుని స్తుతియించు

20 OCT 1943
TRIPLICANE P.O. MADRAS

నపుడు “శ్రీ మత్కాకుళనాథు మాధవు విరించిప్రార్థనాధీను సుత్రామాశ్మోపమ మేచకాంగు ..... జగద్వల్లభస్వామిన్ సద్గుణు నాశ్రయించెద నభీష్టప్రాప్తికి న్నిష్ఠతోన్” అని వర్ణించెను. ఇందు విష్ణునిగాఁ గాకుళేశుని వర్ణించుటయే కాక కథా సూచ్యార్థ సూచన చేయుచు బ్రహ్మప్రార్థనమున కధీనుఁడనుటచేత బ్రహ్మప్రార్థనా ప్రకారము ‘కాకుళమున మహా విష్ణువు’ నివసించెనన్నగాథను సూచించెను. రెండవ పద్యమున వేంకటాచల నికేతనుని నుతించెను. హయగ్రీవ స్తవము శ్రీధరలక్ష్మీ విష్వక్సేనస్మరణము శఠకోపయతిభజనము నాథముని పుండరీకాక్ష రామమిశ్రుల స్మరణము నొనర్చి యామున పరాంకుశ రామానుజార్యులను ప్రేమ నుడివి సర్వగురువుల నుతియించి పరమ దేశిక వరుల సపర్యచేసి యాచార్య వరులను నిత్య సూరులను మనమున సేవించి వాల్మీకి నారద పరాశర సాత్యవతేయ భీష్మ ప్రహ్లాదాంబరీష శుక శౌనక పుండరీక దాల్భ్య వసిష్ఠులకు మ్రొక్కెను. ఇది యంతయు మనకవి వైష్ణవమతాభినివేశమును దెల్పును.

ఈకవి కుకవులను దస్కరులనుగా నీక్రిందిరీతిని వర్ణించెను.

“ధనికుల గేహవాటికలఁ దస్కరుఁ డర్థ మపహ్నవించు చా
టున బుధపుంగవ ప్రకృత పుస్తక శబ్దవిశేష సంగతుల్
మనమున నెంతయుం బడసి మాలిన యా కుకవిప్రణీతనూ
తనకృతి సత్సభాప్రకటితం బయినన్ భువి నాదరింతురే.”

ఈకవి సంస్కృతాంధ్ర భాషలఁ గవితాలతతో ననువుగా నెనయిక గలుగునట్లు రచింపఁగలవాఁడే. అయినను ఆతనికాలమునఁ గౌముది మొదలగు వ్యాకరణ గ్రంథములు చదివి తత్సంస్కారముతో నాంధ్రకవిత్వము చెప్పుట విద్వత్కవులలోఁ నాచారమైయుండి యుండును. ఈతఁ డట్లు సంస్కృత వ్యాకరణములలో మూలగ్రంథమగు కౌముది యైనను చదువకే చక్కఁగాఁ గవిత్వము చెప్ప సమర్థుఁడయ్యెను. ఎంత సమర్థుఁడైనను సమకాలమువారు దానిని మెచ్చక కౌముదియైనను జదువకే కవిత్వము చెప్పినాఁడని

యాక్షేపించియుందురు. దాని పరిహారమునకును దనకవితా నైపుణ్య ప్రకటనమునకును గాబోలు గవి యీ రీతిగాఁ జెప్పియుండెను.

"ఉ. కౌముదియైననుం జదువకే రచియించె నటంచుఁ జిత్తముల్
1 కోమలమేల ? శబ్దచయగుంభన లక్షణ లక్ష్యవైఖరిన్
బ్రేమఁ దలిర్పఁజేసెద గరిష్ఠబుధాగ్రణులార ! వల్లభ
స్వామి వరప్రసాద విభవం బిది సత్కృతిగాఁ దలంపుఁడీ."

కౌముదియైనను జదువకే గ్రంథము రచియించె నని మీ మనసులలోఁ దేలికగాఁ జూడనేల. నేను చేయు శబ్దచయరచన లక్ష్య లక్షణ వైఖరి ననుసరించియుండును అని కవి చెప్పుటవలన మన కవి సంస్కృత వ్యాకరణ పఠనాపేక్ష లేకయే ఆంధ్రగ్రంథములందలి లక్ష్య లక్షణముల ననుసరించియే భాషాజ్ఞానము సంపాదించి యీ ప్రబంధము రచియించె నని తెలియవచ్చుచున్నది. సంస్కృత వ్యాకరణాపేక్ష లేకయే లక్ష్యలక్షణావిరుద్ధమగు రచనచేయఁగలుగుటచే మనకవి భాషా స్వాతంత్ర్యమును పోషించినాఁడు. ఇప్పటి వారిలోఁ గూడ గొందఱు కౌముది మొదలగునవి పఠింపకయే సత్కృతులు రచింపఁగలవారు గలరు. ఆంధ్రభాషాగ్రంథ పఠనముననే లక్ష్య లక్షణజ్ఞాన మలవఱచుకొని సలక్షణగ్రంథములు రచింపఁగలుగుట భాషా భాగ్యమే కదా.

ఈతని కవిత్వమున నీతఁడుసంస్కృతవ్యాకరణమ్మునఁ గౌముదియైనను జదువకపోవుటచేఁ గలుగు లోపము లంతగా లేవు. కాని తత్కాలమున వాడుకలోఁగల రూపములు, దేశిపదములు, వైరిసమాసములు నచ్చటచ్చటఁ బ్రయుక్తములై యున్నవి. వాని ప్రయోగమునకును గౌముదీ పఠనమునకు నంత సంబంధము లేదు. అవి వాడుకనుబట్టి కొందఱు ప్రయోగించుట కలదు. కొన్ని గ్రంథములలోఁ బరిష్కర్తలు దిద్దివేయుటచేతఁ గొన్ని యదృశ్యము లగుచున్నవి. కొన్నిదోషములు లేఖక కల్పితము

1. కుములు. అనుదానికి కూములు అని ప్రయోగించి యుండెనేమో-కూముల నేల ?

లును గలవు. వానిలోఁ గవికృతములేవో లేఖకకృతములేవో గ్రహించి వేర్పఱచుట పరిష్కర్తలచేతిలో నున్నది.

వస్తి, ఇవ్వ- మొదలగు రూపములు - అమృతపడి, నారద తపసి, పూర్వాపరతరంబులు మొదలగు- వైరిసమాసములు, కైంకరియము, (కైంకర్యమనుటకు) పదిలెము (పదిలమనుటకు) మొదలగు రూపములు, 'చదువకన్' అని వ్యతిరేక క్త్వార్థకరూపము ద్రుతాంతముగాఁ బ్రయోగించుట, చేయుచున్నత్యర్థము అనుచోట ద్రుతము పైని అచ్చు పరమగునపుడు ద్రుతమునకు ద్విత్వము వచ్చుట, 'అనివారిత మా జనన వ్యథార్తయై' అనుపట్టున-సిద్ధసమాస మధ్య పదముతో భిన్నపదమునకు అన్వయము మొదలగు కొన్ని వ్యాకరణ విరోధములు ఇందుగలవు.

ఈకవి అసికినియా, సర్జులు, విహాయితము మొదలగు కొన్ని మాఱుమూలపదము లుపయోగించెను. అవి ఆకాలమున ఆప్రాంతమున వాడుకలో నున్నవని తోఁచెడిని. లేదా కవికి దొరకిన మూల గ్రంథమున నున్నవో !.

మూలగ్రంథము.

ఆశ్వాసాంత గద్యములందు "కోదండరామ ప్రణీతంబయిన బ్రహ్మాండ పురాణోత్తర ఖండంబున శ్రీ వల్లభాభ్యుదయంబను కాకుళక్షేత్ర మాహాత్మ్యంబునందు" అని యుండుటనుబట్టి దీనికి మూలము బ్రహ్మాండ పురాణోత్తరఖండంబునఁ గలదని తలంపవలసియున్నది. కాని యం దీకథ గానరాకున్నది. ఇది యిట్లుండ,

మన కవికి 'స్వప్నంబున నొక్క దివ్యపురుషుఁడు సాక్షాత్కరించి ప్రత్యక్షతాళీదళ సంపుటం బొసంగి యొక్కకృతి చమత్కృతిగా రచియింపుమనిన నగ్రాహ్యంబుగా నేమఱి యూరకుండె'నఁట. కొన్ని దినంబులు గడచిన పిమ్మట నొక్కనాఁ డపరరాత్రంబున స్వప్నావేశంబున తాను ప్రాతఃకాలమున స్నానాద్యనుష్ఠానములు గావించి కూర్చుండిన సమయంబున విప్రపర్యాపమునఁ బ్రసన్నుఁడై

విష్ణువు "ఆంధ్రకావ్యరచనాసామర్థ్య కోదండరామాహ్వయా!" అని పిలిచి నిజకరంబునఁ దనదుపురాతన సంస్కృత శ్రీకోశంబును నొసఁగఁగా నిది యెయ్యదియని కవి యడుగుటయును "శ్రీకాకుళ క్షేత్ర మాహాత్మ్యం బిది. వ్యత్యస్తంబై యున్న యది. యథాక్రమంబుగా నొనరించి సవిస్తరంబు గావింపు మని యడిగినఁ దదనంతరంబు. నీ వెవ్వ రని యే నడిగినఁ దాను శ్రీరంగపట్టణ రంగనాథుఁడ నని తనయన్వయాభిధానంబులు తేటపడ నెఱింగించిన భోజనానంతరంబున సకల సంభాషణంబులకు ననుకూలంబు రమ్మని యాద్విజు నస్మద్గృహంబునకుం దోడ్కొనివచ్చి యొకవిప్రుని తో నిష్టాలాప సంభాషణంబున నుండె నంత సూపోదన శాక పాక యత్న పరుండనై యేఁగుటయు మాధ్యాహ్నిక స్నానమొనరించి పూతాంశుక పరివృతుండ నగుచు దిగ్గన మేల్కాంచి".

అనియు నుండుటచేత శ్రీకాకుళక్షేత్ర మాహాత్మ్యమును దెలుపు సంస్కృత తాళపత్ర గ్రంథ మొకటి యాతనికి దొరకినట్లును అది వ్యత్యస్తముగా నుండుటచేత యథాక్రమముగా సరిచేసి సవిస్తరముగా రచించినట్టును స్పష్టమగుచున్నది.

ఇచట సవిస్తరముగా రచియింపుమనెనుగాని తెనిఁగింపుమనలేదు గాని పరమేశ్వరుఁడు కోదండరామకవిని బిలిచినపుడు 'ఆంధ్రకావ్యరచనా సామర్థ్య' యనుటచేత నాతఁడు ఆంధ్రీకరించుట కానతిచ్చినట్లు కవి సూచించి యుండునని యూహింపఁ దగును. గద్యములలో నున్న "బ్రహ్మాండ పురాణోత్తరఖండమున" అనుదానినిబట్టి యాతనికిలభించిన తాటియాకుల సంస్కృతగ్రంథము బ్రహ్మాండ పురాణోత్తరఖండమునందలి శ్రీకాకుళక్షేత్ర మాహాత్మ్యమని యూహింపఁదగును శ్రీరంగపట్టణ నివాసి కవి కిచ్చునప్పటికే యది వ్యత్యస్తముగా నున్నదనుటచేత అది ఖిలమయినదనియు బ్రహ్మాండ పురాణమునఁ గానవచ్చు స్థితిలో లేదనియు దోఁచెడిని. ప్రస్తుతము ప్రకటితమైయున్న బ్రహ్మాండ రాపు

ణమున శ్రీకాకుళ మాహాత్మ్యకథ లభ్యము గాదయ్యెను. ఈ ప్రబంధమునఁగల యితివృత్త మాతనికి లభించిన తాటియాకుల పుస్తకములో సంగ్రహముగానున్నది యని తలంపఁదగును. లేదా వ్యత్యస్తముగా జిరకాలమునుండి దేశమున వ్యాపించియున్న స్థలమాహాత్మ్యమును గూర్చిన గాథల నన్నిటిని గ్రొవ్వుచేసి యీతఁడే యొక ప్రణాళిక నేర్పఱచికొని రచించియుండును. వైఖానస మతప్రాశస్త్యమును జాటుచు నీ స్థలమాహాత్మ్యమును వర్ణించు నొక సంస్కృత గ్రంథము బ్రహ్మాండ పురాణాంతర్గతమగు నారద సంహితయను పేరితోఁ గలదు. దానికిని దీనికిని విశేష వ్యత్యాసము కలదు.

చరిత్రాంశములు.

ఇందలి యితివృత్తము కేవలము పురాణగాథయేకాక ప్రాచీనకాలమందలి యాంధ్రదేశ సంఘస్థితులను దేశచరిత్రమును రాజుల పరివర్తనమును దెలుపుచు ముఖ్యముగాఁ బ్రాచీనాంధ్ర రాజుల చరిత్రమును సూచించుచున్నది.

ఒకప్పు డార్యావర్తనమున గంగాతీరముననే యుండి యనంతరము ఐతరేయ బ్రాహ్మణ నిదర్శనమును బట్టి వింధ్య దక్షిణ ప్రాంతమువారైన ట్లగపడుచున్న యాంధ్రులు కాలక్రమమున గంగాతీరమునుండి కృష్ణాతీరమునకు వచ్చి యచ్చటనుండు నాగ జాతివారిని జయించి రాజ్యస్థాపనము చేసికొని స్థిరపడినట్లు పురాణ చారిత్రకుల యూహ. తొలుత నీరాజ్యమును స్థాపించిన వాఁ డాంధ్రవిష్ణు వనుటకు బురాణాదులనుండి గ్రహించిన కొన్ని శ్లోకములు సాధనములగుచున్నవి.

"శ్రీశైలభీమ కాళేశ మహేంద్రగిరి సంయుతమ్,
ప్రాకారంతు మహత్కృత్వా త్రీణిద్వారాణిచాకరోత్
త్రిలోచనో మహాసేనః త్రిశూలం చ కరే వహన్
త్రిలింగరూపీ స్వవస త్రిద్వారేషు గణై ర్యుతః
ఆంధ్రవిష్ణు స్సురయుతో దనుజేన నిశుంభునా
యుద్ధ్వా త్రయోదశయుగాన్ హత్వా తం రాక్షసోత్తమమ్

అవస త్త్రత ఋషిభి ర్వృతో గోదావరీతటే
తత్కాలప్రభృతి క్షేత్రం త్రిలింగ మితి విశ్రుతమ్ "

ఇది బ్రహ్మాండపురాణములోనిది అని ఆంధ్రుల చరిత్రలో నుదాహరింపఁబడినది.

" ఆంధ్రనాథో మహావిష్ణు ర్నిశంభుదనుజాపహో
పురాస్వాయంభువమనోః కాలే కలియుగే హరిః
కాకులే రాజవర్యస్య సుచంద్రస్య తనూభవః
అభవ త్సర్వదేవైశ్చ వేష్టితో లోకపూజితః "

ఇది ఆంధ్రకౌముదినుండి ఆంధ్రుల చరిత్రలో నుదాహృతము.

పయివానివలన ఆంధ్రవిష్ణువు నిశుంభునిఁ జంపి కృష్ణాతీరమునఁ గాకుళమను పట్టణముగట్టి యందు నివసించెనని తెలియుచున్నది. కృష్ణానది సమీపమునందలి యమరావతి మొదలగు ప్రదేశములందు బయలువడిన ప్రాచీన బౌద్ధ శిల్పములలో బౌద్ధ మతాభిమానులగు నాగరాజుల చిత్రములుగూడ గానవచ్చుటచే నాగు లాదేశమునందలి యాదిమ నివాసులని యూహింపఁదగియున్నది. ఈనిశుంభుని నొక నాగరాజుగాను ఆతనిని హింసించి దేశ మాక్రమించుకొన్న ఆంధ్రవిష్ణువును ఆంధ్రరాజుగాను చరిత్రకారులు గ్రహింతురు.

మన గ్రంథమందు విష్ణునానతిని బ్రహ్మ గంగాతీరమునుండి కృష్ణాతీరమునకు వచ్చి దాని రామణీయకమును జూచి విస్మయము నొంది యొక్కరూపముతోఁ జూడఁ దనివితీరక బహురూపముల ను ధరించి యా ప్రదేశమంతయు దర్శించి దేవతలందఱును తన్ను నుతింప నచటఁ దపముచేసి తనకుఁ బ్రత్యక్షమయిన విష్ణువునను జ్ఞ పొంది కాకులమని దానికిఁ బేరుపెట్టి యచ్చటనొక మహాపట్టణము నిర్మింపఁజేసిభద్రకోటి విమానమున నాసీనుఁడగు విష్ణువును స్థాపించెను, అనియున్నది. దీనినిబట్టి, ఆంధ్రులు గంగాతీరమునుండి కృష్ణాతీరమునకువచ్చి దా నిరామణీయకమునకు ఆశ్చర్య మొందియచటస్థిర

వసతి గల్పించుకొని మహావైభవముతోఁ బట్టణమును గట్టికొని యుండిరనియు నూహఁజేయవచ్చును. ఆయాంధ్రరాజులలో మొట్ట మొదటఁ గృష్ణాతీరమునఁ బట్టణము గట్టినరాజు ఆంధ్రవిష్ణువు. ఆతఁడు గట్టించిన ప్రాచీనపట్టణము కృష్ణాప్రవాహమునఁ గొట్టి కొనిపోఁగా అప్పటికున్న యాంధ్రరాజులు తమ నివాసమును ధాన్యకటకమునకు మార్చియుందురు. ఆంధ్రరాజులు పరిపాలించిన ప్రదేశములలో వారి జ్ఞాపకార్థము విగ్రహములు చేయించి స్థాపించుట సంప్రదాయముగాఁ గనఁబడుచున్నది. ఆరీతిగ స్థాపించిన విగ్రహములే కొన్ని యిటీవల నానాఘాట్ గుహలలో గనఁబడినవి. అవి ఆంధ్ర శాతవాహన కుటుంబమునకు సంబంధించిన విగ్రహము లగుటయేగాక వాని యడుగున రాయసీముక సాతవాహనుని పేరును వానికుటుంబమువారి పేళ్లును చెక్కఁబడి యున్నవి. ఈ సంప్రదాయము నే భాసకవిప్రతిమానాటకముకూడ ధ్రువపఱుచుచున్నది. ఏ విగ్రహమునకైనఁ బేరులేకున్నను, ఆపేరు ఏభాషలోనో. ఏ సంకేతములతోనో యుండుటచేత సరిగాఁ దెలియక పోయినను అది ఏదేవతావిగ్రహముగానో గ్రహింపఁబడుట సహజము. ఆంధ్రవిష్ణువు తొలుత స్థాపించిన శ్రీకాకుళపట్టణము కృష్ణానది వెల్లువల నంతరించిపోఁగా నచ్చట స్థాపింపఁబడియుండిన యాంధ్రనాయకుని విగ్రహమును పదిలము చేసికొని దానిని దేవతావిగ్రహముగా నెంచి కొందఱు మునులు కాకుళపు దిబ్బపైనుండి కాకుళక్షేత్రమును తీర్థయాత్రా స్థానముగాఁ గావించి యుందురు.

మఱికొంత కాలము జరిగిపోఁగాఁ నప్పటి ఆంధ్రుల ముఖ్య పట్టణమగు విశాలా నగరము నేలు సుమతియను నాంధ్ర మహీపతి తన పెద్దలవలన కృష్ణాతీరస్థమగు కాకుళపురపు వార్తలు విని యాంధ్రదేశము నభిమానించికొని చతురంగబల పరివారాదులతో కృష్ణాతీరమునఁగల కాకుళక్షేత్రమునకు వచ్చెను. అచటి మును లాతనికిఁ గందమూల ఫలాదులతో నాతిథ్యము గావించి యా.

విగ్రహమును జూపి ఈదేవునికి ఆలయగోపురాదులు కట్టింపు మని కోరిరి. సుమతి యా విగ్రహమును జూచి విస్మయానందము లతో ఇట్లనియెను.

“ఈదేవుండు మదీయ సత్కులధనం బీయిందిరా ధాముఁడే దేదీప్యంబగు నాంధ్రనాథుఁడు, నేను ఆంధ్రనాయక దాసుఁడేను.” అని చెప్పుచు నావిగ్రహ మాంధ్రనాయకుని దని వెల్లడించెను. అది మొదలు ఆదేవుని ఆంధ్రనాథుఁడు, ఆంధ్రవల్లభుఁడు, తెలుగు వల్లభుఁడు అను పేరితో నా మునులు కొలువంజొచ్చిరి.

మొదట నాంధ్ర విష్ణుని విగ్రహము దేవతా విగ్రహముగా కొందఱు మునులు గ్రహించిరి. అది యాంధ్రవిష్ణు విగ్రహమని సుమతివలన గ్రహించి ఆంధ్రవిష్ణువునుగూడ విష్ణుస్వరూపముగా నెంచి యర్చనలు గావించుచు సుమతిని ఆలయగోపుర పుర నిర్మాణాదులును అర్చనాదులకుఁ గావలసిన వృత్తినిర్ణయాదులును జేయింపఁగోరఁగా సుమతి మహావైభవముతో మహోత్సవాదులు శాశ్వతముగ జరుగుటకుఁ గావలసిన యేర్పాటులు గావించి తన పరివారముతో విశాలానగరమునకుఁ దిరిగిపోయెను. ఈ చరిత్రము పురాణపద్ధతిని ద్వితీయాశ్వాసమున రచింపఁబడినది.

తొలుత నిచ్చట దేవాలయాదులను గట్టించిన సుమతి వర్ణనమున నాతఁడు ‘అహార్వతి’ కులసంజాతుఁడని కలదు. ఆంధ్రరాజులు సూర్యవంశస్థులనుటకుఁ బ్రబల నిదర్శనములు కనఁబడకపోవుటచే నిది సందిగ్ధముగా నున్నది. ‘క’ ప్రతిలో ‘అహార్వతి’ అనుచోట హాంతి అని కలదు. దీనినిబట్టి ‘హారితి’ అని పఠించినను పఠింపవచ్చును. అప్పుడు సుమతి ‘హారితి’ కులసంజాతుఁ డనవచ్చును. పశ్చిమ దేశమున నాంధ్ర సామ్రాజ్యమునకుఁ బ్రతినిధులుగ నున్నవారిలో ‘హారితి పుత్రశాతకర్ణి’యను వాఁడొకఁడు కనఁబడుచున్నాఁడు. మన సుమతి యాతని వంశములోనివాఁడైన యాంధ్రరాజు కావచ్చును.

ఈ సుమతి రాజధాని విశాలానగరమని తెలుపఁబడి యున్నది. మాళవదేశమునకు ముఖ్యపట్టణమగు నుజ్జయినికి విశాలా నగరమను నామమున్నట్లు సుప్రసిద్ధము. ఈమాళవదేశ మాంధ్ర రాజుల వశమందున్నట్లును, పశ్చిమదేశభాగమున నాంధ్ర సామ్రాజ్యప్రతినిధులుగ నున్నవారిలో ‘హారితి’ కులసంజాతు లున్నట్లును నిదర్శనము లగపడుచుండుటచే నీ సుమతి రాజధాని యీ విశాలానగరమే యని తలంపఁదగియున్నది.

గంగానదికి సమీపమున ‘వేశాలి’ యను చారిత్రిక ప్రసిద్ధి గల మఱియొక పట్టణము గలదు. ఇది మగధరాజ వంశముతో సంబంధముగల ‘లిచ్ఛవి’ తెగవారికి రాజధానియైయుండెను. గంగా నదికి తూర్పున ఇరువది మైళ్లదూరమున నున్న యీ ‘వేశాలి’ యను నదే సుమతిరాజధానిగాఁ జెప్పఁబడిన విశాలానగరమైనచో గంగానదీ ప్రాంతమునందలి యహిచ్ఛత్రపురమునుండి శ్రీకాకుళమునకు వచ్చి నట్లుగాఁ దెలుపఁబడిన ఆంధ్రవిష్ణుదేవుని కథ సుమతి కాకుళమున నాదేవుని తన కులధనముగా గుర్తించెనన్న కథతో సమన్వయము కలదగును. ఆంధ్రవిష్ణువు గంగాతీరమునందలి యహిచ్ఛత్రపురము నుండి కృష్ణాతీరమునకు వచ్చుటయును, పిదప కలియుగము సంభవించుటచే నిచటనుండనొల్లక తిరిగి యహిచ్ఛత్రపురమునకుం జని ‘భువిసనాతనధర్మసంపూర్ణమైన పిదప’ దానె నుగిడివత్తు నని బ్రహ్మతోఁ జెప్పికొనుటయు మొదలగు గాథ, యాంధ్రులుత్తరదేశము నుండి వచ్చి దండకారణ్యమున కృష్ణానదీప్రాంతమున నెలకొనిన పిదప, మరల భారతసామ్రాజ్యపాలకులై మగధకుఁబోవుటనుగూర్చి గాని, లేదా బౌద్ధమత విజృంభణము వలన వైదికమతమునకుఁ గలిగిన యడ్డంకులను గూర్చిగాని సూచించుచున్నదనవచ్చును.

గంగాతీరమునందున్న అహిచ్ఛత్ర పురమునకును కృష్ణా తీరమందున్న శ్రీకాకుళమునకు రాకపోకల సంబంధము తఱచుగా నున్నట్లును, అచ్చటినుండి యనేక బ్రాహ్మణకుటుంబములు వచ్చి

యాంధ్రదేశమున నెలకొనినట్లును, దీనిలోని కథలవలనఁ దెలియుచున్నది. ముక్కంటీశ్వరుఁ డను రాజు (అతఁడే త్రిలోచన పల్లవుఁడు) కృష్ణాతీరమందున్న ("ధరణివరణ నగరము") ధరణికోట రాజధానిగా నాంధ్రదేశము నేలుచుండెను. ఈతఁడు గంగాయాత్రకుఁ బోయినపుడు అహిచ్ఛత్రపురమున శ్రీవల్లభుని సేవించి బ్రాహ్మణుల కనేకదానములు గావించెను. ఒకనాఁడు గంగలో స్నానము చేయుచుండఁగా నాతని పాదుకలు మాయావు లెవరో అపహరించిరి. అవి శివుని మెప్పించి యాతఁడు పడసిన యోగపాదుకలు. అవి తొడుగుకొనినచో, తాను తలఁచినచోటికి క్షణమాత్రముననే అనాయాసముగాఁ దీసికొనిపోవును. అప్పు డచ్చటి బ్రాహ్మణుల మంత్రప్రభావమున నాపాదుకల నతఁడు తిరిగి సంపాదించి యచ్చటి బ్రాహ్మణులను ఆంధ్రదేశమునకు దయచేయుఁడనియు వారికి గృహారామవృత్తులను ఇచ్చెద ననియుఁ జెప్పెను. వారపుడు రాలేదుగాని తర్వాత గంగాతీరమున క్షామము వచ్చినపుడు ధరణికోటకు వచ్చినట్లును ముక్కంటీశ్వరుఁడు వారికి గృహారామ క్షేత్రాదులిచ్చి పోషించినట్లును గలదు. ఈ విషయము నితర గ్రంథములును శాసనములును ధ్రువపఱుచుచున్నవి. త్రిలోచనపల్లవుని ముక్కంటి కాడువెట్టియని గూడ కొన్ని శాసనములు పేర్కొనుచున్నవి. ఈతఁడు కరికాల చోళునికి సమకాలికుఁడైనట్లును, గంగానదీ ప్రాంతమునుండి వచ్చిన యనేక బ్రాహ్మణకుటుంబముల కగ్రహారముల నిచ్చి కృష్ణాతీరమున నిలిపినట్లును, కళింగత్తుప్పరణి యను తమిళ గ్రంథము వలనను, పాల్కురికి సోమనాథుని పండితారాధ్య చరిత్ర మొదలగు వాని వలనను దెలియవచ్చుచున్నది. ఈ ముక్కంటీశ్వరుడు గంగాతీరమునుండి వచ్చిన యేడునూఱు బ్రాహ్మణకుటుంబముల కగ్రహారములిచ్చుటయేగాక, గుంటూరు జిల్లాలోని, ఇనగల్లు, ఉప్పుటూరు, సంకురాత్రిపాడు మొదలగు గ్రామములను సప్తర్షులపేర మఱియేడగ్ర

హారములుగా నిచ్చునట్లును అవి నడుమ విచ్ఛిన్నములుకాఁగా కోటవంశీయుఁడగు కేతరాజు ముక్కంటీశ్వరుఁడిచ్చిన యగ్రహారములను మరల స్థిరపఱిచినట్లును పండ్రెండవ శతాబ్దమున నాతఁడు స్థాపించిన శాసన మొకటి (S.I.I. Vol. VI-228) చెప్పుచున్నది. ఈతఁడు కరికాలచోళునితో సమకాలికుఁడని తెలియుచున్నది. ఈతని కాలము క్రీ. శ. ఆఱవ శతాబ్దిప్రాంతమగును.

ఇందలి యైతిహ్యమును బట్టి ఆంధ్ర విష్ణువు గంగాతీరమందలి యహిచ్ఛత్రపురమునుండి వచ్చినట్లగపడుచుండుటచే నీయహిచ్ఛత్రపురము కాకుళపురమువలెనే ఆంధ్రుల యధికారములోనే మొదట నుండెనని తలంపఁదగియున్నది. కాలము నడువఁగా నడువఁగా పురములు దిబ్బలు, దిబ్బలు పురములనగుట క్రొత్తగాదు. మన కాకుళపురమును మఱొకమాఱు కృష్ణవేణ్ణమ్మ కడుపునఁ బెట్టుకొన్నది. సుమతి కట్టించిన దేవాలయాదులేకాక పుష్కరిణికూడ రూపు మాసిపోయినది. కాని యాక్షేత్రమాహాత్మ్య మెట్టిదో కాని మఱొక్కమాఱు నిజమహిమతో నది వెలసినది.

కళింగదేశమున కటకపురరాజును గజపతులలో నొకఁడును అగు అనంగభీముఁడు అరణ్యమధ్యమున నొకబాలుని గాంచెను. ఆతఁడు చూచునప్పటికి అనంతుఁడు (ఆదిశేషువు) పడగ విప్పి తన పడగక్రింద నాబాలుని గాపాడుచుండెను. రాజు రాఁగానే ఆతఁడు కాపాడుసను భావముతోఁ గాఁబోలు ఆ పామదృశ్యమయ్యెను. అనంతునిచేఁ బాలింపఁబడినవాఁడు గాన ఆబాలుని కంనతపాలుఁడను పేరుపెట్టి రా జాశిశువు శుభలక్షణలక్షితుఁ డగుటచేత గొప్పవాఁడగు నని యెంచెను. ఆతని పాదమున నొక తాటియాకు కట్టియుండఁగా రాజు అందు వ్రాసియున్నదానిని పఠించెను. అందు బాలుని తలిదండ్రుల నామములు, కులగోత్రములు, కృష్ణా తీరమునందలి కాకుళ క్షేత్ర ప్రాంత మాతని నివాసమగుట, విడిచిపోవుటకుఁ గార

ణము మున్నగు విషయములు గలవు. అవి యాతఁడు గ్రహించి యా శిశువును దీసికొనిపోయి తన పుత్త్రునితోపాటు విద్యాబుద్ధులు చెప్పించి పెంచుచుండెను. ఆబాలుని కుపనయనకాలము వచ్చినపుడు ఆపత్త్రముమీఁద వ్రాయఁబడిన గోత్రప్రవరలతో నుపనయనాది సంస్కారములు జరిగించి యావృత్తాంత మాబాలునికిఁ దెలిపి యాపత్ర మాతని కిచ్చెను. అనంగభీముఁడు వృద్ధుఁ డయినపుడు తన కుమారుఁడగు నృసింహునకు రాజ్య మిచ్చి అనంతపాలుని దండపాలుని గావించెను.

నృసింహుని రాజ్యమున ననంతపాలుఁడు మంత్రిగాఁ గూడ నుండెను. అప్పుడు కంచిపైకి దాడివెడలి యచటి రాజులను జయించి విజయాంక శాసనమొకటి యచ్చట స్థాపింపవలయునను సంకల్పము నృసింహరాజునకుఁ గలిగినది. ఆతఁడు దండపాలుని పిలిపించి తన సంకల్పమును జెప్పి 'నీకును నాకును భేదములేదు. నీవు దండువెడలి కంచిలో విజయశాసనమ్ము స్థాపించిర మ్మన నాతఁడు రాజాజ్ఞ శిరసావహించి తగినసేనతో దండువెడలెను. మార్గమధ్యమునఁగల తీర్థములను సేవించుచు దానధర్మములు చేయుచు నతఁడు దండయాత్ర చేయుచుండెను. ఆదండయాత్రలో కృష్ణాతీరమునందున్న శ్రీకాకుళ క్షేత్రమునకువచ్చి యచట దండువిడిసి పటశిబిరమున సుఖముగాఁ గూర్చుండి కృష్ణాతీరమునందలి శ్రీకాకుళ క్షేత్రపరిస్థితులను చూడఁగా నవి తనశైశవమునఁ దనకాలికిఁ గట్టఁబడియున్న పత్రములో వ్రాసియున్న విషయములకు సరిపడి యున్నట్లు తోఁచి నాతల్లిదండ్రులు సజీవులయి యున్న యెడల వారిని దర్శింపఁగల నని యాలోచించి దాని కుపాయముగా తత్ప్రాంత గ్రామములందలి బ్రాహ్మణుల నందఱను బిలిపించి దానసమయమున వారివారి కులగోత్ర నామములను జెప్పించుచుండఁగాఁ దన పత్రములలోనున్న కులగోత్రములును నామమును గల బ్రాహ్మణునిగనిపట్టి యాతఁడు తన తండ్రియనియెంచి యెల్లరకు సెల విచ్చిపంపి యా బ్రాహ్మణునకుఁ దనయొద్దనున్న పత్రమును

జూపెను. ఆబ్రాహ్మణుఁ డాశ్చర్య సంతోషములతో దండనాథా! ఈపత్రము నీ కెట్లులభించినది? ఈపత్రమును కాలికిఁగట్టి నాపుత్రుని యరణ్యమున విడిచిపెట్టి పోతిని. అతఁ డెక్కడ నున్నాఁడో సెలవిమ్మని కోరఁగా అనంతపాలుఁ డాతఁడు తనతండ్రియని నిశ్చయించుకొని తన వృత్తాంతమును దెల్పెను. ఆబ్రాహ్మణుఁడు సంతసించి శీఘ్రముగఁబోయి తనభార్యను బిలుచుకొని వచ్చెను. అనంతపాలుఁడును అతని తల్లిదండ్రులును బ్రహ్మానంద మొందిరి.

ఆతఁడు పెద్దలవలన శ్రీకాకుళక్షేత్ర మాహాత్మ్యమును విని విస్మయానంద పరిపూర్ణహృదయుఁడై తన జనకులను దర్శించిన స్థలమగుట చేతఁగూడ నధికాభిమానమును పొంది తత్ప్రదేశంబున దివ్యప్రతిష్ఠ చేయుటకై గృహ క్షేత్రాదు లిచ్చి కొన్ని బ్రాహ్మణ కుటుంబములను నిలిపి యచటఁ బ్రతిష్ఠింప భగవద్విగ్రహమునకై వెదకుచుండఁగా, బ్రహ్మకుండి తటినీతటమందు శంకరదివ్యధామమన నొప్పుపురమున విప్రుఁడగువామనశర్మ యింటిలో కాకరపాదు క్రింద ఆంధ్రవల్లభుని విగ్రహమున్నదని తెలిసికొని అది తెప్పించి మహావైభవముతోఁ బునః ప్రతిష్ఠ గావించి పురప్రాకారాల యాదులు కట్టించెను.

ఈవిగ్రహము లభించిన విషయము తెలుపుటకై పురాణరీతిని శ్రీ వల్లభుఁడే వామనరూపముతో వచ్చి యితర బ్రాహ్మణులతోపాటు పదివృత్తులు దానమునఁ బ్రతిగ్రహించిపోయి మరల రాక మాయమయినట్లును రాజు బ్రాహ్మణ భోజనసమయమున నా వామనరూపుని గానక ఆతఁడు వచ్చువఱకు భుజింప నని నిరశన వ్రతముతో నుండి కొంచెము నిద్రింపఁగా స్వప్నమున శ్రీ వల్లభుఁడు ప్రత్యక్షమయి తాను వటురూపమునవచ్చి దానమును గ్రహించుట తెలిపి వామనశర్మ యింటిలో కాకరపాదుక్రింద నుంటి నని చెప్పినట్లును గ్రంథమునఁ గూర్పఁబడినది.

దండపాలుఁడు మహా వైభవముతో సర్వోత్సవములు జరుగుటకుఁ దగిన యేర్పాట్లు గావించి రాజ కార్యనిర్వహణమునకై

కంచికిఁబోయి యచటనున్న రాజులను నిర్జించి విజయాంకశాసనము స్థాపించి మరలఁ గటకపురమునకుఁ బోయెను. పంద్రెండవ శతాబ్దిని కళింగదేశపురాజగు నృసింహుడు దక్షిణదేశముపై దండుబంపుట చరిత్ర ప్రసిద్ధమును నయియున్నది. వింధ్యప్రాంతమునున్న కళింగరాజులలో ననంగభీముఁడు క్రీ. శ. 1145 ప్రాంతము వఱకు పాలించెను. ఆతని కుమారుఁడు 1145 మొ. 1164 వఱకు పాలించెనని శాసనములు తెలుపుచున్నవి. కంచిలోనున్న శాసనములలో నరసింహునిపేర ఆతని దండనాథుఁడు స్థాపించిన విజయశాసనమును ఉండనోపును.

ఇట్టి చరిత్రాంశములను మనపూర్వులు భవిష్యద్రాజేతిహాసము లనుపేరఁ బురాణములలోఁ గొన్ని మార్పులతోఁ జేర్చుట సంప్రదాయసిద్ధము. అవి తర్వాతఁ జేర్పఁబడినవియని యవే చాటుచున్నవి. అట్లే మనవారు పయి చరిత్రాంశములను పరంపరగా వినికిడిలో నున్నవానిని కొన్ని మాహాత్మ్యములతోఁ గలిపి కొన్ని యధ్యాయములు రచించి అది బ్రహ్మాండ పురాణాంతర్గత మనిచెప్పి దానికిఁ బ్రామాణ్యము గల్పించియుందురు. ఆభాగముగూడ శిథిలమయి పోవఁ గొన్ని భేదములతో మరికొందఱు కొన్ని భాగములు రచించియుందురు.

ఈ ప్రబంధము శ్రీకాకుళక్షేత్ర మాహాత్మ్యమును దెలుపుచు ఆంధ్రవల్లభదేవుని మాహాత్మ్యముతోపాటు ఆంధ్రజాతి ప్రాచీనచరిత్రకు సంబంధించిన గాథలను గొన్నిటిని వర్ణించునదగుటచే నీవాఙ్మయమున నొక విశేషలక్షణము గలదగుచున్నది. ప్రాచీనాంధ్రుల చరిత్రనుగూర్చి తెలిసికొనుటకుఁ దగినసాధనములాంధ్రభాషలో లేవనియే చెప్పవచ్చును. ప్రాచీనాంధ్రరాజుల శాసనములన్నియు ప్రాకృతములోనే రచింపఁబడియున్నవి. తరువాతికాలపు శాసనములుగాని గ్రంథములుగాని తొలిరాజులను గూర్చిన గాథలను దెలుపునవికావు. ఆంధ్రుల కులదైవతం బనఁదగిన శ్రీకాకుళాంధ్రనాథుని ప్రశంసయు నాంధ్రవాఙ్మయమున

రెండుమూడు సందర్భములందుమాత్రము కనఁబడుచున్నది. చిరకాలము విస్మృతప్రాయమైయున్న యాంధ్రనాథుని ప్రశస్తి యిటీవల మరల విజయనగరాంధ్రసామ్రాజ్యాధీశ్వరునిచే గీర్తింపఁబడుటచే నాంధ్రలోకమున బునరుజ్జీవింపఁ జేయఁబడినదైనది. కృష్ణదేవరాయలకుఁ బూర్వముగూడ నీక్షేత్రమునుగూర్చి యించుక ప్రశంసలేకపోలేదు. అచ్చటి శాసనములలో "కాకతిగణపతిదేవు మహారాజు ప్రధాని గజసాహిణి శ్రీకాకొలని వల్లభునికి" దానము చేసినట్లొక శాసనము కలదు. అనంతామాత్యుడు భోజరాజీయమున తనతండ్రి ముమ్మడి తిక్కవిభుఁడు,

" నెమ్మిప్రత్యక్షపరమపదంబనంగ,
నొప్పు శ్రీకాకుళంబున కొడయఁడైన
యంధ్రవల్లభ హరిసేవ నలరుచుండు"

నని చెప్పియున్నాఁడు. ఈతఁడాయూరివాఁడే కావచ్చును. వల్లభరాయని క్రీడాభిరామమున "శ్రీకాకుళాంధ్రదేవుని తిరునాళ్లను గూర్చిన ప్రశంసకలదు. అందీవల్లభాభ్యుదయమున ఆంధ్రవిష్ణువు కాళరపాదులలో దాఁగియుండుటనుగూర్చి తెలుపఁబడిన పురాణ గాథయొకటి మాత్రమే యిట్లు సూచింపఁబడినది.

" కారవేల్లమతల్లి కాకల్పవల్లి
కడుపునిండారగించిన కొడుకుఁ గుఱ్ఱ
జారచోరమహా ధూర్త చక్రవర్తి
దేవవేశ్యా భుజంగుండు తెలుఁగుభర్త.

దీనికి సంబంధించినదే మఱియొక విషయమిందుఁ జెప్పఁబడినదిగాని యది మన వల్లభాభ్యుదయములో లేదు.

"పసిఁడికోర వేఁడి పాలారగించినఁ
బుల్లసిలిన యధరపల్లవమున
విప్రకన్య చనవు వెలయించుచున్నాఁడు
విశ్వమునకుఁ గాకుళేశ్వరుండు "

క. ఇవ్విధమునఁ బ్రత్యక్షం
బవ్వనజాసనుని మ్రోల । నవ్యయుఁ డాద్యుం
డవ్వనరుహాయతాక్షుఁడు
రివ్వనఁ జని నిలిచి యట వి । రించింజేరన్. 89

ఉ. లేచి నమస్కరించి [1]పది । లెంబుగ నప్పరమేష్ఠి మాటికిం
జూచి యనేకవారములు । చొక్కముగాఁగఁ బ్రదక్షిణించి కా
లోచితవైఖరిం గడు న । యోక్తుల సంస్తవలీలఁ గేశవ
శ్రీ చరణారవిందములు । చేరి నుతు ల్పొనరించి వెండియున్. 90

గీ. ఏను శంకరుండు । నింద్రాది దేవతల్
భానుఁడును శశాంక । భౌమ శశిజ
జీవముఖ్యు లెల్లఁ । దావకాజ్ఞావశ
వర్తులము ముకుంద । వాసుదేవ ! 91

వ. దేవా, దేవర సామర్థ్యంబు దెలిసి వర్ణింప నే నెంతవాఁడ, కారణరహితుండవు, కారణకర్తవు, అప్రమేయుండవు, ప్రమాణ దర్శనుండవు, కార్యశూన్యుండవు, కారణ నిపుణుండవు, నిర్గుణుండవు, అచ్యుతుండవు, జగదాధారుండవు, సత్యజ్ఞానానందస్వరూపశోభితుండవు, త్రివిధ హేతుభూతుండవు, నిఖల చరాచరాత్మకుండవు, సర్వజ్ఞుండవు, అనామరూపకుండవు, నామరూపయుతుండవు, జగద్గురుండవు, పరమవ్యోమ నివాసుండవు నైన నీకు నమస్కరించెద. 92

సీ. శ్రీశాయ హరయే హృ । షీకేశ వేషాయ
జ్ఞానాయ విశ్వాత్మ । నే నమోఽస్తు
పంకజనాభాయ । భవ రోగ వైద్యాయ
దివ్యస్వరూపాయ । తే నమోఽస్తు
పరవాసుదేవాయ । పరమపవిత్రాయ
మానిప్రసన్నాయ । తే నమోఽస్తు
సరసీరుహాక్షాయ । సంకర్ష ణాఖ్యాయ
దితిసుతశిక్షాయ । తే నమోఽస్తు

1. „ పదిలెము ” అని వాడుకలోఁ గలదు. పదిలంబు-అని వ్రాఁతప్రతి-అప్పుడు యతిభంగము.

నిర్భరాయ పరబ్రహ్మ । ణే నమోఽస్తు
ధీరసన్నుత చరణాయ । తే నమోఽస్తు
ఇందిరానందకర శౌర । యే నమోఽస్తు
దీనరక్షాయ వరదాయ । తే నమోఽస్తు. 93

గీ. వాసుదేవ భక్త । వరద జనార్దన
క్షీరసింధువిహిత । శేషశయన
పుండరీకనయన । పురుష పుంగవ వేద
వేద్య యనుచు నిట్లు । వినుతి చేసి. 94

వ. మఱియు ననేకప్రకారంబులం బ్రస్తుతించి పునఃపునఃప్రణామంబు లాచరించి హర్షపులక లెసఁగ నానంద బాష్పాకులలోచనుండై యున్న యచ్చతుర్ముఖుం గనుంగొని పరిపంథి గర్వ నిర్వాపణ సమర్థుండును, భక్తవత్సలుండును నైన శ్రీహరి యిట్లనియె. 95

మ. అతినిష్ఠం దపమాచరింప భవదీ । యామోద సద్భక్తికిన్
మతి నత్యంతము సంతసింపుచు నిలిం । ప స్తోమముం గొల్వ నా
తత విశ్వాస విలాసవైఖరిని బ్ర । త్యక్షంబుగా వచ్చి తే
నతుల ప్రాభవభాగ నీ కిపుడల । భ్యం బేమి వేఁ దెల్పవే. 96

వ. అని మఱియును. 97

క. త్వదధీన మీ ప్రపంచము
సదమలగుణ లోకపాల । సముదయము మునుల్
గద నీ యాజ్ఞావర్తులు
మొదల సృజింపంగ నీవె । ముఖ్యుఁడ వనఘా. 98

గీ. అఖిల జగములు నీ యాజ్ఞ । నడరుచుండ
సకలసంపద్విశేషంబు । జరుగుచుండఁ
బ్రాకృతుని భంగి నాయాస । పడు టదేమి
నీయభీప్సిత మెట్టిది । నిజముగాను. 99

క. తెలుపుము కావించెద నని
పలికిన నప్పద్మభవుఁడు ప్రమదం బలరన్
వలగొని నమస్కరింపుచు
నెలమిన్ లక్ష్మీశు తోడ నిట్లని పలికెన్. 00

ఉ. దేవ మహానుభావ భవ దీయదయాపరిలబ్ధసంపదల్
వావిరి సర్వలోక జన పాలన కృత్యము నీ యధీనముల్
గావున నన్ను శంకరునిఁ గల్పమున న్నొనరించి రక్షణం
బీ వగుచున్ సృజించి హరి యించుట కర్హుల మమ్ముఁ జేసినన్. 101

ఉ. నీ యుపదేశ మార్గమున నేను భవుండు భవన్నియోగమున్
బాయక యుండు మింక సదు పాయ మెఱుంగఁ గృపాకటాక్ష మ
త్యాయతయుక్తిఁ జేయు మఖి లాత్మక భావవికారదూర చ
క్రాయుధ మన్మనోరథ ప దార్థముఁ దెల్పెదఁ జిత్తగింపవే. 102

క. నిరతముఁ దావక భక్తియుఁ
బరగఁ బునర్జన్మమందు బ్రహ్మత్వంబున్
దొరకుటకు నిన్ను వేఁడెద
వరమొసఁగవె భక్తిలోక వరద ముకుందా! 103

వ. అని వెండియు. 104

ఉ. ఇప్పుడు నిన్నుఁ గూర్చి యిట నే నొకఁడం దప మాచరింప నీ
చొప్పుగ సర్వ దేవతలు సూరెల రాఁ జని నిల్చినట్టి యీ
దెప్పరపు న్నివాసము [1]వి ధిప్రవరాకుల మయ్యెఁ గావునన్
దప్పక కాకుళాహ్వయ ము నర్చితి దేవ యనుగ్రహింపవే. 105

గీ. తిరముగా నిందు సహ్యజా తీరమందు
నిఖిల పరివార సంయమి నివహయుతము
గాఁగ విహరించి తెంతయు గౌరవమున
భుక్తిముక్తి ప్రదాయక పురుష సింహా! 106

1. "ప్రకరా".

క. లోకములోఁ బ్రఖ్యాతిగఁ
గాకుళపతి వనఁగ నిచటఁ గమలాసహితం
బాకల్పంబుగఁ బూజలు
గైకొనుమా దివిజ మనుజ గణములచేతన్. 107

వ. అని నిలింప జ్యేష్ఠుండయిన హిరణ్యగర్భుండు వేఁడినఁ జలత్కనక కుండల
భాసమాన గండయుగళుం డగు నప్పుండరీకాక్షుం డిట్లనియె. 108

క. ఉల్లంబున మద్భక్తియుఁ
గొల్లలుగాఁ గలిగి నట్టి గురుతరశక్తిన్
జెల్లుఁ బునర్బ్రహ్మత్వము
నెల్లప్పుడు మదిని సంశ యింపకు పుత్రా! 109

ఉ. జైత్రముగా వసింతు మది సంశయ మింతయు లేదు కాకుళ
క్షేత్రనివాస మం దది య శేష విశేష చరిత్రపాత్రమై
ధాత్రిఁ బ్రసిద్ధి కెక్కఁగ ని దానము దెల్పెద మత్పదాబ్జ సత్
పుత్రియునైన గంగ పరి తోషితరంగ శుభాంతరంగమై. 110

వ. మున్నొక్కనాఁడు సమస్తభూషణ భూషితయు, శుభ్రపరిధాన పరివృతయు
సురభి మృదుల కస్తూరికాసంకుమదమిళితచందనచర్చితాంగియునయి సరి
త్ఫతియగు రత్నాకరుం గదియనేతెంచిన నన్నదీవిభుండు కృష్ణాతరంగిణీ
లలనం గనుంగొని దరహసితముఖారవిందుం డగుచు నిట్లనియె. 111

ఉ. చూచితె సహ్యజాతటిని శుభ్రపయఃపరివారజాహ్నవీ
ప్రాచరితంబు కేశవప దాశ్రయ మంబరకేశమూర్ధగ
మ్యోచిత మమ్మహావిభవ మొప్పునె నీ కని [1]సయ్యమాడ లో
నాచ కపత్రపాతిశయ మద్భుతమై యతిదారుణంబుగన్. 112

శా. నన్నుం గూర్చి తపంబు సేయఁగను గృ ష్ణాదేవి సద్భక్తికిన్
విన్నాణంబున కాత్మ మెచ్చి కరుణన్ వేంచేసి ప్రత్యక్షమై
కన్నే, నీతలఁపేమి తెల్పవె యనం గౌతూహలస్వాంత యా
చు న్నత్యర్థము లేచి మ్రొక్కి యనిమెన్ స్రోతస్వినీకాంతయున్. 113

1. క. చ "సంహ్యమాడ"

సంఖ్యతోఁగలదు. ఇది భట్లపెనుమర్తి తాండవకృష్ణయ్యగారి ప్రతి ననుసరించి, వ్రాయఁబడినదని చివరఁగలదు. దీనికి 'క' ప్రతియని గుర్తించితిమి. వేఱొక ప్రతి యిటీవల శ్రీకాకుళప్రాంతమునుండి సంపాదింపబడినది. దానికి 'చ' ప్రతియని సంకేతము. ఇందు 'క' ప్రతిలో లేని కొంతభాగము లభించినది. తృతీయాశ్వాసమున 49 మొదలు 95 పద్యము వఱకుగల భాగము 'చ' ప్రతిలోనుండి గ్రహింపఁబడినది. ఇంక ననేకపాఠముల విషయమున గూడ నిదియెంతయు నుపకరించినది. దీనిని సంస్కృతగ్రంథముతోఁ గూడ సంపాదించియిచ్చిన మైలవరం స్కూలు తెలుగుపండితులగు శ్రీ విద్వాన్, శృంగారం అయ్యమాచార్యులవారి కెంతయు కృతజ్ఞులము.

కోరాడ రామకృష్ణయ్య.
శ్రీపాదలక్ష్మీపతి శాస్త్రి.

GOVERNMENT ORIENTAL MSS LIBRARY
20 OCT 1943
TRIPLICANE P.O., MADRAS

వల్లభాభ్యుదయము

ప్రథమాశ్వాసము

శ్రీమత్కాకుళనాథు మాధవు విరిం
చి ప్రార్థనాధీను సు
త్రా[1]మాశ్మోపమమేచకాంగు నతబృం[2]
దారున్ సుపర్ణాశ్వు ని
త్యామర్త్యాళిపచితాబ్జపద్ద్వయు సరో
జాక్షున్ జగద్వల్లభ
స్వామిన్ సద్గుణు నాశ్రయించెద నభీ[4]
ష్టప్రాప్తికి న్నిష్ఠతోన్. 1

ఉ. శ్రీశరణుండు సూరిజన సేవితపాదసరోజుఁడున్ సుప
ర్వేశ మణిప్రభానిభశ రీరుఁ డనంతశుభాంతరంగుఁడున్
కేశవదేవుఁడున్ గరుడ కేతనుఁ డూర్జితశక్తుఁడున్ హృషీ
కేశుఁడు వేంకటాచల నికేతనుఁ డెప్పుడు మమ్ముఁ బ్రోచుతన్. 2

ఉ. జ్ఞానమయస్వరూపునిఁ దు షారకరోపమదేహునిన్ సుఖా
సీనుని వేదవేద్యుఁ దుల సీదళదామవిభూషు మంజువా[5]
గ్మానసకాయికంబులఁ ద్రి కాలముఁ బూజ లొనర్చి నెమ్మదిన్
ధ్యానముసేసి కొల్చెద హ యాననమూర్తి నభీష్టసిద్ధికిన్. 3

సీ. శ్రీధరుఁగొల్చి లక్ష్మీదేవిఁ గొనియాడి
మొదల విష్వక్సేను మదిఁ దలంచి
శఠకోపసంయమి సరవితో భజియించి
నాథమానులఁ గూర్చి నతియొనర్చి

---

1. క. చ. "మాశ్వోపమ" 2. క. మాభా. చ. మందా. 3. క. చ. "పచితాపదద్వయు"
4. చ. "భీష్టా వాప్తి" 5. క. చ. "వాఙ్మానస".

GOVERNMENT ORIENTAL MSS LIBRARY
20 OCT 1943
TRIPLICANE P.O. MADRAS

పుండరీకాక్షులఁ । బొగడి నెమ్మది రామ
మిశ్రుల నవలీల । నాశ్రయించి
యామునాహ్వయునిఁ [1]బరాంకుశు సేవించి
రామానుజార్యులఁ । బ్రేమ నుడివి
సర్వగురువుల నుతియించి । సౌమ్య మలరఁ
బరమదేశికవరుల సపర్య చేసి
యస్మదాచార్య వర్యుల । నాత్మ నిలిపి
నిత్యసూరుల సేవించి । నేర్పుతోడ. 4

ఉ. ఆదిము వాములూరుతన । యాగ్రణి నారదునిం బరాశరున్
వేదమయున్ జగచ్ఛయ ప । విత్రుని సాత్యవతేయు భీష్ముఁ బ్ర
హ్లాదుని నంబరీషుని శు । కార్జున శౌనక పుండరీకులన్
మోదవిశిష్టు దాల్భ్యముని । ముఖ్య వసిష్ఠుఁ దలంచి మ్రొక్కెదన్. 5

శా. కాళీదాసుని మాఘభారవుల వే । డ్కం దండి సౌమిల్లునిన్
వాలాయంబు మయూరుఁ జోరుఁ గవివా । గ్వైభపార మేపార వా
హ్యాళిం బ్రాకృతసత్కవీంద్రుల గుణా । హ్లాద ప్రశంసన్ వచ
శ్శీలం బొప్ప నుతించి సూరిజనులన్ । సేవించి భావించెదన్. 6

చ. ధనికుల గేహవాటికలఁ । దస్కరుఁ డర్థ [2]మపహ్నవించు చా
డ్పున బుధ పుంగవ ప్రకృత । పుస్తక శబ్ద విశేషసంగతుల్
మనమున నెంతయుం బడసి । మాలిన యాకుకవి [3]ప్రణీతనూ
తనకృతి తత్సభా ప్రకటి । తంబయినన్ భువి నాదరింతురే ? 7

చ. అనుచు నభీష్ట దేవతల । నందఱఁగూర్చి ముదం బెలర్ప వం
దన మొనరించి సద్గురు క । దంబములన్ ఋషివర్యులన్ బురా
తనకవిసార్వభౌముల బు । ధప్రకరంబుల సన్నుతించి యా
ధునికకవీంద్రులం బొగడి । దుష్కవిరేఖఁ దిరస్కరించియున్. 8

1. క. పరాంకుశసంసేవు చ. సంసేవ్య 2. అపన్నహించు. చూ. ఇందే ఆ. 3. అపహ్నవద్రవిణము, అపహ్నవించు. 3. క. ప్రణీత దండనక్ర సచ్ఛభా ప్రణదితం. చ. " దండనకృతి సత్సభాప్రవిదితం ".

ఉ. కౌముదియైననుం జదువ । కన్ రచియించె నటంచుఁ జిత్తముల్
కోమల మేల(?) శబ్దచయ । గుంభనలక్షణ లక్ష్యవైఖరిన్
బ్రేమ దలిర్పఁ జేసెద గ । రిష్ఠబుధాగ్రణులార వల్లభ
స్వామి వరప్రసాద విభ । వం బిది సత్కృతిగాఁ దలంపుఁడీ ! 9

వ. అది యెట్లనిన మున్నొక్కపుణ్యదివసంబున నిశాసమయంబునం దేకాంత నివాసంబున మంచకోపరి సుఖసుప్తుండనై యున్నయెడ మదీయ స్వప్నంబున నొక్క దివ్య పురుషుండు సాక్షాత్కృత శరీరుండై మత్పరిసరంబునం దగిలి ప్రత్యక్ష తాళీదళసంపుటం బొసంగి యొక్క కృతి చమత్కృతిగా రచియింపు మనిన నగ్రాహ్యంబుగా నేమఱి యూరకున్నంతన్ గొన్నిదినంబులు గడచిన పిమ్మట నొక్కనాఁ డపరరాత్రంబునం బునస్స్వప్నావేశంబున నహర్ముఖంబునం గృష్ణా ప్రవాహావగాహానంతరంబునన్ బరిశుద్ధాంబరధరుండనై పూర్వాభిముఖంబుగా దర్భాస్తరణసమాసీనుండనై భగవదాజ్ఞాకైంకర్యధుర్యుండనైయున్న మత్సమీపంబున విప్రరూపంబునఁ బ్రసన్నుండై నన్నుఁ గనుంగొని యిట్లనియె. 10

శా. శ్రీపత్యంఘ్రిసరోజసంశ్రిత జనా । శీర్వాద లబ్ధ ప్రతి
ష్ఠాపర్యాప్తిత నాంధ్ర కావ్యరచనా । సామర్థ్య దైవజ్ఞ వ
ర్యాపస్తంబసుసూత్ర పాత్రపరిచ । ర్యా భట్లపెన్మర్తి స
ద్గోపామాత్యతనూజ సాధుహృదయా । కోదండరామాహ్వయా ! 11

క. అని పిలిచి నిజకరంబునఁ
దనదుపురాతనపు సంస్కృతశ్రీ కోశం
బును నొసఁగిన నిది యెయ్యది
యనవుడు నతఁ డెఱుఁగఁ జెప్పె । నభిమత మెల్లన్. 12

వ. శ్రీకాకుళక్షేత్రమాహాత్మ్యం బిది వ్యత్యస్తంబై యున్నయది. యథాక్రమంబుగా నొనరించి సవిస్తరంబు గావింపు మని యడిగినఁ దదనంతరంబ నీ వెవ్వ రని యే నడిగినఁ దాను శ్రీరంగపట్టణ రంగనాథుండ నని తన యన్వయాభిధానంబులఁ దేటపడ నెఱింగించిన భోజనానంతరంబున సకల సంభాషణంబుల కనుకూలంబు రమ్మని యాద్విజు నస్మద్గృహంబునకుం

దోడ్కొని వచ్చియా విప్రునితో నిష్టాలాప సంభాషణంబున నుండి యంత సూపోదన శాకపాక యత్న పరుండనై యేను మాధ్యందినస్నానం బొనరించి పూతాంశుక పరివృతుండ నగుచు దిగ్గున మేల్కాంచి సమాహిత స్వాంతుండనై సంభావించి గురుబుధ కవి వర్యులకుం బ్రణమిల్లి తదనుమతి వడసి నా నేర్చు విధంబున రచియింప నుద్యుక్తుండనై. 13

క. తొలిజన్మసంప్రదాయము
తెలమి వితర్కించి చూడ నెయ్యెయ్యవియో
తెలియవు, ఇఁకముందఱ రాఁ
గల తత్తత్సంప్రదాయ కథ యెయ్యెదియో. 14

వ. అని వితర్కించి చూడఁ బ్రకృతి నస్మదీయతనుబంధ సంబంధాన్వయ పరంపరాభివర్ణనసేయుట వృథానులాపం బని మనంబున నిశ్చయించి యంచితంబగు భగవద్గుణానుభవంబు సేయ నిఖిలకల్మషాపహారంబును నతిపావనంబును నని తలంచి తన్మాహాత్మ్యం బభివర్ణించెద నివ్విధంబున. 15

క. శ్రీమత్కాకుళ నివసన
కామ, రమాధవ నితాంత కల్యాణ గుణో
ద్దామ హరినీల విగ్రహ
హేమాంబరవృత విరించి హితనుతచరితా ! 16

వ. అని మఱియును. 17

శా. జ్ఞానానందమయున్ జగద్గురు, మనోజ్ఞ ప్రౌఢినిత్యాను సం
ధాన శ్రీకర మాంధ్ర నాయక చరిత్రం బద్భుతం బార్య సం
తాన స్తవ్య మటంచు నెమ్మది సమాధానంబుగాఁ దత్కథా
ధీనస్వాంతుఁడనై, రమాధవునిఁ బ్రార్థింతున్ విశేషంబుగాన్. 18

మ. కలశాంభోధిసుతాకళత్రునిన్ జగత్కల్యాణ చారిత్రునిన్
బలభిన్నీలసదృక్షగాత్రుని సుపర్వస్తోత్ర సత్పాత్రునిన్
నలినప్రస్ఫుట నేత్రునిన్ దనుజసేనాజైత్రునిన్ దీనవ
త్సలసన్మిత్రుని మౌక్తికాతతపరిష్కారోల్లసచ్ఛత్రునిన్. 19

సీ. ఇంద్రనీలోపమ సాంద్ర సంహననుఁ బీ
తాంబర ధారు నాగారిగమను
మండిత కోటీర మాణిక్య కుండలుఁ
గౌస్తుభరత్న ప్రకాశవదను
శార్ఙ్గ నందక శంఖ చక్ర సమన్విత
బాహుచతుష్టయ భాసమానుఁ
గంకణ కేయూర కింకిణి కాంచికా
మంజీర నూపుర రంజితాత్ము
గరుడకేతను నురగేంద్ర శరధి శయను
నుతగుణోల్లాసు లక్ష్మీమనోనివాసు
మహితపదపద్ముఁ గుంద సమానరదనుఁ
గోటి మన్మథలావణ్యు గుణశరణ్యు. 20

షష్ఠ్యంతములు.

క. ఏవం విధసుందరునకు
భావజజనకునకుఁ బరమపదవాసునకున్
దేవారిసైన్యజేతకుఁ
గేవలదివిజప్రసన్న కృతగాత్రునకున్. 21

క. శ్రీవనితా వల్లభునకు
సేవక జేగీయమాన చిద్రూపునకున్
భావనమూర్తికి సంయమి
భావనివాసునకు రుచిర పద్మాక్షునకున్. 22

క. ఇందీవరాభ మేచక
సుందరగాత్రునకు నవ్య శుభచరితునకున్
బృందారకాభినుతునకు
ఛందోవీథీప్రచార చణచరణునకున్. 23

క. విష్ణునకును భువనైక చ
రిష్ణునకును మణ్యలంకరిష్ణునకున్ భ్రా

జిష్ణునకు లోకపావన
కృష్ణాతటినీతటాది ˆ కృతభూషునకున్ 24

క. దివిజేంద్రసేవితునకున్
గవివరసంస్తుత్యసుగుణ ˆ గణనిలయునకున్
భవరోగచికిత్సకునకుఁ
గువలయసంరక్షకునకు ˆ గోవిందునకున్. 25

క. గరుడాసనునకు ననంత
స్ఫురదురుచరమాంగశయన ˆ భోగార్హునకున్
నిరుపమహారాన్వితునకుఁ
గరుణారసభరితమతికిఁ ˆ గాకుళపతికిన్. 26

వ. సమర్పితంబుగా నాయొనర్పంబూనిన వల్లభాభ్యుదయం బను శ్రీకాకుళ
క్షేత్రమాహాత్మ్యంబునకుఁ గథాప్రారంభం బెట్టిదనిన. 27

ఉ. గణ్యులు తర్క-భాష్యతతి ˆ కల్పితకావ్య కళాకలాప స
ద్గణ్యు లనేక యాగపరి ˆ తుష్టమనస్సుమనఃప్రసాదనై
పుణ్యులు పుణ్యకర్మకృతి ˆ పూత చరిత్రులు నైననైమిశా
రణ్యధరాతలాంచితశ ˆ రణ్యమహర్షులు హర్షసంగతిన్. 28

గీ. అలరి విప్రసభాయుత ˆ విలసితముగ
శౌనకాది మహామునుల్ ˆ సత్రియాగ
కర్మకౌశల మమర జ ˆ గన్నుతముగ
సూతకథిత పురాణసంప్రీతు లగుచు. 29

ఉ. తన్మఖవేళ సత్యసుకృ ˆ తవ్రతు లంచితవేదపారగుల్
చిన్మయసంవి దాత్త పరి ˆ శీలన శాస్త్రవిచారధీరులు
ద్యన్మతివిష్ణుభక్తు లతి ˆ దాంతి శమాన్వితమూర్తులై [2] పది
న్నెన్మిదివిద్యలుం గల జి ˆ తేంద్రియు లాతతవీతమత్సరుల్. 30

1. చ. చరిష్ణులు 2. క. వంతులై.

సీ. మఱియు నత్రివసిష్ఠ ˆ మైత్రావరుణివామ
దేవకౌశికశుక ˆ దేవలాఖ్య
గౌతమ జాబాలి ˆ కౌండిన్యకాశ్యప
మాండవ్య శాండిల్య ˆ మందపాల
వ్యాసపర్వత భరద్వాజ పరాశర
హరితవైశంపాయ ˆ నాదులైన
త్రిదశర్షి వరధరి ˆ త్రీసురవరానులు
రాజతపోధనుల్ ˆ తేజమెసఁగ
నాగమాధ్యులు మునివరు ˆ లేగుదేరఁ
దదనుమతి నంతబ్రహ్మవి ˆ త్ప్రవర జనులఁ
గాంచి శౌనకసంయమి ˆ కౌతుకమునఁ
బూజ లొనరించె నతులవి ˆ భూతి మెఱయ. 31

క. తదనంతరంబ వినయం
బొదవఁగఁ గుశలప్రశంస ˆ లొగిఁ జేసి శుభా
స్పదమగు కావ్యం బెయ్యది
సదమలమతులార యనిన ˆ సంయమివర్యుల్. 32

మ. పరతత్త్వస్థిత చిత్తవృత్తులయి స ˆ ద్బ్రహ్మాది వేదాంత త
త్త్వరహస్యప్రతి పాదులై నిగమసం ˆ భాష్యప్రసంగప్రక
ర్షరసజ్ఞత్వకథానులాపదృఢచర్చాసాంద్రవిజ్ఞానత
త్పరు లయ్యుర్ బరమాత్మబోధకశుభ ˆ ప్రాగల్భ్య మేపారఁగన్. 33

క. తమలోన లెస్స శాస్త్ర
క్రమమున వేదాంతసరణి ˆ గంభీరరహ
స్యము లెల్ల నరసి పొలుపుగ
విమలజ్ఞానానురాగ ˆ విస్ఫీతు లమరన్. 34

శా. 'సత్యంజ్ఞానమనంత' శబ్దరచనా ˆ సాధారణంబైన యా
శ్రుత్యంత ప్రతిపాద్యు నవ్యయునిఁ జి ˆ ద్రూపుఁ మహాదేవసం
స్తుత్యబ్రహ్మవిరాజమాను హరి యం ˆ చున్ నిశ్చయంబైనఁ దా
మత్యంతప్రమదాంతరంగసుషమా ˆ ధ్యానానులాపంబులన్. 35

క. హరివరద పరబ్రహ్మ
దర [1]శార్ఙ్గార్య బ్జశయ సు । ధాకరసహజా
ధర వాసుదేవ దాసా
దరణీయకటాక్షవిపుల । తామరసాక్షా ! 36

వ. అని బహుప్రకారంబులం బ్రశంసింపుచు నిఖిల శబ్దశాస్త్రేతిహాసపురాణ వ్యాఖ్యాన చాతురీధురీణులైన యమ్మునివరేణ్యులు ధ్యానవందనకీర్తనీయశుభావహంబయిన శ్రీమన్నారాయణమూర్తి గుణకథలు వర్ణింపుచు 'తద్విష్ణోః పరమంపద'మ్మను శ్రుత్యంత ప్రమాణవచనరచనా విశేషంబులం బరవాసుదేవునిఁగా భావించి దృఢనిశ్చయులై తద్దేవు నుద్దేశించి శ్రద్ధాగరిష్ఠనిష్ఠాపరులయి సత్రయాగక్రియా కలాపంబు [2]శాస్త్రాను సారంబుగా నొనరించుచున్న సమయంబున 37

నారదుఁడు శ్రీకాకుళ క్షేత్రమును బ్రశంసించుట.

ఉ. శౌరిగుణానుకీర్తనవి । శారదుఁడయ్యును గేల వీణెఁ బ
ల్మారటు గోర మీటుచును । లాపసుధారసధార లూరఁగా
శారదనీరదాభహరి । చందనసుందరదేహుఁడైన యా
నారదమౌని వచ్చెఁ గరు । ణాపరిణాహసురాగయుక్తుఁడై. 38

చ. తనమృదుగాన గుంభనవి । తానము మాటికి నుగ్గడింపుచున్
వనరుహగర్భసంభవుఁడు । వచ్చినఁ గన్గొని సంయమీంద్రులున్
వినయముతో నెదుర్కొనుచు । వేగముగా నపు డర్ఘ్యపాద్యముల్
దనరఁగ నిచ్చి తా మతిము । దంబున బూజ లొనర్ప వేడుకన్. 39

ఉ. అంత సుఖోపవిష్టుఁడగు । నమ్మునిపుంగవుఁ జూచి వార ల
భ్యంతర మింతలేక యతి । హర్షకులై కుశలప్రశంసల
త్యంతముఁ జేయఁ దా నతిము । దావహుఁడయ్యును మీరు సేమమా
సంతసమా సమస్తముని । సత్తములున్ మఱిసత్రయాగమున్. 40

క. అని యడిగిన నారదునకు
వినయోక్తుల నిట్లనిరి । విప్రవరేణ్యుల్

1. క. శార్ఙ్గాద్యబ్జశయ. 2. యథాశాస్త్రను

మునివర మీ రిటు వేంచే
సిన నొనరె శుభంబు యాగ । సిద్ధియు నయ్యెన్. 41

చ. అని మఱి హర్షబాష్పపుల । కాంకురసుందరమూర్తులయ్యు న
య్యనఘుఁ ద్రిలోకయానరతు । నబ్జభవోద్భవు సర్వతీర్థవం
దనపరుఁ బుణ్యదేహుని ను । దాత్తతపోధనుఁ డైన నారదుం
గని కొనియాడి మోడ్పుఁగర । కంజపుటంబుల మ్రొక్కి వెండియున్. 42

ఉ. చింత దొలంగె యాగఫల । సిద్ధియు నయ్యెను యజ్ఞదేవతల్
సంతస మందిరో దివిజ । సంయమివర్య, మదీయ పూర్వ జ
న్మాంతర పుణ్యభాగ్య నివ । హంబున మీ రిటు రాక గల్గె నేఁ
డెంత శుభం బటంచు వచి । యించిరి మౌనివరేణ్యు లయ్యెడన్. 43

వ. దేవా, భవదీయ లోకసంచారం బస్మదాది జనంబులం బావనులం జేయుట కే కదా ! అదియునుంగాక మీ రాడని తీర్థంబులు మీరు సేవింపని దివ్యక్షేత్రంబులు ముజ్జగంబులం గలవే ? మహాత్మా, తావకాగమనం బెచ్చట నుండియో; సర్వంబునుం దెలియ వివరింపవలయు నని విన్నవించి మఱియును. 44

ఉ. ఎయ్యవి పుణ్యదేశములు । ఎయ్యవిదేవనివాస యోగ్యముల్
ఎయ్యవి సార్వకాలిక మ । నేక [1]మహాజన రంజనంబులై
చయ్యన వారిరాశి కను । సారములైన నదీనదంబు ల
య్యయ్యవి మాకుఁ దేటపడ । నానతి యీవలయుం గృపానిధీ ! 45

వ. అని యడిగిన శౌనకాది మహామునుల కత్యంత కృపాయత్తచిత్తుండైన నారదుం డిట్లనియె. 46

మ. సవిశేషంబుగ నాలకింపుఁడు జగ । త్సంచారినై యిప్పు డీ
యవనిం గల్గు తరంగిణీ నివహ పు । ణ్యక్షేత్రముల్ గాంచుచో
శివమై యద్భుత దర్శనీయ మగుచున్ । శ్రీకాకుళ స్థానకే
శవ దేవాలయ మొప్పుచుండఁగను గృష్ణాతీర దేశంబునన్. 47

1. క. మహాజన దంబు నంబులె,

గీ. చూచి యట సహ్యజాస్నాన * మాచరించి
మనసు విలసిల్ల సంధ్యాది * మంత్రచయము
లంచితంబుగ నచట జపించి మఱియు
విష్ణుసన్నిధి కరిగి రోచిష్ణువైన. 48

గీ. భద్రకోటివిమానంబు * ప్రభ దలిర్పఁ
గమలభవ నిర్మితోదార * కనకరత్న
ఖచిత సింహాసన స్థితుఁ * గమలనాభుఁ
గాంచి ముదమున సేవించి * గారవమున. 49

సీ. రవికోటిసమతేజు * రాజబింబాస్యుని
హాటకరత్న కిరీటకలితు
మకరకుండల భాస * మానగండద్వయు
ఫుల్లాబ్జదళనేత్రు * భూరిగాత్రు
శార్ఙ్గ నందక పాంచ * జన్య సుదర్శన
కరచతుష్టయు దివ్య * కంబుకంఠు
గ్రైవేయ కంకణాం * గద మణ్యలంకారు
బింబఫలాధరుఁ * బీతవాసు
లలితదరహాసు సుభ్రూవిలాసభాసు
శ్రీ సమాశ్రిత వక్షు లక్ష్మీకటాక్షు
బ్రహ్మరుద్రేంద్రపూజిత * పాదయుగళు
నవ్యలావణ్యు మానిమానసశరణ్యు. 50

ఉ. చూచియు నెమ్మనం బలరఁ * జోద్యముగా నిలఁ జాగి మ్రొక్కి వా
చా చటులత్వ వైఖరి వి * శంకట వృత్తిని సంస్తుతింపుచున్,
లేచియు నాతపం బిఁక ఫ * లించె నటంచును హెచ్చి గంతులన్
వైచుచు మాటి మాటికిని * వందనముల్ ప్రకటించి యంతటన్. 51

ఉ. ఆ యెడఁ గేలుదోయి విన * యంబునఁ గూరిచి మౌళిఁ జేర్చి "య
ధ్యాయనుతాయ భక్తవర * దాయ రమారమణాయ దేవదే
వాయ మునీంద్రగేయ పద * పద్మయుగాయ శుభాయ కాకుళే
శాయ నమోనమో" యనుచు * సాగి నమస్కృతిసేసి వెండియున్. 52

సీ. మత్స్యస్వరూపాయ * మహనీయ కమఠాయ
దివిజప్రసన్నాయ * తే నమోస్తు
ఆదివరాహాయ * హర్యక్షరూపాయ
దేవతావినుతాయ * తే నమోస్తు
వామనాయ గరిష్ఠ * భార్గవరామాయ
దినకరకులజాయ * తే నమోఽస్తు
బలరామకాఖ్యాయ * పంకజనాభాయ
నిత్యాయ పరమాత్మ * నే నమోఽస్తు
భద్రకోటి విమానాయ * భాసురాయ
శ్రీమతే కాకుళేశాయ * సామగేయ
వర నవాక్షర మంత్రాఖ్య * వైభవాయ
శ్రీనివాసాయ హరయే న * మోనమోఽస్తు. 53

వ. అని దండప్రణామంబు లాచరించి. 54

ఉ. కేశవ, చక్రపాణి, హరి, * కృష్ణ, జనార్దన, వాసుదేవ, ల
క్ష్మీశుభ బాహుమధ్య, సర * సీరుహనేత్ర, మహాతనుత్ర, ప
త్త్రీశతురంగ, శార్ఙ్గి, పర * మేశ, సురర్షభ, పద్మనాభ, క్రి
వ్యాశనవైరి, శౌరి, కరు * ణాకర, సంయమిలోకపూజితా. 55

క. అని కొనియాడుచు, నీగతి
వినయ వివేకానులాప * విజ్ఞానమునన్
గనుఁగొని నమస్కరింపుచుఁ
దనివియుఁ దీరక నుదాత్త * తత్పరమతినై. 56

వ. ఇట్లు నిలిచి ప్రతిదిన మహోత్సవంబు సేవింపుచున్నఁ బ్రాతర్మధ్యాహ్న సాయంసమయంబులఁ బంచసూక్తమంత్రపఠనోత్కంఠకంఠులై యుపకంఠ పీఠాధిరూఢులై శ్రీమహాభాగవతు లారాధనంబుసేయు సమయంబున. 57

సీ. భక్తిచే నతుల ప్ర * బంధాను సంధాన
నిపుణత వైష్ణవ * నివహ మలరఁ

దగ షడంగాది వేద దపరిపారాయణా
భిజ్ఞతవైదికవిసర మమరఁ
గమనీయతాళసం గతి గాన మొనరించు
పాఠకసముదాయ పటిమ దనర
రంభాసమాన వి జృంభ నర్తన కళా
కలిత లీలా [1] వార కాంతలాడ
భూరిభేరీ మృదంగ గం భీర మురజ
వాద్యజాతము లెల్లను వలను మీఱ
నతులగతిఁ జెలఁగి వాయింప నఖలదిశలు
చెవుడువడఁగను దాపస శ్రేణి వొగడ. 58

క. గంభీర నాభికాకుచ
కుంభము లలరంగ నాట్య గురుగాన కళా
రంభలయి వారకాంతలు
కుంభార్తిక లల్ల నల్లఁ గులుకుచు నిడఁగాన్. 59

స్రగ్ధర. సేవింతుం గాకుళేశున్ సితరుచి సదృశ స్మేర వక్త్రిం బవిత్రిన్
దేవానీకారి జైత్రిన్ దివిజ ముని గణ ధ్యేయకల్యాణ గాత్రిన్
శ్రీవిష్ణున్ భక్తలోక ప్రియు గుణగణ వర్ధిష్ణు రోచిష్ణు జిష్ణున్
యావత్కృష్ణా తటిన్యా యతతటనిలయా ధ్యాసునిం గేశవాఖ్యున్. 60

ఉ. అంత మహామహుల్ హరి సమర్పిత తీర్థ మహాప్రసాదముల్
కాంతముగా నొసంగుటయుఁ గైకొని కన్నుల నొత్తుకొంచు సు
స్వాంత నితాంత వైఖరిని సాపడి మీఱ నొనరించు యజ్ఞ వృ
త్తాంతము వీనుల న్వినిము దంబునఁ గన్గొన నేగుదెంచితిన్. 61

వ. మఱియు నద్దేవు మహనీయానుభావంబు గొనియాడ నలువ కయిన నలవి గాదు. భవదీయ యాగంబు సాంగంబుగా నొనరింప నర్హు లని యానతిచ్చి పోయివచ్చెద ననవుడు శౌనకాది మహామును లానిర్జర సంయమిప్రవరు నవలోకించి యిట్లనిరి. 62

1. కలితలా వారకాక్షాంతలాడ.

గీ. దేవ, శ్రీకాకుళేశు ప్రభావ మిపుడు
వినఁగఁ గడువేడ్క యగుచుండు వీను లలర
నాన తీవలె నన్న న మ్మౌని వర్యుఁ
డాదరాయత్తచిత్తుఁడై యనియె నపుడు. 63

వ. అటఁ దననికటప్రదేశంబునం దనరు సూతసంయమిప్రవరు నవలోకించి యిత్తం డఖిలశాస్త్రేతిహాస పురాణ వ్యాఖ్యాన చాతురీసమేతుండు భూతభవిష్యద్వర్తమాన వేదియై కృష్ణద్వైపాయనానుగ్రహంబునం జేసి సర్వం బును నెఱుంగు నితం డానతిచ్చిన నంతయుం దేటపడు నని తత్కథా వృత్తాంతం బంతయు సవిస్తరంబుగాఁ దెల్పుటకు నమ్మునివరు నియమించి వారిచే ననుజ్ఞాతుండై యప్పు డంతర్ధానంబు నొందె, నంత నిఖిలకిల్బిషహ రు లయిన యా బ్రహ్మవాదు లాశ్చర్యానందభరహృదయు లయి తద్య జ్ఞంబు గడచన నొనరించియు ఋత్విజుల సదస్యులం బూజించియు ననేక దక్షిణ లొసంగి తదనంతరంబ క్రతుసమాప్తియందు నవభృథస్నానాలం కృతశరీరులయి సుఖోపవిష్టులయి నారదవచన క్రమంబున వ్యాస శిష్యుండైన రౌమహర్షణి మనీషిం బ్రార్థించియు, నర్హాపూజలం దనిపియు సంతుష్ట హృదయునిం గావించి నిరీక్షించి యమ్మునివరేణ్యు లిట్లనిరి. 64

క. సూత, మహానుభావ, ఘన సువ్రత సాత్యవతేయశిష్య, వి
ఖ్యాతిగ విష్ణుమూర్తి యగు నమ్మహనీయు పరాశరాత్మజుం
డాతత వేదరాశి యిది యంతయుఁ దథ్యము తత్ప్రసాదముం
బ్రీతిగ నీకుఁ గల్గుటయుఁ బెంపుగ సర్వవిదుండ విన్యోర్ధ. 65

ఉ. కావున నానతియి మ్మొగిఁ
దావకముఖ వచనరచన తజ్జ్ఞులు మెచ్చన్
దేవ హృషీకేశుఁడు ము
న్నేవననిధిప్రాంతవాసి యెచ్చట నిలుచున్. 66

క. కృష్ణా తీరంబున రో
చిష్ణుత నజుఁ డెట్లు నిల్పెఁ జిత్తం బలరన్

వైష్ణవ సత్తమ తెల్పవె
విష్ణుండగు కాకుళేశు విభవము మాకున్. 67

వ. అని యడిగిన సూతుం డిట్లని చెప్పం దొడంగె. 68

బ్రహ్మ కృష్ణాతీరమునఁ దపము చేయుట.

శా. వాణీభర్త హిరణ్యగర్భుఁడు పునర్బ్రహ్మత్వముం గోరి గీ
ర్వాణుల్ మెచ్చఁగఁ బూర్వదిక్తటలసద్ద్వారాశిచెంతన్ సుర
శ్రేణీ సేవిత జహ్నుసన్మునిసుతాసీమన్ శుచిస్వాంతుఁడై
ప్రాణాయామపరాయణుం డయి తపం బత్యంతముం జేయుచున్. 69

మ. నిపుణత్వంబున శంఖ చక్ర ధరునిన్ నీలాంబుదశ్యామునిన్
జపమంత్రంబుల నాత్మలోఁ దలఁచుచున్ జాంబూనదాబ్జాళిచే
నుపచారంబు లనేకముల్ మనమునం దూహించి పూజింపఁగాఁ
గృపతో నమ్మహితాత్ము భక్తికి హృషీకేశుండు లీలాగతిన్. 70

క. వేంచేసియు వాణీపతి
గాంచియు నియతేంద్రియత్వ గౌరవమున న
భ్యంచితతప మొనరించితి
సంచితమగుఁ దత్ఫలంబు చయ్యన ననుచున్. 71

క. అతి రూప దర్శనుండై
ప్రతిదర్శ సుదర్శనంబు ప్రమదం బలరన్
సతతముఁ గావించెద నని
యతివేడుకతో సుదర్శనాయుధుఁ డంతన్. 72

వ. మగిడి యొక్క దర్శయందు 73

సీ. సొంపుగా వేలుపుగుంపులు గొలువంగ
దేవతాధీశుండు తేజ మెసఁగ
దక్షుఁ డాదిగఁ బ్రజాధ్యక్షులు తొమ్మండ్రు
స్వగణసమేతుఁడై శంకరుండు
శంసిత వ్రతులగు సర్వమునీంద్రులు
గ్రహతారకాదిత్యగణము మఱియు

వసువులు పాతాళవాసులు పుణ్యత
రంగిణుల్ రత్నాకరంబు లెలమి
ప్రణవపూర్వక నిగమముల్ ప్రథితముగను
సరసిజోద్భవ సేవిత జహ్నుకన్య
కాతటంబున కేఁగియుఁ గౌతుకమున
యోజనద్వయ పర్యంత యుక్తులగుచు. 74

మ. పరివేష్టింప విరించి యుగ్రతపమున్ భాగీరథీ తీర మం
దరుదారంగను జిన్మయాత్మకుని బ్రహ్మాండాధినాథున్ హరిం
బరమవ్యోమనివాసబింబము మదిన్ భావించి సద్భక్తితోఁ
జిరకాలంబు తపంబు సేయఁగఁ గడున్ శ్రీవల్లభస్వామియున్. 75

ఉ. ఆతని భక్తికిన్ మది ముదావహుఁడై యరవిందమధ్యసం
జాతునిఁ గాంచి యిచ్చటను జాలఁ దపం బొనరించి తింకఁ గృ
ష్ణాతటినీతటంబునఁ బ్రశాంత సమాహిత బుద్ధి చేఁ దపం
బాతతిఁ జేయు శీఘ్రముగ నయ్యెడ కే నరుదెంతుఁ బుత్త్రకా ! 76

వ. అని మేఘగంభీర భాషణంబుల నప్పుండరీకాక్షుం డానతిచ్చిన విని విస్మయం
బంది యప్పద్మోద్భవుండు సంతుష్ట మానసుండై యాక్షణంబునం దన
మ్రోల నున్న మార్కండేయ మహామునీంద్రు నవలోకించి యిట్లనియె. 77

ఉ. ఏ నిటఁ బూజ సేయు దఖిలేశ్వరుఁడైన రమామనోహరున్
మానితభక్తితో మును సమస్త పటిష్ఠసుఖోపచారసం
ధానసపర్య లాగమవిధానము తప్పక యుండ నీవు ని
చ్చో నివసించి చేయు పరిశుద్ధిగ మౌనిగణావతంసమా ! 78

మ. అని నియమించి దా నతిరయంబున నేఁగఁగ మధ్య నొక్కచో
ననుపమకాననాంతర మహానది రమ్యతరంగడోలికా
కనదురురాజహంసము ఖగప్రకరాకుల తీర భూరుహం
బనువుగఁ గాంచి చోద్యముగ నబ్జజుఁ డాత్మను తన్వి తీరకన్. 79

మత్త. పెక్కురూపములై కనుంగొని ప్రేమవిహ్వలులై నయా
పక్కడాల్దొరబిడ్డ డంత న భంబునందు సమంబుగా
మిక్కుటంబగు రూపరేఖ ని మేషమం దుపసంహృతం
బొక్కతూరె రచించి మేదిని నొక్కఁడై యలు నిల్చినన్. 80

ఉ. అంతట నొక్కనాఁడు చతురాస్యునిపాలికి సర్వదేవతా
సంతతు లేగుదెంచి బహు సంస్తుతు లొప్ప నమస్కరించి వి
భ్రాంత మనస్కులయ్యు నతి రమ్యత నచ్చట యోజనద్వయం
బంతట నిల్చియున్ భవదు పాస్తికి నాశ్రియ మిాస్థలం బిలన్. 81

ఉ. ఆకులమైన యట్టిభవ దాకృతి కామితభద్రిదాయి, శ్రీ
కాకుల నామధేయ మన ఘంబుగఁజేయు మటంచు వేలుపుల్
జోకలుగూడి వేఁడిన వచోవిభవంబు లనుగ్రిహించె నా
లోకపితామహుం డమర లోకవిలోకన మాచరింపుచున్. 82

వ. ఇట్లు సర్వసుపర్వనికర జేగీయమాన ప్రార్థనానులాపంబుల నంగీకరించి సంతుష్టహృదయారవిందుఁడై యరవిందభవుండు, పరమపావనంబును నిఖిలపాపహారంబును కామితార్థప్రిదంబును ముక్తిదాయకంబునునై లోకంబునం బ్రిఖ్యాతంబగు పుణ్యక్షేత్రింబుగా ననుగ్రిహించి [1]నైజాకుల నిదానంబునఁ గాకులాభిధానం బొనరించె ననంతరంబ బృందారక బృందంబు పరమానందంబునం బొంది యన్నలువచేత ననుజ్ఞాతులై తమ తమ లోకంబులకుం జనిరి. తదనంతరంబ. 83

చ. నలువయుఁ గాకుళాఖ్యశరణంబునఁ దొల్లిటికంటె సూటిగా
జలజదళాయతాక్షుపద సారసయుగ్మము నెమ్మనంబునన్
నిలిపి తపంబు సల్పఁ గరుణించి కృపారససింధుఁ వైన య
న్నలిన విలోచనుం డగుజ నార్దనదేవుఁడు సత్వరంబుగన్. 84

వ. చని పూర్వప్రికారవైభవంబున 85

సీ. శంపాలతోజ్జ్వల జలదంబుకై వడి
శ్రీదేవి యురమునఁ జెలఁగుచుండ

1. క. చ. "నైరాకుల"

రాకాశశాంకవి రాజమానాస్య [1] ప్రి
కాశ దిక్తటములఁ గలయఁ బర్వఁ
దరుణార్కకోటి సుం దర కిరీటద్యుతుల్
దరహాసరోచులఁ దడఁబడంగ
ముకురసమాన క పోలద్వయ ప్రభ
బింబోష్ఠకాంతి వి డంబ మలరఁ
జికురికనదళిక జలజ ప్రకటనయన
కంబు కంధర సుభ్రూ వి కాస మేరు
పర్వతోన్నత చంచ త్సు పర్ణ వాహ
నాధిరూఢతఁ దనరు వా హ్యాళి నపుడు. 86

GOVERNMENT ORIENTAL MSS LIBRARY
20 OCT 1943
TRIPLICANE P.O. MADRAS

సీ. శంఖ చక్రాంభోజ శార్ఙ్గ సంయుత చతు
ర్బాహాభిశోభి తో త్బాహుఁ డగుచు
శ్రీవత్స కౌస్తుభ గ్రై వేయ కేయూర
హారనూపుర పరి ష్కారుఁ డగుచుఁ
బీతాంబరోల్లసత్ పృథు కటిద్వయభవ్య
సర్వలక్షణ రేఖ చరణుఁ డగుచు
హర్యక్షమధ్యమ ధ్యమ నిమ్నతరనాభుఁ
డగుచును సమ విభ క్తాంగుఁ డగుచు
సురదిగీశేశముఖ నిత్య సూరి సేవ్య
గరుడ గంధర్వ దేవ కి న్నర పరీత
నారద సనత్సుజాత గా న ప్రసంగ
యోగిజేగీయమాన సం యోగుఁ డగుచు. 87

ఆ. అప్సరోగణంబు లానందముగ నాడ
దేవదుందుభులును దివిని మ్రోయఁ
బారిజాతకుసుమ పటలి వర్షింపంగ
సర్వమునులు [2]దేవ చయము గొలువ. 88

1. ఛ. ప్రకాశము దిక్కుల. పక్షాంతరమున ప్రకాశ చరిత్రాదులలోఁ జేర్చుకొనవలసి యున్నది. 2. వేద.

క. ఇవ్విధమునఁ బ్రత్యక్షం
బవ్వనజాసనుని బ్రేమోల నవ్యయుఁ డాద్యుం
డవ్వనరుహాయతాక్షుఁడు
రివ్వనఁ జని నిలిచి యట వి రించింజేరన్. 89

ఉ. లేచి నమస్కరించి [1]పది లెంబుగ నప్పరమేష్ఠి మాటికిం
జూచి యనేకవారములు చొక్కముగాఁగఁ బ్రదక్షిణించి కా
లోచితవైఖరిం గడు న యోక్తుల సంస్తవలీలఁ గేశవ
శ్రీ చరణారవిందములు చేరి నుతు ల్వొనరించి వెండియున్. 90

గీ. ఏను శంకరుండు నింద్రాది దేవతల్
భానుఁడును శశాంక భౌమ శశిజ
జీవముఖ్యు లెల్లఁ దావకాజ్ఞావశ
వర్తులము ముకుంద వాసుదేవ ! 91

వ. దేవా, దేవర సామర్థ్యంబు దెలిసి వర్ణింప నే నెంతవాఁడ, కారణరహితుండవు, కారణకర్తవు, అప్రమేయుండవు, ప్రమాణ దర్శనుండవు, కార్యశూన్యుండవు, కారణ నిపుణుండవు, నిర్గుణుండవు, అచ్యుతుండవు, జగదాధారుండవు, సత్యజ్ఞానానందస్వరూపశోభితుండవు, త్రివిధ హేతుభూతుండవు, నిఖిల చరాచరాత్మకుండవు, సర్వజ్ఞుండవు, అనామరూపకుండవు, నామరూపయుతుండవు, జగద్గురుండవు, పరమవ్యోమ నివాసుండవు నైన
నీకు నమస్కరించెద. 92

సీ. శ్రీశాయ హరయే హృ షీకేశ వేషాయ
జ్ఞానాయ విశ్వాత్మ నే నమోఽస్తు
పంకజనాభాయ భవ రోగ వైద్యాయ
దివ్యస్వరూపాయ తే నమోఽస్తు
పరవాసుదేవాయ పరమపవిత్రాయ
మానిప్రసన్నాయ తే నమోఽస్తు
సరసీరుహాక్షాయ సంకర్ష ణాఖ్యాయ
దితిసుతశిక్షాయ తే నమోఽస్తు

[1] “ పదిలెము ” అని వాడుకలోఁ గలదు. పదిలంబు-అని వ్రాఁతప్రతి-అప్పుడు యతిభంగము.

నిర్భరాయ పరబ్రహ్మణే నమోఽస్తు
ధీరసన్నుత చరణాయ తే నమోఽస్తు
ఇందిరానందకర శౌరయే నమోఽస్తు
దీనరక్షాయ వరదాయ తే నమోఽస్తు. 93

గీ. వాసుదేవ భక్త వరద జనార్దన
క్షీరసింధువిహిత శేషశయన
పుండరీకనయన పురుష పుంగవ వేద
వేద్య యనుచు నిట్లు వినుతి చేసి. 94

వ. మఱియు ననేకప్రకారంబులం బ్రస్తుతించి పునఃపునఃప్రణామంబు లాచరించి హర్షపులక లెసఁగ నానంద బాష్పాకులలోచనుండై యున్న యచ్చతుర్ముఖుం గనుంగొని పరిపంథి గర్వ నిర్వాపణ సమర్థుండును, భక్త
వత్సలుండును నైన శ్రీహరి యిట్లనియె. 95

మ. అతినిష్ఠం దపమాచరింప భవదీ యామోద సద్భక్తికిన్
మతి నత్యంతము సంతసింపుచు నిలిం ప స్తోమముం గొల్వ నా
తత విశ్వాస విలాసవైఖరిని బ్ర త్యక్షంబుగా వచ్చి తే
నతుల ప్రాభవభాగ నీ కిపు డల భ్యం బేమి వేఁ డెల్ప వే. 96

వ. అని మఱియును. 97

క. త్వదధీన మీ ప్రపంచము
సదమలగుణ లోకపాల సముదయము మునుల్
గద నీ యాజ్ఞావర్తులు
మొదల సృజింపంగ నీవె ముఖ్యుఁడ వనఘా. 98

గీ. అఖిల జగములు నీ యాజ్ఞ నడరుచుండ
సకలసంపద్విశేషంబు జరుగుచుండఁ
బ్రాకృతుని భంగి నాయాస పడు టదేమి
నీయభీప్సిత మెట్టిది నిజముగాను. 99

క. తెలుపుము కావించెద నని
పలికిన నప్పద్మభవుఁడు ప్రమదం బలరన్
వలగొని నమస్కరింపుచు
నెలమిన్ లక్ష్మీశు తోడ నిట్లని పలికెన్. 00

ఉ. దేవ మహానుభావ భవ దీయదయాపరిలబ్ధసంపదల్
వావిరి సర్వలోక జన పాలన కృత్యము నీ యధీనముల్
గావున నన్ను శంకరునిఁ గల్పమున న్నొనరించి రక్షణం
బీ వగుచున్ సృజించి హరి యించుట కర్త్రుల మమ్ముఁ జేసినన్. 101

ఉ. నీ యుపదేశ మార్గమున నేను భవుండు భవన్నియోగమున్
బాయక యుందు మింక సదు పాయ మెఱుంగఁ గృపాకటాక్ష మ
త్యాయతయుక్తిఁ జేయు మఖి లాత్మక భావవికారదూర చ
క్రాయుధ మన్మనోరథ ప దార్థముఁ దెల్పెదఁ జిత్తగింపవే. 102

క. నిరతముఁ దావక భక్తియుఁ
బరగఁ బునర్జన్మమందు బ్రహ్మత్వంబున్
దొరకుటకు నిన్ను వేఁడెద
వర మొసఁగవె భక్తిలోక వరద ముకుందా! 103

వ. అని వెండియు. 104

ఉ. ఇప్పుడు నిన్నుఁ గూర్చి యిట నే నొకఁడం దప మాచరింప నీ
చొప్పుగ సర్వ దేవతలు సూరెల రాఁ జని నిల్చినట్టి యీ
దెప్పరపు న్నివాసము [1]వి ధిప్రవరాకుల మయ్యెఁ గావునన్
దప్పక కాకుళాహ్వయ ము నర్చితి దేవ యనుగ్రహింపవే. 105

గీ. తిరముగా నిందు సహ్యజా తీరమందు
నిఖిల పరివార సంయమి నివహయుతము
గాఁగ విహరించి తెంతయు గౌరవమున
భుక్తి ముక్తి ప్రదాయక పురుష సింహ! 106

1. “ప్రకరా”.

క. లోకములోఁ బ్రఖ్యాతిగఁ
గాకుళపతి వనఁగ నిచటఁ గమలాసహితం
బాకల్పంబుగఁ బూజలు
గైకొనుమా దివిజ మనుజ గణములచేతన్. 107

వ. అని నిలింప జ్యేష్ఠుండయిన హిరణ్యగర్భుండు వేఁడినఁ జలత్కనక కుండల భాసమాన గండయుగళుం డగు నప్పుండరీకాక్షుం డిట్లనియె. 108

క. ఉల్లంబున మద్భక్తియుఁ
గొల్లలుగాఁ గలిగి నట్టి గురుతరశక్తిన్
జెల్లుఁ బునర్బ్రహ్మత్వము
నెల్లప్పుడు మదిని సంశ యింపకు పుత్రా! 109

ఉ. చైత్రముగా వసింతు మది సంశయ మింతయు లేదు కాకుళ
క్షేత్రనివాస మం దది య శేష విశేష చరిత్రపాత్రమై
ధాత్రిఁ బ్రసిద్ధి కెక్కఁగ ని దానము దెల్పెద మత్పదాబ్జ సత్
పుత్రియునైన గంగ పరి తోషితరంగ శుభాంతరంగమై. 110

వ. మున్నొకనాఁడు సమస్తభూషణ భూషితయు, శుభ్రపరిధాన పరివృతయు సురభి మృదుల కస్తూరికాసంకుమదమిళితచందనచర్చితాంగియునయి సరిత్పతియగు రత్నాకరుం గదియనేతెంచిన నన్నదీవిభుండు కృష్ణాతరంగిణీలలనం గనుంగొని దరహసితముఖారవిందుం డగుచు నిట్లనియె. 111

ఉ. చూచితె సహ్యజాతటిని శుభ్రపయఃపరివారజాహ్నవి
ప్రాచరితంబు కేశవ ప దాశ్రయ మంబర కేశమూర్ధగ
మ్యోచిత మమ్మహావిభవ మొప్పునె నీ కని [1]సయ్యమాడ లో
నాచ కపత్రపాతిశయ మద్భుతమై యతిదారుణంబుగన్. 112

శా. నన్నుం గూర్చి తపంబు సేయఁగను గృ ష్ణాదేవి సద్భక్తికిన్
విన్నాణంబున కాత్మ మెచ్చి కరుణన్ వేంచేసి ప్రత్యక్షమై
కన్నే, నీతలఁపేమి తెల్పవె యనం గౌతూహలస్వాంత యా
చు న్నత్యర్థము లేచి మ్రొక్కి యనిమేన్ స్రోతస్వినీకాంతయున్. 113

1. క. చ “సంహ్యామాడ”

గీ. ఉల్లమలరంగఁ బద్మసం ఫుల్లనయన
సన్నుతాకార దివిజ ప్రసన్నహృదయ
వర మొసంగవె నాయభివాంఛితంబు
విన్నవించెదఁ గరుణాప్రసన్న వరద ! 114

చ. అనియు నభంగ భంగతర హస్తము లల్లన సాచి మద్విభుం
డనిశముఁ గౌఁగిలించుకొను నట్టి తటంబిట నిల్చి లోకపా
వని యని భూజనుల్ పొగడు వైఖరి గల్గఁ గటాక్షదృష్టి ప్రా
పొనర వసించు మంచు విన యోక్తి మహానది నన్ను వేఁడినన్. 115

వ. ఇవ్విధంబునం గొనియాడిన ప్రార్థనానులాపంబు లాకర్ణించి కారుణ్యో
పేతమానసుండనై యట్లుసేయుదు నని యనుగ్రహించితి. పద్మజా, నీదు
కోర్కియు నివ్విధంబ కావున నిప్పుడీ యుభయకారణవశంబునం జేసియు
నే నీరూపంబుతో ననేకకాలం బిచట వసియింపంగలవాఁడ; నట
మీఁదం గలియుగం బాసన్నంబయిన జగత్పరిపాలన దక్షులగు క్షత్రి
యాధిపులు దుర్బలత్వంబునం జనిన విప్రజనంబు లాచారరహితులయి
ప్రవర్తింపుచున్న నద్భుతదర్శనీయంబయిన మదీయ దివ్యరూపం బాత్మ
మాయ నాచ్ఛాదించి తొల్లిభవదీయోపకల్పితంబయినగంగాతరంగిణీతటం
బునం బ్రవేశంబయి పూర్వప్రకారవైభవంబున నిల్చెద. నిచటమఱియును.

గీ. అంత భక్తులచేత న ర్చాను బింబ
కల్పితాకృతి నిట నిల్పి 1 కలియుగంబు
గడచి కృతయుగ సంప్రాప్తి ఘనత నలరి
భువి సనాతన ధర్మ సంపూర్ణమైన. 117

క. అట మీఁదట నే నీ కె
ప్పటిపటిమను మగిడి దృష్టి పథమున నిలుతుఁ
నట గాదు నిజం బీ ము
చ్చట యింతయు వినుము నాభి జాతక వత్సా ! 118

---

1. కల్పితంబైన

వ. అని యిట్లు పరమపదాధిపతి యయిన హృషీకేశుఁ డానతిచ్చిన విని యప్పర
మేష్ఠి సంప్రీతచేతస్కుం డయి నానా రత్నఖచితకాంచన సింహాసనంబునం
దపోబలకల్పితంబైన భద్రకోటి విమానంబునం బరమాసనారూఢుఁగాఁ
బ్రధానపురుష విధానాగమోక్తంబుగా శ్రీపతిం బ్రతిష్ఠించి సమాహిత
చిత్తులయి బ్రహ్మాది సురనికరంబు యథావిధిం బ్రదక్షిణ నమస్కార
పూర్వకంబుగా నిఖిలోపచారంబుల నపచితివిశేషంబుల నుపాస్తి యొన
రింపఁగాఁ గతిపయదినంబులు గడచె నప్పితామహుండు తన మనోరథసిద్ధి
యగుటయు ననుజ్ఞాతుం డయి సత్యలోకంబున కరిగె నివ్విధంబున. 119

క. అని సూతుఁ డానతిచ్చిన
విని ముదమున శౌనకాది విప్రులు తరువా
తను నైన సమాచారము
వినిపింపు మటంచు నడుగ వేడుకతోడన్. 120

శా. పూర్వాంభోధిసమీపభూభువనస త్పుణ్యాశ్రమస్థాన గం
ధర్వాభిస్తుతి గానగుంభన చణో ద్దామాంధ్రనాథప్రధా
గీర్వాణాధిపతిప్రపూజిత హృషీ కేశాఖ్య చక్రాయుధా
శర్వాణీశసహాయ రమ్యతరకృ ష్ణాతీరదేశాధిపా ! 121

క. స్మరకోటిసదృశ కేశవ
తిరుమల సద్వంశజన్య దేశికజనతా
పరిముఖ భాగవ తార్చిత
వరసురమునిగేయ తెల్లుగువల్లభరాయా ! 122

మాలిని. నిరుపమగుణధారీ నిర్మలానందకారీ
శరధి వరవిహారీ శర్వరీచారవైరీ
గురుతరమణిహారీ కోవిదధ్యానసారీ
కరిరిపుపరిహారీ కాకుళక్షేత్రశౌరీ ! 123

గద్య. ఇది శ్రీమత్తిరుమల తాతగురుగురుచరణారుణాబ్జయుగళసమాశ్రయణ దురితలతాలవిత్ర హారితసగోత్రపవిత్ర భట్లపెనుమర్తికులోద్భవ గోపాలసచివతనూభవ విద్వజ్జనవినుతాభిరామ కోదండరామ ప్రణీతం బయిన బ్రహ్మాండ పురాణోత్తరఖండంబున వల్లభాభ్యుదయం బనెడి శ్రీకాకుళ క్షేత్ర మహాత్మ్యంబునందుఁ బ్రథమాశ్వాసము.

GOVERNMENT ORIENTAL MSS. LIBRARY
OCT 1943
TRIPLICANE P.O. MADRAS

వల్లభాభ్యుదయము

ద్వితీయాశ్వాసము

శ్రీరమణీ కుచకుంభప
రీరంభపటీర [1]ఘుసృణ ఘృష్టాలేప
స్ఫారభుజాంతరరుచిరా
కార ప్రవణాభిధేయ కాకుళరాయా! 1

గీ. సూతుఁ డంతటహర్షస మేతుఁ డగుచు
శౌనకాది మహాముని జనులతోడఁ
బలికె నిట్లని యప్పద్మ భవుఁడు తనదు
భువనము కరుగ సంయమి నివహ మచట. 2

క. [2]ఆరాధన పరులయ్యెరు
నారాయణ పాదపద్మ నతనుతచతురో
దారధురీణత ననుదిన
మారాధన సేయుచున్న యవసరమందున్. 3

మ. అరవిందాక్షుఁడు చక్రిసంతతముముక్తవ్యధ్యక్ష సంసేవ్యసుం
దరుఁడై [3] క్రమజనానురాగ ఫలసంతాన ప్రదుండై నిరం
తరకారుణ్య సుధాంబు [4]రాశియగుచున్ నానాముని స్తోమమం
త్రిరహస్యార్చితదివ్య వైభవములన్ రాజిల్లుచు న్నుండఁగన్. 4

క. ఈగతి శరత్సహస్రిం
[5] బేగిన నా కాలమున మహీపతి విజయో
ద్యోగుఁడు భారతవర్షా
భోగధరాపాలనిపుణ పుణ్యాత్ముఁ డిలన్. 5

---

1. క. చ. మసృణ ఘుసృణాలేప. 2. చ. ఆరాధన పరమభక్తిని. 3. క్రమయనురాగ.
4. క. లన్ మెలఁగుచున్. 5. క. సేవిత.

సుమతి శ్రీకాకుళంబున నాంధ్రనాథుని సేవించుట.

క. [1]ఆతఁ డహర్పతి కులసం
జాతుఁడు సదసద్వివేక - చాతుర్యగుణో
పేతుఁడు దిగంతవినుత
ఖ్యాతుఁడు సుమతియను నృపుఁడు - ఘనమతియుతుఁడున్. 6

శా. దైవప్రేరిత చిత్తవృత్తి నిలపై - ధారాళసంచారసు
ప్రావీణ్యంబున నాంధ్ర భూతలముపై - రాగిల్లి యేతేర స
ద్భావప్రౌఢి మునీంద్రచంద్రనివహ - వ్యాప్తంబునై యొప్పునా
శ్రీవిష్ణుస్థలిఁ జేరనేఁగ నెలమిన్ - శ్రీకాకుళాఖ్యాకమున్. 7

8
వ. అది యెట్లనిన.

సీ. రథయూథ నేమిసం - రంభవిజృంభణ
దారుణగర్జన - ధ్వాన మెఱఁప
[2]కరిఘటాతత తురం - గ శ్రేణిఘట్టన
ధర నాదికూర్మ కర్పరము వగుల
శస్త్రాస్త్రనిచయ దోశ్చంచద్భటానీక
పదధూళి [3]రజనికాస్పదముగాఁగ
భేరీవిశాల గం - భీర భాంకారంబు
దిగిభసమాజంబు - [4]బెగడుపఱుప
బిరుదుపడగల గొడుగుల - తఱుచు తరణి
కిరణపటలికి మాటు గాఁ - బరగుచుండ
చామరస్తోమరుచిరాభి - రాముఁ డగుచు
సుమతి చనుదెంచి నిలిచె సంభ్రమ మెలర్ప. 9

10
వ. అంత.

చ. అతిమతియైన యాసుమతి - నమ్మునివర్యులు గాంచి దేవతల్
శతమఖుఁ బూజసేయుగతి - సమ్యగుదీర్ణత నర్ఘ్యపాద్యసం

1. క. "ఆతడహంతి". చ. "డహఃపతి". 2. క. "శుభతా". 3. క. "ఘరము", 4. క. "దిగులుపడఁగ". చ. "బెగడు పడఁగ".

గతుల నభీష్ట సత్కృతులొగా ఫలసంచయ కందమూలసం
తతులు నొసంగఁగైకొని ముదంబున నమ్మునిసార్వభౌములన్. 11

చ. కనుఁగొని నన్ను మీర లధికంబుగ సత్కృతిసేయ నర్హమా
మునుల [1]సపర్య సేయుటయు - ముఖ్యము మా కటుగాన నిప్పుడీ
వనమున మీ కభీష్టమగు - వాంఛ యెఱుంగఁగఁ జెప్పుఁడీ తగన్
మన మలరంగఁ జేతు నను - మానము లే'దని యానతిచ్చినన్. 12

శా. ఆరాజన్యవరేణ్యుఁ గాంచు ముని లత్యంతప్రమోదంబునన్
శ్రీరమ్యాయతవక్షు నచ్యుతు విరించిప్రార్థితుండై నయా
[2]కారుణ్యామృతసాగరున్ వరుని శృంగారాన్వితున్ భక్తమం
దారున్ ధీ[3]రజనార్చితున్ హరి రమా - నాథుం బరంధామునిన్. 13

క. దర్శన మొనరించినను సు
దర్శనధరుఁ గాంచి నృపతి - తద్దయు [4]మధుర
స్పర్శ వచనరచనలను వి
మర్శగ నడుగుటయు నలరి - మౌని వరేణ్యుల్. 14

మ. అర లేకిచ్చట దేవతాలయకవాటానీకము ద్ద్వారగో
పురవీథీ ప్రఘణాభిమంటపచయంబుల్ భాసురాందోళికా
ద్యురు [5]యాన ప్రకరం బొనర్చి మఱి నిత్యోల్లాస మాసోత్సవో
త్కర సంవత్సర వైభవోల్లసిత కైం - కర్యంబు లీస్వామికిన్. 15

క. నడపింప [6]వలయు నరవర
తడయక భవదీయ పాలి - తంబగు భువికిన్
[7]దొడవగును రమావల్లభుఁ
డడరన్ గడు వేడ్కతోడ - నని వచియింపన్. 16

వ. ఇవ్విధంబునం బల్కిన యమ్మునిపుంగవుల వినయోక్తు లాదరంబున
నాలించి యప్పార్థివుం డి ట్లనియె. 17

శా. ఈదేవుండు మదీయసత్కులధనం - బీయిందిరాధాముఁడే
దేదీప్యంబగు నాంధ్రనాథుఁ డనఁగన్ - దివ్యస్వరూపజ్ఞులా

1. క. "సభాలిజే". 2. క. ణ్యామృతపూరితస్వరు". 3. క. "ధీరు జగజ్జితున్". 4. క. మధురో వచనములను 5. క. ఉరప్రాసప్రకర. 6. క. పధియు. 7. క. దొడర గల పుడమీవల్లభు.

భూదేవోత్తము లాలకించి విన సమ్మోదంబుతో భూవరుం
డాదిబ్రహ్మముఁ గాకుళాధిపుఁ బద ధ్యానప్రసంగంబులన్. 18

గీ. మ్రొక్కుచును మాటిమాటికి ముదముతోడ
నఖిలపరిచరయుతముగా నచట నిలిచి
యాంధ్రనాయకదాసుఁడననుచు నుడువ
నామహాహ్వయ మలరె నా స్వామి కవని. 19

వ. అది నిదానంబుగాఁ గాకుళాధిపశ్రీనాథున కాంధ్రనాథాభిధానంబు యథార్థం బయ్యె ననంతరంబు సత్యసంధుండై యమ్మహీపతి యధికృతప్రతిజ్ఞాన్వితుండై [1]శ్రీదేశికోక్తముగ దీక్ష వహించి నిలిచియు, నేర్పరులగు [2]శిల్పివరుల రావించియు, వలనగు కళావేదులం బిల్పించియు, క్రియాకుశలులగు పరిజనంబులం గూర్చియు [3]యుక్తప్రయత్నంబున సకల సామగ్రి సమకొల్పి [4]వారలచే గోపురద్వారకవాట తోరణరత్నకుడ్య సాలభంజికాస్తంభాభిరామ మంటపవ్రాత దేవతాగార ప్రాకార నిర్మాణంబు[5]లొనరింపుచు నానారమణీయమణిగణఖచిత కాంచన పరిష్కారంబులు గావింపుచు నెల్లెడలను భవనంబులఁ బరిమితస్థాపనంబులుగా [6]రచియింపంజేసియున్న సమయంబున. 20

క. జలదాగమమున నవనీ
స్థలమున వర్షములు గురియ సస్యము లలరెన్
కులగిరుల నుండి మెండుగ
సెలయేఱులు నిండి పాఱఁ జెలఁగెన్ వఱదల్. 21

చ. అలర మృగేంద్రరాశి హరి దర్వుఁడు సేరఁగ సహ్యజానదీ
జల మతిపంకయుక్తకలుషం బయినం గని భూతధాత్రిని
ర్మల సలిలంబు గల్గమికి రాజవరేణ్యుఁ డనూనకర్మ వి
హ్వలుఁ డగుచుండి మాధవు పదార్చన కెట్లని యూహసేయుచున్. 22

క. సలిలాశయ మొనరింపం
దలఁచియుఁ బూజార్హ మెట్లు తగు నిపు డనుచు

1. క. "దేశిక యుక్తమున". చ. ఇదిలేదు. 2. క. "ధీవరుల". 3. చ. "బహు".
4. క. "హితులచే". 5. క. "లొనరించు". 6. క. "రచియించియుండు".

న్నిలనరయ భక్తజన వ
త్సలుఁ డగు భగవంతుఁ డపుడు చయ్యనఁ బలికెన్. 23

క. స్మరియించినఁ గనుఁగొనినన్
దురితములు దొరంగు నరుఁని దుది బునరావృ
త్తిరహితపరమపదాశ్రియ
మిరవుగఁ గృపచే ననుగ్రహింతు హితవుగాన్. 24

క. చింతా కులాత్ముఁ డగు భూ
కాంతునిఁ గని ప్రియము నీకుఁ గావించెద నం
చెంతయుఁ బ్రసన్నుఁ డయిన య
నంతుఁడు హరి నిజ సుదర్శనముఁ గనుఁగొనుటన్. 25

వ. అవ్విష్ణుదేవు ననుజ్ఞంజేసి ప్రభాకర సంకాశ ప్రకాశంబై దైత్యచక్రనిబర్హణం బగు చక్రం బతివిక్రమంబున భూతలం బతిరయంబున భేదించి రసాతల గతం బగు గంగా ప్రవాహంబు మనోవేగంబునం గొని వచ్చి సరోవరం బొనరించి క్రమ్మఱ హరిభుజాదండంబు నాశ్రయించె నది కారణంబుగా నత్తీర్థరాజంబు చక్రతీర్థం బనఁ బరఁగె నంత. 26

మ. అది వీక్షించి సమస్తసంయమిచయం బా భూతలాధీశుఁడున్
మది సంతోషము విస్మయం బలర శుంభల్లీల సుస్నానశ
శ్వదనుష్ఠానగరిష్ఠతన్ హరి సమర్చాచర్య లేపార భా
స్వదనూనంబుగ భర్మ చక్రము రచింపం జేసి సద్భక్తిచేన్. 27

క. నిలిపియు భగవద్భక్తియు
గల వైష్ణవ సమితి నునిచి కైంకర్యంబుల్
సలుప సుదర్శన పూజా
కలనం బలవడ నొనర్చి కాకుళపతికిన్. 28

గీ. అమల మణి దండ ధవళ ధ్వజాతపత్ర
చారుతర చామరౌఘ వృత్తోరుపీఠి
కా ప్రశయ్యా మహాందోళి కానికాయ
ముకుర కాంచన భూషణములు నొసంగి. 29

1. క. "చెంతయు సుప్రసన్నులైయ". చ. "చెంతయు మృదువుగఁబల్కెయను."

చ. అగణిత విష్ణుభక్తులతి యాగచయోచిత వేదశాస్త్ర పా
రగులు జితేంద్రియుల్ బహు పురాణ పరాయణ చాతురీ విశే
ష గుణ గణోన్నతుల్ కమలసంభవ సన్నిభులైన విప్రులం
దగ నటు నిల్పి యంచితముదం బలర న్నగరం బొనర్చెఁగన్. 30

సీ. వకుళతమాల తిందుక బిల్వ సహకార
కామ్రాది తరు మహోద్యానములను
కలహంస సారస కల్హార విలసిత
ప్రాకట సలిల తటాకములను
సాల వితర్ది వజ్ర కవాట గోపుర
ద్వార ప్రఘాణ వితానములను
కనక మాణిక్య సంకలిత నానాధాన్య
పూరిత భాసురాగారములను
నలరె షష్ట్యుత్తర శతత్రయాలయముల
మహిత భాగవత శ్రేణి సహిత మగుచు
భూరితర దేవ మందిర సూరియుతము
నిగమశరణము కాకుళ నగరవరము. 31

సీ. శృంగార తర దివ్య మంగళ పాఠక
స్తుతి గాన చణ నిత్య సూరి జనులు
తిరుమణి తిరుచూర్ణ తిలకోజ్జ్వలానన
శంఖచక్రాంకితాజాను భుజులు
ధనురాది వివిధ సాధన తనుత్రాణులు
రాజీవ నయనాభిరామ ఘనులు
కమల కటాక్ష వీక్షణ కళావంతులు
నభినవ [1]కనక పీతాంబరులును
గలిగి భోగార్హ గరిమ ప్రకాశమాన
మగుచు మణిహేమ మంటపాభ్యంతరాళి

1. క. “కనక విత్తాండములు ”.

GOVERNMENT ORIENTAL MSS ... 20 OCT 1943 TRIPLICANE P.O., MADRAS

కముల నరలోక వైకుంఠకలన నలరి
కాకుళాఖ్యాత పురము ప్రఖ్యాత మయ్యె. 32

ఉ. చందన హేమదుగ్ధకరసాల తమాల కపిత్థ తింత్రిణీ
తిందుక సింధువార వటతిల్వ పలాశ మధూక నింబ మా
కంద కదంబ జంబు సురకాంచన పర్కటితుంబురాసన
స్యందన శాల్మలీ ప్రభృతిసాలవిశాల వనాళి రమ్యమై. 33

వ. అమరి మఱియు నమరాలయంబు తెఱంగున శక్రపాదపదేవవల్లభ వైభవంబును, సవన భవనంబు కరణి[1]యజ్ఞాంగాగ్ని శిఖా సముజ్జ్వలనంబును, యమనగరంబుభంగిఁ గాలస్కంధవార కాసార కమనీయంబును, నైరృతి నిలయంబునుం బోలె భూతావాస పలాశ భాసురంబును, ప్రచేత సుసదనంబు పగిది వరుణ శోభాంజన రంజనీయంబును, గంధవహు మందిరంబులాగున శ్వసనవాతపోత కలితంబును, అలకాపురంబుకైవడిఁ గుబేరవర కుందసుందరంబును, కైలాసంబుసొబగున నీశ్వరశివాసమన్వితంబును, యోగీంద్ర నివాసంబువడువునఁ బిప్పల శాండిల్య గాలవ కౌశిక తాపస విలసితంబును, భోగవతీ పుటభేదనంబువిధంబున నాగరంగసుషిరాయుతంబును, పర్జన్యభవనంబుమాడ్కి ఘనఘనసారఘుమఘుమాయమానంబును, లాస్యాగారంబు సొంపున గణికావిలాసినీనటతాళవితతంబును, సత్యలోకంబుచందంబున నజామోద బ్రాహ్మీవిరాజమానంబును, వైకుంఠంబు రీతి విష్వక్సేనాచ్యుత మోక్ష వైలక్షణ్యంబును నగు నారామంబు సకల జననయనాభిరామం బగుటయు. 34

ఉ. నాకులు మెచ్చఁగాకుళపునారికెళంబులు నాకుఁదోఁటలుఁ
బోఁకల మానులుఁ వకుళపుష్ప మహీరుహ గోస్తనీలతా
స్తోక సుమాలతీ ప్రతతితోసరిరాక సురాలయంబులో
బ్రాఁకులు [2]తెల్లఁబోయినవిమానక మున్నవదాత రీతులఁ. 35

ఉ. చారు వసంత మాసదివసంబులు కాకుళ పట్టణోపకాం
తార నితాంతపల్లవితానసుమాతత భూజముల్ కలం

1. క. యన్నంగాఁగ వైసభాస ముజ్జ్వల. 2. క. బ్రాఁకులు తెల్లఁగ నాయెనవి.

కారి గుడారుచీర లొఁగి క్రమ్మి సురల్ హరి కంపినట్టి పెక్
వారణ తార్క్ష్య సింహహయ వాహములు న్వలె నుల్లసిల్లెడిన్. 36

గీ. నూతన లతాంతకిసలయా నోకహములు
మదన శరసంచయ విమాన మృదుతరాను
సరణిఁ బురుషోత్తమునకు వసంతుఁ డంత
నపచితీయోగ మొనరించె ననఁగఁ బరఁగె. 37

గీ. అలరు నలరులతో శారదాగమాళి
కేతనోద్ద్యోత మయ్యు నికేతనోప
నిష్కుటంబుల ఘనసార నివహపూరి
తాలినిర్హారి [1]గరిమ నహర్నిశంబు. 38

గీ. అవసరములందు నుచితోపహారములుగఁ
బరువు దప్పకయుండ సుపర్వభూరు
హముల సుర లంపి రన నొప్పు నక్షయముగఁ
బురవనంబుల సత్ఫల భరిత తరులు. 39

సీ. సురదీర్ఘికాంతర పరివాహ తరళిత
సుషమా విశేషా నిమిషు లనంగ
నుత్సవ సమయస ముల్లాస సలిలావ
గాహభాగవత యుగ్మంబు ననఁగ
మానస కాసార మహనీయ సంచార
రాజమరాళాభి రామ మనఁగ
వీచికాజాల శీతాచలసానులఁ
గ్రీడించు కిన్నరా కీర్ణ మనఁగ
మునిఁగి తోఁగుచు సల్లాపమునఁ జెలంగి
యోల లాడంగ నొప్పు విశాలమీన
చక్రవాక లసత్క్రౌంచ చకిత విపుల
సారస విహారి సహ్యజా చక్రవారి. 40

1. క. గరిమెన.

సీ. కలకంఠ కాకలీ కల కలధ్వని నిష్కు
టముల నిదాఘ కాలమున నమరు
నీరదవేళ మయూరముల్ చెలరేఁగి
పింఛముల్ విప్పి కుప్పించి యాడు
శరదాగమోదార సమయంబులను శుక
శారికా వ్యాహార పూర మొప్పు
మిహికావసరమునఁ దుహినాంశు బింబాస్య
లుపగూహన ర[1]వాతి విపుల మహిత
మగుచు శశిరర్తుశోభిత మై మహీరు
హములు మఱియును సరసీరుహములు ధాన్య
సస్యములు గోమనుష్యాది జంతు లలరు
సౌఖ్యతరముగఁ గాకుళ స్వామిభూమి. 41

క. నిరతము తిరువారాధన
జరుగ [2]నమృతపడిక్కిఁ దదవసరగాంగేయాం
బరముల కయ్యాంధ్రాధిప
మురహరున కొసంగె నూళ్లు మున్నూటఱువై. 42

చ. మరి పరిచర్య సేయఁ దగు మానవకోటిని దాసదాసికా
పరిజనముల్ సుగానచణ పాఠకవర్గము కాహళానకా
భిరుచిరభద్రవాద్యములు పేంద్రిన కర్పణసేసె సత్యసం
గరుఁ డగు రాజవర్యుఁ డధికప్రథితం బగు కీర్తిమంతుఁడై. 43

ఉ. తత్తర మింత లేక విదితంబుగ తద్ధిమితత్త తత్తతా
తత్త యటంచుఁ దాళగతిఁ దప్పక నాట్యము సల్పు నట్లుగాఁ
జిత్తజుబాణపంక్తు లనఁ జెన్నగు బిత్తరినాగవాసముల్
మొత్తముగాఁగ నిల్పెను నమోఘమనోరథుఁడై నయంబునన్. 44

క. పంచమహావాద్యంబులఁ
బ్రాంచత్కల్యాణవైభవం బొనరించెన్

1. క. చ. ధవాధివిపుల. 2. క. చ. జరుగను మరి పడితరావసర.

కాంచీపురి కేన యనఁగ ను
దంచద్గతి చైత్రశుద్ధ దశమి మొదలుగాన్. 45

ఉ. పౌర్ణిమ దాఁక నుత్సవము పంచమహానినదంబు లంబరో
దీర్ణ దిగంతరంబులఁ బ్రతిధ్వను లీన [1]దిశాధి నాథులా
కర్ణము నాలకించి విని కాంతలతోడ విహాయసంబునన్
భోర్న నుతించి రాసుమతి పుణ్య మగణ్య మటంచు మించగన్. 46

క. మరునాఁ డరుణోదయమున
సరసిజనయనుండు చక్రి చక్రాఖ్యసరో
వరమునకు నరిగి పరిజన
పరివారముతోన డిగ్గి భాసురలీలన్. 47

క. నీరాట మవధరించెన్
క్షీరాంబుధిఁ బవ్వళించు సిరిపెనిమిటి గం
భీరజలాశయమునఁ దన
నారాయణుఁ డనెడుమాట నాయము గాఁగన్. 48

చ. అవభృథమైన పిమ్మట విహాయస కేతువు గాను దక్షిణన్
సవినయభంగి విప్రుల కొసంగి మనోహర హారయోగ్య వ
స్తువు లుపహారముల్ వివిధ సూక్తవచః ప్రణుతుల్ సెలంగఁ గే
శవునకు నారగింపులు విశాలముగా రచియింపఁ జేసియున్. 49

వ. ఇట్లు సకలవిధ కైంకర్యంబు లలవడునట్లుగాఁ బురంబునం గాపురంబులుగా సమర్పించి ప్రతిజ్ఞ సాంగం బగుటయు మహాత్ములగు తాపసోత్తములచే ననుజ్ఞాతుఁడై యా మండలేశ్వరుండు శ్రీ వల్లభున కతిభక్తి వినతు లొనరించి తదీయానుజ్ఞలు గైకొని భేరీకాహళాద్యపరిమితవాద్యవిశేషనినాదమేదురంబుగా మోదంబునం జతురంగసేనాసమేతుండై పూర్వప్రకార వైభవంబుతోఁ దన విశాలనగరంబునకుఁ జనియె నంత నక్కడ.

క. ఈ విధమున ద్రుహిణాది సు
[2]రావళియును సుమతివంశ జావనిపాలుర్

1. క. చ. దిశాధినాయకుల్ కర్ణములాలకించి. 2. క. రాధాముని. చ. సురావళిమున్ని.

పావనకృష్ణాతటమునఁ
గావించు సపర్య లెల్లఁ గైకొని మఱియున్. 51

క. శ్రీయుక్తిఁ దనరి హరి సా
ఖ్యాయత్తుం డగుచు నుండ నబ్జజభవుఁ డా
తోయరుహాక్షుని సన్నిధి
నీయాగక్రమము విని నిరీక్షాపేక్షన్. 52

క. వచ్చి కనుంగొని క్రిమ్మఱఁ
జెచ్చెరఁ దద్దేవభవన సీమకుఁ జనియెన్
విచ్చలవిడిఁ దద్భక్తి స
ముచ్చయమునఁ జొక్కి దేవ మునివరుఁ డంతన్. 53

వ. మఱియు నంత వేదాంతమయస్వాంతుం డయిన పారాశర్యుండు తొల్లి గంగామధ్యంబున నుండియు. 54

చ. అనిశము వేదశాస్త్రనిచయంబులకన్నఁ బరంబు లేదు త
ద్ఘనతర కేశవాహ్వయుని కంటెను దైవము లేదు సత్య మం
చనఘుఁ డుదారవైఖరిని హస్తము సాచి వచించె మేదినిన్
దనరఁగ సర్వలోకహిత తత్పరబుద్ధిని విశ్రుతంబుగన్. 55

క. మేదినిలోపల సజ్జన
వేదితమై వేదమార్గ విభవములందున్
జోదితమై చెలువొందును
వైదికకర్మంబులం దవశ్యము విధియై. 56

ఉ. ఆచమనంబు సేయుటకు నర్హము కేశవనామ మూర్ధ్వపుం
డ్రోచిత మంత్రరాజ మగు నొయ్యన నమ్మహనీయతత్త్వ మా
లోచన సేయఁగాఁ దరమె లోకచయాదిమసృష్టికారణం
బై చనునట్టి కేశవు మహామహిమంబు నుతింప శక్యమే. 57

ఉ. ఎవ్వఁడు భక్తినైనను యథేచ్ఛను నైన రమేశుఁ గేశవున్
నవ్వుచు నైనఁ బేరుకొనినన్ దురితౌఘము నాశమై చనున్

జివ్వనఁ గాలకింకరులు చేరఁగలే రవసానవేళయం
దవ్వనజాయతాక్షుని రయంబున నెమ్మది సంస్మరించినన్. 58

గీ. చెలఁగి ముదమునఁ గాకుళక్షేత్రయాత్ర
చేయుటకు నెంచి లేచి సుచిత్తు లగుచుఁ
దలఁచునరులకు లభియించుఁ [1]దత్ఫలంబు
సికిన యాచక్రి తీర్థాభిషేకు లగుచు 59

క. కేశవు సేవించినఁ గీ
నాశనివేశంబు గనరు నరు లతిదురితా
వేశిత చరిష్ణులై స
ర్వాశనభుకుటలగు ఘనదురాత్మకు లైనన్. 60

వ. వెండియుఁ దత్క్షేత్రంబునందు. 61

క. తులసీకానన మిడిత
ద్దళదామము లెవరు భక్తితత్పరమతులై
యలరి సమర్పణచేసిన
నెలమిం గైవల్యకాంతహిత వగుచుండున్. 62

గీ. భువి దురాచార సర్వాన్నభు కకృతఘ్న
పతితపాషండనాస్తికవ్రాత్యు లయిన
నాంధ్రనాయకు దర్శింప ననుదినంబు
పరమగతిఁ జెందుదురు సుప్రభావు లగుచు. 63

క. ఫలదళకుసుమ సముద్గమ
విలసిత నానావనీజవిహితం బై పెం
పలరు వసంతోత్సవమున
వలనుగ మధుమాసపూర్వపక్షమునందున్. 64

ఉ. ఏనరులైన శౌరిఁ బరమేశ్వరుఁ గేశవు శార్ఙ్గహస్తునిన్
వైనముతో నుతించుచు దివాకరమండలమధ్యవర్తి గా
ధ్యానముచేయువారు దురితంబులఁ బాసి విమానయానులై
భానుసమీపమందున సుపర్వులుమెచ్చ వసింతు రిమ్ముగన్. 65

1. చ. తత్ఫలంబవవిని.

చ. అమరగణాగ్రగణ్యు నఖిలాత్మకుఁ జైత్రవళక్షపూర్ణిమా
సమయమునందు నెవ్వరు నిశాకరబింబముఁ గాఁ దలంచినన్
విమలయశంబునం బరగి వేల్పులు సన్నుతిసేయ నెమ్మదిన్
హిమకరలోకమందున యథేచ్ఛగతిన్ విహరింతు రెప్పుడున్. 66

క. తురగారోహుం డగునా
హరి కాకుళభర్త నెవ్వరైన నిరీక్షా
పరు లయి సేవించిన వా
రరుదుగ గంధర్వలోకమందుదు రెలమిన్. 67

గీ. కరివరారూఢుఁడైన శ్రీకాకుళేశుఁ
గాంచుమానవు లఖిలసత్క్రతువిశేష
ఫలచయసుగమ్య దేవేంద్రపదనివాసు
లగుదు రమరగణాన్వితు లగుచు నెపుడు. 68

మ. నరు లెవ్వారలు కాకుళేశ్వరు రమానాథున్ హృషీకేశునిన్
వరకంఠీరవయానుఁడైనతఱి సద్భక్తిం బ్రసేవించువా
రుతు కైలాసనివాసమందు శివసాయుజ్యంబునుం జెందియుం
దురు లక్ష్మీవరుసత్కృపామహిమ నిర్ధూతాఘసందోహులై. 69

శా. ఆశాభర్త లుదీర్ణసంస్తుతులు సేయ న్మేరుసంకాశ మా
కీశేశోజ్జ్వలయానుఁడౌ తఱి హృషీకేశున్ హరిం గాకుళా
ధీశుం గాంచినవార లాసనకయోగీంద్రాది లోకంబునం
దాశోభాన్వితులై వసింతురు సదాహ్లాదప్రశంసాత్ములై. 70

మ. రభసోద్రేకమరాళయానగతుఁడై రాజిల్లు శ్రీకాకుళ
ప్రభు లక్ష్మీలలనామనోహరు సుపర్వత్రాణు సేవించినన్
శుభమై సంయమిపూజితంబయి సుర[1]స్తుత్యంబు నై సర్వదు
ర్లభమై యొప్పెడు సత్యలోక మవలీలం గాంతు రారూఢిగన్. 71

క. ఆతతగంధవహాశన
నేతపయి న్నిలుచు నాంధ్రనీరజనేత్రున్

1 క. చ. స్తూయంబునై.

చేతనులు గనిన నిలుతురు
శ్వేతద్వీపాది పుణ్యసీమలయందున్. 72

చ. అతులిత తార్క్ష్యవాహనము నందునఁ గాకుళభర్త సుందరో
న్నతముగ నేగుదేర సదనంబులు వెల్వడి యెల్ల మానవుల్
నతినుతు లాచరించి యదసనం బగునట్టి తదుత్సవంబునన్
కుతుకమతిం గనుంగొని వైకుంఠమునందు వసింతు రెప్పుడున్. 73

చ. అనువుగఁ బూర్ణిమాహిమకరాభ్యుదయంబు తెలుంగు [1]నన్ రథం
బున హరి కాకుళేశ్వరుఁడు పొల్చినఁ గన్గొను వార లీ యిహం
బున నతిసౌఖ్యసంపదలఁ బొంది శరీరవిముక్తులైన సం
తసముగ శాశ్వతంబగు పదంబున నిల్చెద రూర్జితంబుగన్. 74

వ. మఱియును. 75

చ. వసుమతిఁ జైత్రమాస సితపక్షమునన్ విధితార నైనన్
వెస మృగశీర్షయం దయిన విష్ణువసంత మహోత్సవంబు పెం
పెసఁగఁగఁ బూర్ణిమాంతముగ నెవ్వఁ డొనర్చుఁ దదానుకూల్యసం
తసమున నెవ్వరైనను యథావిధి సంస్తుతి సేయువారలున్. 76

గీ. సకల భోగానుభవములు త్సవమెలర్ప
నలరి దేహావసానంబు నందుఁ బరమ
పదముఁ జెందుదు రఘములఁ బాసి నిత్య
ముక్తిసంగతి నత్యంత ముదితు లగుచు. 77

వ. వెండియు నిహలోకంబున వాంఛితార్థప్రదంబగు శ్రీకాకుళక్షేత్రంబు నందు.

ఉ. భారత వర్ష జన్య జన వర్గము లాతతభక్తియుక్తి చె
న్నార వసంతమాససమయంబునఁ జేయు మహోత్సవంబునన్
ధీరతతో దివి న్నిలిచి దేవ సమూహములన్ మహాత్ములన్
వారక కాంచి మ్రొక్కుఁదు రవశ్యముగా ననిమేషవైఖరిన్. 79

క. అభిలాష మలర సేవా
విభవంబునఁ గాకుళేశు విధివంద్య రమా

1. క. "సెత్రదం". చ. "వ్రసదం".

విభుఁ బరిచర్య లొనర్చెడి
శుభజనములఁ గాంచి పొగడి సొగియుదు రమరుల్. 80

వ. సనాతనంబై ముక్తిబీజంబైన శ్రీకాకుళక్షేత్రంబున హరి కర్పణంబుగా దీ
పారోపాది కైంకర్య ధుర్యులై భజియించు మనుజవర్గంబు. 81

క. ఎయ్యవి కోరి భజించిన
నయ్యయ్యవి యొసఁగుచుండు నభిమత మలరన్
చయ్యనఁ గాకుళవల్లభుఁ
డయ్యెడఁ బరమానురాగుఁడై యెప్పుడిలన్. 82

క. అనుపమ విద్యా కన్యా
ధనసుత కాముకులు నెలమిఁ దత్తత్ఫలముల్
కనుదురు సురలోకామృత
మనువుగ వాంఛించు వారి కవియె లభించున్. 83

గీ. తడయ కిల నాదిదేవునిఁ దపసు లెలమిఁ
గోరి-దైవారఁ గాంక్షింపఁ గువలయమున
మంత్రసిద్ధియు నలవడు మహితముగను
గాకుళేశప్రసాదంబు కతన నెపుడు. 84

గీ. సరస మగు కాకుళేశు ప్రసాద మహిమ
మలవియె నుతింప నవని నన్నలువ కైన
నట్టి కేశవదేవు సమర్పితాన్న
మఖిలపావన మతి దురితాపహరము. 85

ఉ. దేవతలైనఁ గోరుదు రుదీర్ణ పవిత్ర మహాప్రసాదమున్
భావను లౌదు రీ నరులు భక్షణ చేసిన యంత బ్రహ్మహ
త్యావిల గోఘ్నకాంచనహరాసవపాన మృషావివాద దో
షావలి నైనఁ బాసి వినయంబునఁ గేశవపాదభక్తులై. 86

క. ఇందుల కొక యితిహాసము
పొందుగఁ దెల్పెను వినుఁడు బుధవరు లిపుడా

చందము మున్ను బరాశరు
నందను సన్నిధిని వింటి నయముగ నెలమిన్. 87

వ. అది యెట్లంటేని. 88

సోమశర్మ కథ.

ఉ. మున్ను కళింగ దేశమున నొక్కపుఁ బక్కణమందు నొక్కచో
నున్నత మందిరం బలరనుండెఁ గుటుంబినితోడ ధైర్య సం
పన్నుఁడు యజ్ఞశర్మ యను పాఱుఁ డుదంచితశోభనాంగి వి
ద్వన్నుతభాగ్య యాతని నితంబిని కాంతిమతీ సమాహ్వయై. 89

వ. ఉన్నంత నవ్విప్రకాంతారత్నం బొక్కనాఁడు, రజస్వలానంతరంబునం బుణ్యాసరిజ్జలంబులఁ జలకం బాడి శుచియై తన విభు ననురాగాతిశయంబున మనంబున ధ్యానింపుచుం జనుదేర మార్గమధ్యంబున నొక్క శాకునికుం డెదురైనం గనుంగొని నిజనికేతనంబున కేతెంచి యహంబునం గృహంబునం గల ప్రయోజనంబు లొనరించి యనంతరంబ యా శర్వరీ సమయంబున శయనతలంబున మదనకదన విశారదుం డయినపతిం గవయునెడ. 90

సుగంధి. బొంగరాల రంగుమీఱు బోటి చన్నుదోయి సా
రంగనాభిచే భుజాంత రం బలంకరింపఁగా
ముంగురుల్ దొలంగఁ జేసి మోము మోముఁ జేర్చి యు
త్సంగపాళిపై రతి ప్రసంగ సౌఖ్య సంగతిన్. 91

క. తనరిన దైవ వశంబున
మనమున మును గన్న శబర మనుజుఁడు తోఁపన్
వనజాయ తాక్షి కొయ్యన
సునయంబున గర్భ మయ్యె సుతుఁ డుదయించెన్. 92

వ. ఇట్లు జనియించిన డింభకున కుత్సాహాన్వితంబుగా జనకుం డగు యజ్ఞశర్మ జాతకర్మాది సంస్కారంబు లొనర్చిన సోమశర్మ యను పేరం బరగి పరుషభావంబునం బెరిగిన నుపనీతకాలం బగుటయు. 93

క. ఉపనీతం బొనరించియుఁ
గృప నధ్యయనంబు శాస్త్రసంస్కృతిఁ జదివింపన్

GOVERNMENT ORIENTAL MSS. LIBRARY
20 OCT 1943
TRIPLICANE P.O. MADRAS

జపలతను బరిహరింపుచు
విపరీతగతిన్ జెలంగె విప్రాత్మజుఁడున్. 94

వ. అంత నుద్వాహానంతరంబ శిక్షాకాలం బతిక్రమింప యౌవనగర్వంబునం గలుషేంద్రియుండై పితృవిరోధంబుగా నటించుచుం దలిదండ్రుల నిరంతర విషాదాకులచిత్తులం జేయుచు మాతృస్మృతివిశేషంబునం దగని సహవాసగుణంబుచేత. 95

ఉ. వైదికకర్మముల్ విడిచి వారక కార్ముకపాణియై నిషా
దాదినికృష్టసంగతి నిరంతరముల్ గహనాంతరంబులన్
మోది మృగావళిన్ శరసమూహముచే వధియించుచున్ వృధా
మోదితసోమశర్మ కడు [1]మూర్ఖమునన్ జనుదెంచు నింటికిన్ 96

వ. ఇట్లనుదిన క్రూరకర్మారంభ సంభ్రమాభిరతుండయిన యాద్విజాధముం డఖిల బంధుజన పరిత్యక్తుండై రాజ్యంబు విడిచి దూర విదేశ గతుండై వ్యాధనిషేవితం బగు వనంబునకుం జని సంతుష్టుండై యుండి జీవాంతక వృత్తిన్ జరియించుచు భూతలంబునం గల దుర్బుద్ధులం గూడి కఠిన భావంబున నిర్దయుఁడై పురగ్రామాదులపయిం దాడివెడలి బహు ధనంబు లపహరించుచు. 97

చ. పథికుల విప్రవైశ్యజన వర్గముఁ, దక్కినయట్టి జాతులన్
వధ యొనరించి వస్తువు లవశ్యముగాఁ గొని దుర్మదాంధుఁడై
యధికధనంబు గూర్చి నిఖిలాన్వయజన్య శరీరులందు దృ
[2] క్పథమునఁ గాంతిరూపయుత కాంతలఁ గాంచి రతాభిలాషియై. 98

క. తత్తద్బంధువు లందఱ
నత్తఱి వధియించి మన్మథాతురమతియై
యత్తరుణీ జన తరళో
న్మత్తక్రియ మద్యపాన మాంస జిఘత్సన్. 99

---

1. మూర్ఖతతో అని సవరింపవచ్చునుగాని కవి "మౌర్ఖ్యము" అను నర్థమున మూర్ఖము అని యుపయోగించె నని తోఁచెడిని. 2. ఇందు వర్గ ప్రాసముపయుక్తము. క. "దుష్కృతమున కాంతిరూపయుత కాంతల".

వ. తనరి నిరంతరశిశ్నోదరపరాయణుండయి సోమశర్మయుం బుత్త్రపౌత్త్రాభి
వృద్ధి నొంది గహనాంతరంబున దారుణపాపకర్మాభిరతిం జరియింపఁ
గొంత కాలంబు చనిన పిమ్మట నొక్కనాఁడు దైవవశంబున. 100

చ. వెరవక కాకుళేశ్వరని । వేదిత సర్వమహాప్రసాదముల్
పరువడిఁ గొంచు నాగహన । పద్ధతి నుద్ధతి నేగుపాంథులన్
గర మరుదారఁ గాంచి కుతు । కంబున నాత్మబలంబు లోప మం
చురవడిఁ దోడితేర వగ । నొక్క నిషాదునిఁ గాంచి యుగ్రతన్. 101

వ. పరుసయు సమీపగతం బయ్యె మదీయులగు నాయుధపాణుల నందఱ
సత్వరంబుగాఁ దోతెమ్ము నీవు వచ్చునందాఁక హితవగు సాధువాదంబుల
నిలిపెద నానావస్త్రాలంకార శోభిత లయి సర్వాంగరంగలగు నంగనాజనం
బులుం గల రని వానిం దనశబరాలయంబున కనిపి క్రూరాత్ముండైన యా
బ్రహ్మబంధుండు క్షుత్పిపాసాతుర పరిశ్రాంతుండునుం బోలె మార్గమధ్యం
బున నుండి చేరువకుం జనుదెంచినపథికవర్గంబునుం బొడగని వ్యాకులి
తేంద్రియుండై వృక్షమూలంబున లేచి వారలకు మ్రొక్కు లిడుచు
నిట్లనియె. 102

ఉ. ఎచ్చటనుండి రాక యిపు । డెవ్వరు మీరు మహాత్ములార మీ
రచ్చపుఁబుణ్యశీలురు ద । యాపరు లార్యులు సత్తపోధనుల్
వచ్చుట నాదుభాగ్య మన । వచ్చుఁ గదా భవదీయ దర్శనం
బిచ్చుట గల్గె నా కిఁక న । భీష్టఫలంబు లభించు నర్మిలిన్. 103

మ. అనుచున్ క్షుత్పరిపీడితాతురపిపా । సాయత్తుఁడై దీన వృ
త్తిని మాటాడక ప్రాణముల్ వదలు రీ । తిం గొంతసేపూర కుం
డి నితాంతాధ్వర మాత్మరక్షణకు సా । టిం గాఁ దటంచున్ మహా
మును లెల్లన్ వచియింతు రంచుఁ బలుకన్ । మోదంబుతోఁ దైర్థికుల్. 104

చ. కనుఁగొని సోమశర్మయెడ । గారవ మూర దయావిధేయులై
యనుపమ కాకుళేశ్వర స । మర్పిత సాద మొసంగి తీర్థ మి

చ్చిన భుజియించి త్రావుచును । జెచ్చెర నీపరమాన్న మేడదో
ఘనరుచిమంత మంచు నడు । గన్ వినివారలు వానితోడుతన్. 105

ఉ. ఓరి నిషాద, సర్వజన । యోగ్యముఁ బాపహరంబుఁ బావనం
బీరుచిరాన్నపాన మఖి । లేశ్వరకాకుళనేత కర్పితం
బై రసవంతమై తనరు । నట్టిది నీదగుభాగ్యరాశి చే
న్నారఁగ నిప్పు డబ్బెను గృ । తార్థుఁడ వైతి వటంచుఁ బల్కినన్. 106

క. ఆసోమశర్మ గడువి
శ్వాసంబున వారిఁ జూచి । పావనహరిసం
వాస మగు కాకుళం బిట
కేసరణిగ నుండు నాకు । నెఱిఁగింపుఁ డనన్. 107

గీ. సాగరాంబరయందుఁ గృష్ణా తటమున
సరసిజ విలోచనుఁడు శంఖ । చక్రధరుఁడు
క్లేశహరణుఁడు నై హృషీ । కేశుఁ డుండు
ననిన విని విస్మయం బంది । వినయ మొనర. 108

వ. రాజసతామసగుణవిసర్జితుం డయి యాసోమశర్మ వారలతో నిట్లనియె.

చ. అరయఁగ బ్రహ్మఘాతకుఁడ । నాసవపానరతుండ గోఘ్నుఁడన్
పరవనితానురక్తుఁడను । బాలసుఁడన్ శబరత్వరీతిగా
జరుపుచు నుండుఁ గాలము ని । షాదుల సంగతిచే సమస్తని
ష్ఠురతర కర్మముల్ చెలఁగి । శూరత చేయుదు నానుపూర్విగన్. 110

క. ఇవ్విధమునఁ బథికావళి
కవ్విధ మంతయును దెల్పి । యనిరెన్ మీ చే
బువ్వయు నిట భుజియించుట
చివ్వన మత్పూర్వ [1] కృత్య । శేషముగాదే. 111

వ. అని మఱియును. 112

1. క. కృధ్వి.

మ. తనదోషంబులు మాటికిం దలఁచి శుద్ధజ్ఞాన సుస్నాతుఁ డ
య్యు నయో నీచవిచార వర్తనుఁడ సర్వోత్కర్ష దుష్కర్ముఁడన్
ఘనవిజ్ఞానద మస్మదీయ దురితఘ్నుం బుత్తమక్షేత్ర మా
యనవద్యాత్మకుఁ గాకుళేశ్వరుని నత్యంతప్రమోదంబునన్. 113

క. కనుఁగొన వేడుక యయ్యెడుఁ
జనియెద నిదె పథికులార చయ్యన ననుచున్
వినయంబున వారలచే
ననుమతుఁడై కదలి నిజగృహంబున కేలమిన్. 114

క. ఏగి పదంపడి సుగుణో
ద్యోగతఁ దనవారిఁ బిలిచి యురుదుష్కృతిచే
నీగతి నాగతి యెల్ల దు
రాగతముగ జరుగుచుండె నని వారలతోన్. 115

వ. ఏను మున్ను విప్రాన్వయసంజాతుండం గాని నిషాదకులోద్భవుండఁ గాను
అయినను నతిదారుణంబగు పాపకర్మాభిరతిం జేసి రౌరవాది నరకంబుల
వలన నతిదరంబగు బాధల కనుగుణం బగుచున్నయది. మదీయంబగు
కలుషం బేగతి నపహృతంబగు. పరమధార్మికులగు తలిదండ్రులం బరి
త్యజించి, పుత్రవతియగు కులాంగన నెడఁబాసి వేదంబులు విడిచి వైదికా
కాచారంబులు విసర్జించి గురువుల యాజ్ఞోల్లంఘనంబు చేసి సర్వంబును
బరిహరించి నిషిద్ధ క్రూరకర్మంబులు మనఃపూర్వకంబుగా ననేకంబు లొన
రించితి. ఇవి యన్నియు నిరయసరణి కిరవు లని నామనంబున నత్యంత
సాధ్వసోద్రేకం బగుచు నుండుం గావున నిందుల కొకయుపాయంబు
గలదు. నరుల కఖిలకిల్బిషఘ్నంబై పరమపవిత్రంబగునట్టి శ్రీకాకుళ
క్షేత్రం బను పుణ్యక్షేత్రంబు గల దని వింటి. తైర్థికజనావలివలన నద్దేవుని
ప్రసాదంబుగొని భుజియించుటం జేసి యిట్టి జ్ఞానవైరాగ్యంబు లుత్ప
న్నంబయ్యె నిఁక తనుబంధసంబంధంబులు విడిచి యందుల కరిగి యథా
సుఖంబుగా నిల్వుష్ఠం గలవాఁడ నని వారలతో నిశ్చయించి, యా సోమశర్మ

యభిమత ద్రవ్యంబులు గైకొని సత్వరంబుగా నుత్తమంబగు కాకుళ
క్షేత్రంబునం జేరె. అందు సమస్తదోషహరంబై లోకపవిత్రంబగునట్టి కృష్ణా
సరిజ్జలంబులం గ్రుంకి చక్రాహ్వయ సరోవర తీర్థంబులందోఁగుచు ననంత
రంబ హృషీకేశుఁడయిన కేశవదేవునిం దర్శించి సేవించి పావనం బగు
తత్ప్రసాదఖాదనం బొనరించి యత్యంతభక్తియుక్తుండయి ద్విజవర విశ్వా
సంబుగలిగి జితేంద్రియత్వంబునం గ్రోధమాత్సర్యంబులు లేక నిరం
తరపరిచర్యాపరతంత్రుఁ డగుచు సకలోత్సవములు సేవింపుచుఁ బరిశుద్ధ మన
స్కుండై కొన్నివర్షంబు లుత్కర్షంబుగా నిలిచి, పదంపడి దేహావసాన
సమయంబున, నింద్రాదుల కందరాని లోకోత్తరం బన నొప్పుచు నిరంతర
సంపత్కరంబగునట్టి శ్రీ విష్ణుసాయుజ్యముం బ్రాపించె నివ్విధంబున. 116

క. కావునఁ గాకుళవల్లభు
సేవాపరతంత్రవృత్తిఁ జెందినవారల్
పావను లగుచును సదమల
భావంబునఁ బరమ పదముఁ బ్రాపింతు రొగిన్. 117

మ. వ్రతయాగాది సమస్త సత్క్రియల నల్ప ప్రౌఢిఁ గావింప శా
శ్వత వైకుంఠ నివాస మబ్బునె రమాభర్తన్ పరంధాము సం
తతకల్యాణ గుణాను కీర్తనలచేతం గాక, నింద్రాది దే
వత లెల్లన్ [1]భజియించికారె విబుధైశ్వర్య ప్రభావాన్వితుల్. 118

ఉ. మానుగ విష్ణుదేవుని సమస్త జగత్ప్రభు వేదవేద్యు సన్
మౌని మనోనివాసు హరి తామరసాక్షుఁ జతుర్భుజున్ గుణాం
భోనిధి శంఖ చక్ర ధరుఁ బుణ్యచరిత్ర కథానులాపముల్
జానుగఁ బద్మజాది సురజాలములైన నుతింప శక్యమే. 119

చ. అతులదురాత్ముఁడైన వినయంబున సంస్మరియించెనేని నా
తతపునరుద్భవాది రహితంబగు నిత్యవిభూతిఁ జేర్చు శా
శ్వత నతవత్సలుండు పరవాసవిభుండు సనాతనుండు సూ
నృతనుతసూరిదివ్య మహనీయుఁడు కాకుళభర్త మేదినిన్. 120

1. క. "భజియించి కాదె" చ. "భజియించి కాదె ద్విజుడైశ్వర్య"

సీ. అట్టి సరోజాక్షుఁ డాద్యంతశూన్యుండు
 దరచక్ర కమల గదాధరుండు
దర్పకకోటి సుందర భాసురాంగుండు
 శ్రీరమాదయితుండు శేషశయనుఁ
డబ్జజ ప్రార్థితుం డగుచును కాకుళా
 ధ్యక్షుఁడై కరుణా కటాక్షుఁ డగును
నిలిచినయది మొదల్ నిత్యోత్సవచయంబు
 సత్పుణ్యనిరతు లా సర్వజనులుఁ

గౌరి సేవింప సహ్యజా కూలమునను
నభిమతార్థము లిచ్చుచు ననుదినంబు
మహితమగు భద్రకోటి విమానమందు
సంతతోత్సవ మలర వత్సలత దనర. 121

క. ఉన్నట్టి కాకుళేశ్వర
సన్నుత మాహాత్మ్య మిపుడు సంగ్రహముగ నేఁ
డిన్నగఁ దెలిపితి నలవియె
వెన్నుని మాహాత్మ్య మెల్ల వివరింపంగన్. 122

క. అని పలికి యూరకుండిన
వినయంబున సూతు గారవించియును సనా
తన వృత్తాంతముఁ దెలిపితి
వనఘా మనమునకుఁ జాల హర్షం బయ్యెన్: 123

చ. అట నీకముందటన్ గలియు గాగమమైనను జహ్నుకన్యకా
తటమున కేగు నంచును బదంపడి వేఱొక బింబమందు ను
త్కటముగ నిల్చియున్ కృతయుగంబుకుఁ గ్రమ్మరి పూర్వరూప వి
స్ఫుటముగ వచ్చునంచును నపూర్వముగా వచియించి తెంతయున్. 124

ఉ. ఏ గతి జాహ్నవీ తటికి నేగి వసించు రమా మనోహరుం
డాగమభోగశాలి ఘన రాగతుఁ డెట్లగు నాంధ్ర భూమికిన్

మీఁగడ పాలభంగి రుచి మిక్కుటమైన తదీయ సత్కథల్
వేగమె మాకు నీవు వివరింపవె సూత కృపాసమన్వితా. 125

చ. అని మును లాన తిచ్చిన దయాహృదయుండగు సూతుఁ డిట్లనెన్
సనకసనందనాది మునిసన్నుతుఁడైన రమాకళత్రుఁ డా
యనుపమ కాకుళాహ్వయమహానగరిన్ బహుకాల ముర్విలోఁ
దనరి సమస్త కామ్య ఫలదాయకుఁ డౌచు నపారవైఖరిన్. 126

క. విహరింప నంత మీఁదటఁ
దహతహముగఁ గలియుగంబు దారత దోఁపన్
విహితానుష్ఠానకళా
సహిత ద్విజవరులు బుద్ధిజాడ్యత నరుగన్. 127

మ. వ్రత శౌచంబులు మాని మానవులు దుర్వ్యాపార సంచార దు
ర్మతులైనం గని భూతధాత్రి నిలయప్రాకారవారంబుతో
డుత నంతర్హితుఁ డయ్యు భూమిగుహ నుండున్ దేవతానీక పూ
జితుఁ డౌచున్ హరి నాగలోకతలవాసిత్వం బనూనంబుగన్. 128

గీ. వరుణ భుజగేంద్రు లచట సపర్య సేయ
నిలిచి మణిమయ భూషణోజ్జ్వలితుఁ డగుచు
గహ్వరీగర్భమందున గతిఁ జరించుఁ
గృత యుగము వచ్చునందాక నతుల మహిమ. 129

క. పదపడి కృత యుగ మరుగన్
ముద మొదవఁగ మగిడి వచ్చి మునుపటి భంగిన్
హృదయానంద కరంబుగ
సదమలగతిఁ గాకుళమునఁ జరియించు నిలన్. 130

వ. ఇవ్విధంబున దేవదేవుం డంతర్హితుం డగుటయు నుత్తమంబగు చక్రతీర్థ
సరోవరంబు బహిర్భూతంబై యుండుటం గనుంగొని లోకపావని యైన
సహ్యగిరిజానది నెమ్మనంబున నుపాయం బూహించియుం దనయందు

న త్తీర్థరాజంబు నంతర్యాభతం బొనరించు ననంతరంబున ననేక వత్సరంబులకు గంగాకూల శ్రీవల్లభదేవు డత్యంత సంతుష్టాంతరంగుఁ డగుచుఁ దనయంతం దానె తద్దేశంబునం గూర్చి రాఁగలం డని చెప్పిన విని శౌనకాది మహా మునులు సంయమి శ్రేష్ఠుండైన సూతు నవలోకించి యిట్లని పలికిరి. 131

ఉ. సూత కృపాసమేత పరి ॱ శుద్ధిగఁ దత్కథ విస్తరించియుర్
బ్రీతిగ లెస్స మాకు విని ॱ పింప వినం గను వేడ్క వృద్ధియా
శ్రీతరుణీ వినోదియుఁ బ్రి ॱ సిద్ధిగఁదాఁ జనుదెంచి లోక వి
ఖ్యాత కుతూహలం బలరఁ ॱ గాకుళ మందు వసించు నేగతిన్. 132

వ. అని యడిగిన. 133

శా. పూర్వాచార్య పరంపరాభినుత సం ॱ పూర్ణప్రభావాన్వితా
చార్వాకాగమబంధురాంధతమ సో ॱ చ్చండాంశు దైతేయ రా
డ్గర్వాఖర్వశిలోచ్చయోచ్చలన కృ ॱ తాఖండస్వరూపద్భుజా
సర్వైశ్వర్య ఫలప్రదాయక జగ ॱ త్స్వామీ రమానాయకా! 134

క. శతధృతి నుత కరుణామయ
వితత ప్రథితాభిధాన ॱ వేదాంతార్థా
న్విత మహిత సర్వదేశిక
నత సతత కృపాకటాక్ష ॱ నళినదళాక్షా! 135

పంచచామరము. పరాపరాత్మకాంధ్ర నాథ ॱ ద్వారమందిరాంగణ
స్ఫుర ద్విచిత్ర వైభవాభి ॱ శోభమాన సహ్యజా
సరి త్తట ప్రదేశవాస ॱ సారసోద్భవార్చితా
దరిద్ర దుఃఖతూలజాల ॱ దావపావకప్రదా. 136

గద్య. ఇది శ్రీమ త్తిరుమల తాత గురు గురుచరణారుణాబ్జయుగళ సమాశ్రయణ దురితలతాలవిత్ర, హారితసగోత్రపవిత్ర భట్లపెనుమ ర్తికులోద్భవ గోపాలసచివతనూభవ విద్వజ్జనవినుతాభిరామ కోదండరామప్రణీతం బైన బ్రహ్మాండపురాణో త్తరఖండంబున వల్లభాభ్యుదయం బనెడి శ్రీకాకుళక్షేత్ర మాహాత్మ్యంబునందు ద్వితీయాశ్వాసము.

వల్లభాభ్యుదయము

తృతీయాశ్వాసము

శ్రీధర తరుణారుణబిం
బాధర దరహాస విలసి ॱ తానన కలశాం
బోధిశయానా నతజన
బోధక తిరునాళ్లరాయ ॱ భూసురగేయా. 1

గీ. ఇయ్యకొని సూతుఁ ॱ డంతట నిట్టు లనియె
శౌనకాది మహామునీ ॱ శ్వరులతోడ
మును విరించియు నియమింప ॱ మొనసి త్రిపథ
గాతటంబున నపచితి ॱ కరణ మమర. 2

గీ. అలమృకండుతనూభవుఁ ॱ డనుదినంబు
శ్రీరమావల్లభ స్వామి ॱ సేవసేయు
చుండి యొకనాఁడు మునిగణో ॱ ద్యుక్తుఁడై వి
శేషమగు తీర్థయాత్రాభి ॱ లాషియగుచు. 3

క. అనువుగ శ్రీవల్లభుతోఁ
జనుటకుఁ బరిశుద్ధమైన ॱ సజ్జయునొకడుం
గొనివచ్చి యందులోపల
నునిచియుఁ గొనిపోవ నప్పు ॱ డూహించి వెసన్. 4

చ. తనకరపంకజాతములఁ ॱ దామరసాయతనేత్రుఁ బట్టి మె
త్తను మునిశేఖరుం డపుడు ॱ దాత్తబలంబునఁ బెన్నియాడి యం

తను నతిహీనసత్త్వుఁ డయి తద్దయు విస్మితుఁడై రమావిభుం
గనుఁగొనఁగా వియద్వచన కాంత నితాంతనినాద మేర్పడన్. 5

చ. ఓయి మృకండుసంయమిత నూద్భవ యింతఁ బెనంగ నేల వ
ల్లోయన మావిభుం డిచట నుండఁగ నెమ్మది నిశ్చయించి త
త్తోయరుహాక్షుఁ డబ్జభవుతో హితసంగతిగాఁ బ్రసన్నుఁ డీ
చాయఁ దొలంగి నీదు సర సం జనుదెంచు నె తీర్థయాత్రికై. 6

వ. కావున. 7

క. జననుత నీవ యథేచ్ఛఁ
జను మని యాకాశవాణి చయ్యనఁ బలికెఁ
విని యాశ్చర్యమనంబున
మునివరుఁ డటు నిల్చెఁ గేలు మొగిచి వినతుఁడై. 8

అహిచ్ఛత్రపుర వృత్తాంతము.

వ. ఇవ్విధంబున మార్కండేయుం డక్షిణంబ ప్రదక్షిణ నమస్కారంబు
లొనరించి తీర్థయాత్రాపరుండై యరుగుటయు నంత నలువ కెన యనం దగు
ద్విజసమాజంబుచేతఁ బూజితం బగుచుఁ గమనీయ విగ్రహంబైన శ్రీవల్లభ
దేవు సేవార్థంబుగా మహామతియను మహీపతి దండప్రణామంబు లాచరించి
సమాహితచేతస్కుండై యున్న సమయంబున నప్పట్టణాధివాసద్విజులతో
నితరబౌద్ధమతజనుల కత్యంతరాద్ధాంతవాగ్వివాదంబగుటయుఁ గనుంగొని
యద్ధరాధినాథుండు విదితంబుగా వారలతో ని ట్లనియె. 9

క. మీలో నుభయత్రలు మది
నాలోచన దోఁచి మత్ప్రి యంబుగఁ జెప్పం
జాలినవారి మహాకుల
శీలురుగాఁ దలఁచి విశ్వ సించెద మదిలోన్. 10

గీ. అధము లగుదురు తెలియలే నట్టివార
లనుచు నిరుపక్షములవారి ననునయించి

పలికి ధరణీశుఁ డాత్మీయ నిలయమునకు
నరిగి యొయ్యన నతి రహస్యంబుగాను. 11

శా. ఘోరంబైన విషోరగంబును మహాకుంభంబులో నుంచి యొ
య్యారం బై నొక యంశుకంబు పదిలంబౌనట్లుగాఁ గట్టి శృం
గారాస్థాన సభాంతరంబున నిరాఘాటంబుగా నిల్పి సం
స్మేర స్ఫారముఖారవిందుఁ డయి భూమిస్వామి యవ్విప్రులన్. 12

మ. ఇరుపక్షంబులవారితో ననిమొఁ దా నీకుంభనిక్షిప్త బం
ధురసద్వస్తువుఁ దెల్పుఁడీ యనుచు బౌ ద్ధుల్ తద్ఘటిం జూచి భా
స్ఫురచర్చారతి దండశూక మనుచున్ శోధించి యిట్లానతి
త్తురు దర్వీకర మంచు [1] నిశ్చయితఁ దోడ్తో ద్విప్రు రుక్తంబుగన్. 13

చ. పదపడి వైదికోత్తములు పార్థివుఁ గన్గొని సర్పమైన నీ
యదనున మా యనుగ్రహ మహత్త్వమునన్ ధవళాతపత్రమై
యొదవు నటంచుఁ బల్కఁగ నయోక్తులు వీనుల నాలకించి య
వ్వదుపునఁ దద్ఘటోపరిసు బంధనశాటి వదల్చి వెల్చనన్. 14

గీ. అంశుకము దిగిచి నరవరుఁ డమలధవళ
తాతపత్రంబు గని మహాహ్లాద మెసఁగ
విప్రులను బూజసేయుఁ బవిత్రు లనుచు
బౌద్ధు లంతట వెదిక భావమెల్ల. 15

గీ. విడిచి రాష్ట్రంబు నందున వెడలి పోవ
నది నిదానంబుగా జగ ద్విదిత మగుచు
నలరు నాపట్టణంబున కాహ్వయంబు
భూరి మహిమ నహిచ్ఛత్ర పుర మనంగ. 16

వ. అట శ్రీధరుండు. 17

క. అక్షీణవిభవ మలర బు
ధక్షుసదృక్షావనీశ పూజితుఁడై ప్రి

1. క. చ. నిశ్చయత.

త్యక్షు మహిచ్ఛత్రిపురా-
ధ్యక్షుండై వికచబిసరు ఽ హాక్షుం డగుచున్. 18

వ. అమరి మరి నిఖిలలోక నమస్కృతుండై యత్యంతతేజోవిరాజితుం డగు రాజీవాక్షుం డనేకకాలంబు గడచిన పిమ్మట నాంధ్రదేశంబునం దనరు శ్రీకాకుళంబున కేగు తలంపు నెమ్మనంబునం బొడమిన. 19

ముక్కంటి మహాజనపతి కథ.

క. అంతట వింధ్యమహీభృత్
ప్రాంతంబున నర్మదాత ఽ రంగిణిచెంతన్
కాంతారమధ్యమునను ని
తాంతం బగు నొక్క శబర ఽ ధా మం బమరన్. 0

సీ. అచట నచ్యుతశర్మ ఽ యను నొక విప్రుండు
నర్మదా నిమ్నగా ఽ స్నానపాన
పర్యుడై చన ధర్మ ఽ వైభవాన్విత యైన
భార్యతో నిలుచు న ఽ పట్టణమున
నాతనిసుత విశా ఽ లాక్షి సుందరరూప
గుణవతి సజ్జన ఽ ప్రణయమతియు
నగు తత్కుమారిక ఽ క చిరకాలంబున
జనయిత్రి మృతిఁ బొంద ఽ జనకుఁ డపుడు
మాతృహీనయు నై యున్న ఽ మగువఁ గాంచి
తనయఁ దోడ్కొని యతిదూర ఽ మునకు నరిగి
యవనిపై నొక్కచోట య ఽ యాతికుల స
ముదితనృపతులు పంచ కే ఽ యూర ముఖులు. 21

వ. ఉన్నంత నచ్చట. 22

ఉ. స్థాపనచేసి యా ద్విజుఁ డు ఽ దాత్త తపం బొనరింపఁ బోవ నా
భూపకులావతంసు లతి ఽ పుణ్యులు నైన యయాతి వంశజుల్
పావని సోదరీప్రణయ ఽ పద్ధతి బుద్ధిఁ దలంచి నిత్యమున్
రూపకళాభివృద్ధిఁ గని ఽ రూఢిగఁ బెంప వివర్ధమానయై. 23

గీ. పెరిగి యంతట యౌవనో ఽ పేత యగుచు
నున్న యక్కన్నియను గాంచి ఽ యుగ్రుఁ డలరి
వారణాసికిఁ జని విప్రు ఽ గారవించి
యడుగ నబ్బాలిక నొసంగ ఽ నచ్యుతుండు. 24

సీ. ఆ బాలికారత్న ఽ మందు శంకరునంశ
మున జనియించు నం ఽ దనుఁడు ఘనుఁడు
తన్నామ మలరు సు ఽ దక్షిణుం డనఁగను
ఫాలాక్షుఁ డయ్యెను ఽ [1] భాసురముగ
నచిరకాలము యౌవ ఽ నాశ్రితుం డగుచును
బాహుబల స్ఫూర్తిఁ ఽ బరఁగి మనుజ
పాలాగ్రగణ్యుఁడై ఽ భైరవుఁ బూజించి
యోగపాదుకలు చేకొన్నందఁ బడసి

గీ. అనుదినముఁ బుణ్యతీర్థ విహారుఁ డగుచుఁ
దనర నొకనాఁడు నారదతపసి తత్పు
రంబునకు నరుగుదేర శుభంబుగాఁగ
నటులు పూజించె సంయమి ఽ నవని విభుఁడు. 25

చ. రయమున లేచి మ్రొక్కి యతి ఽ రమ్యతరంబుగ నర్ఘ్యపాద్య సం
చయము లొసంగి యోగ్య పరి ఽ చర్య లొనర్చిన మెచ్చి కౌతుకో
దయమున నారదుండును ను ఽ దాత్తత సర్వవిశేష తీర్థముల్
జయముగ సేవసేయుదువె ఽ సాగరమేఖల యందుఁ బార్థివా! 26

క. అని యడిగిన నన్నారద
మునివరు వీక్షించి పలికె ఽ ముక్కంటిమహా
జనపతి యతిపావన మగు
ఘనపుణ్యస్థలము లెల్లఁ ఽ గనుఁగొందువుగా! 27

ఉ. పాత్రములైన విజ్జగతిఁ ఽ బాండవరంగము రంగము [2]న్నహి
చ్ఛత్రపురంబు వందనము ఽ సల్పుదువా మునినాథ యున్నత

1. "బరగను చిరకాలము యవ్వనాశ్రయుండగుచు" చ. "యవ్వనాశ్రితుండగుచు"
2. క. చ. "రంగనాథునహి చ్ఛత్రపురీశువందనము".

క్షేత్రయుగంబు నీకు నుప దేశముచేసియు నిప్పుడే నదే
యాత్ర లొనర్పనేఁగెద న రాధిప, నీవిటు లేగు మర్మిలిన్. 28

చ. అని యుపదేశమిచ్చియు ర యంబున నమ్మని వోవ నంత న
జ్జనపతి యొక్కనాఁ డమర 1 శైవలిని న్నవగాహనార్థి యై
చనఁగ నదీనుఁడో నతని సన్నిధి నిల్చి తదీయపత్ని యి
ట్లనియె మహానుభావ, నిట లాక్షనృపాల కృపా నిరీక్షణా! 29

క. అని విష్ణుపదీనదిలో
వినుతంబుగఁ దీర్థ మాడి విశ్వేశ్వరునిన్
గని సేవింపఁ దలంచిన
తన యభిలాషంబు చెప్పి తరళాక్షి వెసన్. 30

వ. కేలుదోయిఁ గీలించి వందనంబు గావించి యేను నీతోన చనియెద నని
హృత్కంటకంబు గాకుండ నమ్మకంటీశ్వరుం బ్రార్థించి మఱియును. 31

క. మద్వాక్య మాదరింపుము
విద్వన్నుత, యనుచు వేఁడ విభుఁ డక్కాంతన్
హృద్విలస నోపగూహన
సద్విశ్వాసాతిరేఖ సహధర్మగతిన్. 32

వ. తద్దయు దయాళుండై యక్కాంతిమతీదేవి నుజ్జ్వలంబుగా బుజ్జగించి గాఢా
లింగనకుతూహలుండై. 33

గీ. కదలి పార్థివుండు కాంతసమేతంబు
గాను నిర్జరాప గాతటమున
కరిగి గంగయందు నవగాహనాసక్తి
దోహలమున నేగి తోఁగుచున్న. 34

క. అంతటఁ బులిన తలస్థిత
కాంతమణిస్థగితపాదు కాద్వయ మపుడే
పంతంబుగ నతిమాయా
క్రాంతిని గంధర్వతస్క రక్రియ నరిగెన్. 35

1. శైవలినీయవగాహనార్థి.

వ. అంత. 36

గీ. రాజవర్యుఁ డెలమి రామామణియుఁ దాను
1 తానమాడి సైకతస్థలమున
కేగి యచటఁ గాల్య కృత్యంబు లొనరించి
కనుఁగొనంగఁ బాదు కాయుగంబు. 37

క. లేకున్నన్ మదిలోనన్
వ్యాకులతం జెంద నతని వరవర్ణిని యా
లోకించుట నీ వేటికిఁ
గాకుగ వగచెదవు స్వామి కలఁ డిల మనకున్. 37

క. మన దగు నపరాధము చే
తను మాయా కలితముగను దస్కరవృత్తి
న్ననువైన పాదుకాద్వయ
మును గొని వెసఁ జనిరి గాని మోసకు లకటా. 38

శా. దైవాధీనము లోకసంచయము మంత్రప్రక్రియాధీన మా
దేవవ్రాతము బ్రాహ్మణోత్తమగణా ధీనంబు తన్మంత్రముల్
భావింపన్ ధరణీసురోత్తములు దే వధ్యేయు లవ్విప్రులన్
రావించి ఇప్పుడు పూజసేయు మలరన్ రాజాన్వయ గ్రామణీ! 39

వ. వారలు భవదీయ కార్య నిర్వాహకానుగ్రహసమర్థు లగుదురు సంశ
యంబు లేదని యత్తన్వి యానతిచ్చిన విని శాంతస్వాంతుండై ధీవిశాలుం
డగు పృథివీపాలుండు స్నానానుష్ఠానగరిష్ఠులైన విప్రపుంగవులం గనుం
గొని కాంతాసమేతంబుగాఁ దత్సమీపంబునకుం జని నమస్కారపూర్వ
కంబుగా ననేకవిధ వినయవాక్యంబులచేఁ బ్రసన్నహృదయులుగాఁ
బ్రార్థించియుఁ దమ యుదంత మంతయుం దేటపఱిచిన నెఱింగి వ్యథామతి
యగు నామహీపతి నిరీక్షించి యద్ధరామరవరేణ్యు లిట్లని యనున
యించుచు. 40

1. క. చ. "స్నాన" "సాన"

క. నరవర, యీకార్యము దు
ష్కరము మదీయాభిమంత్ర సామర్థ్యమునం
బరికించి ప్రతివిధానముఁ
బరువడి నొనరింతు మయ్య భవ్యముగాఁగన్. 41

వ. ఏమందఱము మున్నెనిమిదిదినంబులక్రిందట నహిచ్ఛత్రపురంబునందు శ్రీవల్లభదేవుని సన్నిధి నీచేత నతియపచితి సత్కారంబులం బొందితిమి. భవదీయ కార్యసిద్ధి కొఱకు నస్మదీయమహితవిహితధర్మ క్రమంబుగా నాభిచారికహోమక్రియాకలాపంబున భవత్ప్రియంబుఁ గావించెద మని మఱియు నిట్లనిరి. 42

శా. గంగం దోఁగి యభంగురాంచిత తరంగ ప్రేంఖితోద్ధూత దో
స్తుంగాలింగితు లౌచు మే న్మఱచి సంతుష్టాత్ములై నిల్చియ
భ్యంగస్నాన మొనర్చుచున్నపు డమర్త్య గ్రామవాస్తవ్యు లీ
భంగిన్ దొంగిలి రప్రశస్త కుటిలోపాయ ప్రయత్నంబునన్. 43

గీ. అనుచు నూహించి సర్వథ రామచంద్రు
లచట నఘమర్షణ స్నాన మాచరించి
తనర హోమ మథర్వణోక్త ప్రకార
మంత్రముల వేల్చి రగ్నిలో మహితముగను. 44

వ. అంతట నప్పాటచ్చరుల నాహ్వయాకర్షణంబు లొనరించిన నమ్మహాబలు లరిగి పాదుకాద్వయంబు నొసంగిన నత్యంతసంతుష్టాంతరంగుండై యారాజపరమేశ్వరుం డవ్విప్రులం బూజించి వారితో నిట్లనియె.. 45

క. మీరలు మాదేశమునకు
గారవమున నేగుదేరఁ గనకమణిగణో
దారగ్రామము లొసఁగెద
దారసుతాసహితులై ముదంబుగ నెలమిన్. 46

క. రమ్మని యానతియిచ్చిన
నిమ్ముగ నున్నార మిచట నీగంగా తీ

రమ్మున ముందఱ దుర్భి
క్షమ్మగు నపు డిచటు వాసి చనియెద మనఘా! 47

వ. కావున నీవు పాదుకాయోగంబున నహిచ్ఛత్రపురంబున కనుదినంబు వచ్చుచుం బోవుచు మమ్ముం బరామర్శించి పోవలయు నని యాద్విజు లందఱతిసౌఖ్యంబుగాఁ జనుటయు నానృపపుంగవుండు భార్యాసమేతంబుగాఁ దన ధరణివరణనగరంబునకుం జనిన. 48

ఉ. అంతటఁ గొంతకాలమున కయ్యమరాపగపొంతభూమి య
త్యంత మవృష్టిచేఁ గడు [1]భయంకర మాచు మహాక్షుధార్తి భా
గ్జంతుసముచ్చయం బగుట సర్వధరామరులెల్ల వేదవే
దాంతవిచారపారగులునై యుపశాంతిక హోమకృత్యముల్ 49

సీ. కావింప నుపశాంతి గా కున్న సాధ్వసో
ద్రేకులై యఖిల భూదేవగణము
లవనీతలేంద్రుఁడౌ నా సుదక్షిణురాక
కాకాంక్షులై యుండ నచట నొక్క
నాఁ డయ్యహిచ్ఛత్ర నామపురంబున
కరిగినవార్తయు నాలకించి
యేతెంచి కాంచిన నెలమి నవ్విప్రుల
మన్నించి వేగ నమస్కరించి
పూజ లొనరింప దీవించి భూపవర్య
తీవ్రమున నేము మీ యాంధ్ర దేశమునకు
నరిగెద మటన్న నందఱ నాదరించి
గృహధనగ్రామధాన్య సంగ్రహము లెల్ల. 50

క. ఇచ్చెద రమ్మని పలికి వి
యచ్చరగతి గగనసరణి నరిగె నగరికిన్
జెచ్చెర నయ్యమరాపగ
సొచ్చిరి యార్వేలభూమిసుర లవలీలన్. 51

1. "భయంకర క్షున్మహిమాప్రపీడితా జంతు". 49 మొదలు 95 పద్యమువఱకుఁగల భాగము 'క' ప్రతిలో లేదు. 'చ' ప్రతినుండి గ్రహింపఁబడినది.

సీ. స్నాతులై శౌచ నిష్ణాతులై శ్రీరమా
వల్లభస్వామికి వందనములు
గావించి పరదేశ గమనాభిలాషులై
చనఁనున్నవారల చరణవిహృతి
గతినిరుద్ధంబైన మతి నద్భుతం బంది
తడవు వితర్కించి దైవమాయ
యని తోఁచి యంత జనార్దనస్వామిని
బ్రణుతించి యిదియేమి బాధ మాకు
నీ మహాక్షామ భయమున కేము వెఱచి
యేఁగఁబూనుచు నున్నార మిపుడు నిన్ను
విడిచి దేశాంతరం బని విన్నవింప
వారిజాక్షుండు పలికెను వారితోడ. 52

శా. పారాశర్యుఁడు శిష్యసంఘయుతుఁడై భాగీరథిం గ్రుంకి యా
వారాణస్యురుపట్టణాలయములన్ వర్తించి భిక్షాన్నముం
గోరన్ లే దని రప్పురంధ్రులు మహా కోపంబుతో జాహ్నవీ
తీరోర్వీతలజంతువుల్ విపుల క్షుత్పీడాకులత్వంబునన్. 53

క. శాపం బిచ్చినకతమున
నీపగిది నవృష్టి యయ్యె నిది వాపంగా
నోపను మిముఁ బా సించుక
సేపైన సహింపఁ జాల సిద్ధం బిచటన్. 54

క. అదిగాన నిచట నిలువఁగ
మదికిన్ రుచియింపకుండు మద్వాంఛిత మీ
యదనున మీతోడన చని
ముద మలర వసింతు నచట మున్నుగ మీరల్. 55

గీ. చనిన పిమ్మటఁ బరివార జనముతోడ
యోగమాయాబలంబున నేఁగి యతిర

హాస్యముగ మీకు నత్యంత హర్షముగను
బ్రహ్మకుండీతరంగిణీ పారమందు. 56

క. ఆదేశంబున నొకచో
మేదిని వసియించి నిర్గమించియు జనసం
మోదంబుగ దృగ్గోచర
మౌదు మదిష్టంబు వచ్చి నప్పుడు జగతిన్. 57

వ. అని యివ్విధంబున శ్రీ వల్లభుం డానతిచ్చిన విని సంతుష్టహృదయులై భవదభిమతం బెవ్విధంబున నుండు నట్ల యగుంగాక యని తద్దేవు నుద్దేశించి యత్యంతభక్తియుక్తులై దండప్రణామంబు లాచరించి బ్రహ్మవాదులైన బాడబానీకంబు లనుజ్ఞ వడసి. 58

చ. కదలి కుటుంబసంయుతము గాఁ జని కొన్ని మహాప్రయాణముల్
ముద మలరంగ నేఁగి నృప ముఖ్యుని పట్టణమందు నిల్చినన్
ఎదురుగ నేఁగుదెంచి పృథివీశుఁడు వారలఁ దోడి తెచ్చి నె
మ్మదిఁ దనమందిరంబున సమర్చ లొనర్చి సుభోజనంబులన్. 59

గీ. ఆదరించి వారి కాగార ధనధాన్య
రత్ననివహవాజి రాజి గ్రామ
భూము లొసఁగి వారిఁ బోషింపుచుండెను
నక్షయముగ నాసు దక్షిణుండు. 60

శ్రీ వల్లభుఁడు కారవేల్ల కాలవాలమునఁ జేరియుడుట.

క. శ్రీవల్లభదేవుండును
పావన పరివారసుజన పరివృతుఁడై తగ్
భూవివరంబున సురసం
భావితుఁడై నిలువ నొకట పట్టున నంతన్. 61

సీ. అట విప్రుఁ డామీఁద నవనీతలంబున
వాలయముగఁ గార వల్లకాల

వాలంబువెట్టియు ౹ వారి పూరం బిడి
వావిరిఁ బోషింప ౹ వలసినట్లు
ప్రసృమరసుశలాటు ౹ ప్రచయ సమృద్ధిగా
సరససంపన్నమై ౹ పరగుచున్న
ననుదిన మాకాయ లంగళ్ళ ౹ నమ్మించి
కార్యనిర్ముక్తుఁడై ౹ ఘనత నలరె
పుత్రపౌత్రానురక్తుఁడై ౹ భూషణ ప్ర
భూషితాకార భార్యాభి ౹ లాషసౌఖ్య
కారి యయ్యు శచీపతి ౹ కరణిఁ దనర
భూసురేంద్రుఁడు సంపద్వి ౹ భాసియగుచు. 62

చ. అకలుషభవ్యమూర్తి మణి ౹ హార సముజ్జ్వలుఁడై ధరామర
ప్రకరము గొల్వనేఁగి యొక ౹ పట్టున శాంబరియుణ్ వహించి యా
సకలజగన్నియామకుఁడు ౹ సాగరమేఖల నుండఁ గారవే
ల్లకలతికాలవాలబహు ౹ లాభ సుఖస్థితుఁ డయ్యె నయ్యెడన్. 63

అనంతపాలుని జన్మ వృత్తాంతము.

చ. అల కలి కాదికాల మఖ ౹ లా వనిభర్త కళింగవంగకో
తకళముఖరాజ్యభారుఁడతి ౹ ధార్మికుఁ డద్భుతవిక్రమక్రియా
కలితుఁ డనంగ భీమజన ౹ కాంతుఁ డిలం గటకాఖ్యపూ ర్వరం
బలవడ రాజనిధానిగ శు ౹ భాతి శయంబుగ నేలు చున్నెడన్. 64

వ. అట్టికాలంబున నిఖిలవేదవేదాంత విచక్షణుండును గృష్ణాసరిత్తీర వాసుండును నైన మాధవుం డనునొకకధరామరవరుండు గంగాయాత్రాభిలాష కుతూహలుం డగుటయుణ్ సహధర్మచారిణియైన సతి పతి నవలోకించి. 65

శా. అంతర్వత్నియునైన పత్ని దనవ ౹ ర్తాత్మ యాస మూహింప క
కాకంతుణ్ శాంతవచః ప్రసన్న మలరణ్ ౹ గంగావగాహంబు నీ
చెంతం జేయఁగ వత్తు నేననిన హ ౹ ర్షించెం గటాక్షించి స
ర్వాంతర్యామియునైన దైవఘట నా ౹ యత్తప్రయత్నంబునన్. 66

క. అంగీకరించి భార్యా
సాంగత్య విశేషయాత్రఁ ౹ జను చుత్కళవం
గాంగ కళింగ కుళింగము
లుం గడచి బహుప్రయాణ ౹ లోలాత్మకులై. 67

వ. ఇవ్విధంబున నద్ధరామరమిథునంబు పథికపరివారానుచరులై పోవంబోవ నట ముందట. 68

చ. అనిశము పుండరీకసఖ ౹ రాయుధకోలతరక్షుఋక్షకా
ననగజ కాస రాఖు హరి ౹ ణంబుల కాశ్రయమైనదండకా
వనపదమధ్యసీమ నని ౹ వారితమా జననవ్యథార్తయై
కనియెఁ గుమారు భూసురుని ౹ గాంతయుఁ గాంతశరీరధారునిణ్. 69

వ. అంత దైవజ్ఞప్రజ్ఞాభిజ్ఞుండైన తజ్జనకుం డనుకూల కాలచర్యావిచక్షణుండై. 70

మ. గ్రహసమ్యక్స్థితలగ్నతారతిథి వా ౹ రప్రాప్తియోగంబులణ్
బహిరంతర్యుత భాగ్యరేఖల సు ౹ పర్వాధీశసంకాశుఁ డీ
మహిఁ బాలించు నృపాలమాన్య తరసా ౹ ప్రాజ్యార్థుఁడన్మతుకలో
ద్భవుఁడౌటణ్ బహువేదశాస్త్రి పరిల ౹ బ్ధజ్ఞానయుక్తుం డగుణ్. 71

వ. అని నిశ్చయించి 72

క. యాత్రయు విఫలం బగు నీ
పుత్రవ్యామోహ మేమి ౹ పుణ్యాం బితఁడీ
ధాత్రీపాలన కర్తృఁడు
శ్రోత్రియ రక్షకుఁడు గాత్ర ౹ సూచన లరయణ్. 73

వ. అని నిస్సంశయంబున 74

మ. దళసంకీర్ణ విశాలశాఖల నితాం ౹ తం బైన భూజంబుక్రిం
ద లసత్పల్లవపత్రశయ్య నొగి సర్ప ౹ స్థాపించి దీవించి ర

షులు బంధించి ధరాదిభూతచయ ది క్వాలాభిధేయంబు చె
న్నలరన్ వేడి తదీయడింభకు భవి ష్యద్భాగ్యభావంబులన్. 75

క. తాళీదళమందున నవ
లీలన్ గోత్రాన్వయా వ ళీనామము లా
మూలాగ్రముగ లిఖించియు
బాలుని పదకమల మందు బంధించి వెసన్. 76

వ. మమత్వరహితుండై యాత్రాపరత్వమునం గుటుంబినీయుతుండై చన
నక్కడ. 77

మ. తలిదండ్రుల్ దిగనాడిపోవ నచటన్ దైవానుకూల్యంబుచే
నలఘువ్యాళవిభోగశీతల కృతా త్యంతోల్లసచ్ఛాయచే
దళసంకీర్ణలసద్ద్రుమాగ్ర మధు వి స్తారస్రవస్వీకృతం
బలరన్ జీవితుఁ డౌచు నచ్చట నపా యం బేమియుం జెందరన్ 78

వ. ఇవ్విధంబున ధరణీసురడింభకుం డున్న సమయంబున నిజపరివారపరి
వృతుండై 79

ఉ. వేటనెపంబుచేత పృథి వీవరుఁడైన యనంగభీముఁ డ
చ్చోటికి నేఁగి యర్భకునిఁ జూచియు నివ్వెఱ గంది యేమి యి
ప్లాటకుఁగారణం బని ద యాకులమానసుఁ డౌచు డాసియున్
దేటపడం గనుంగొన న దృశ్యత నొంద ఫణీంద్రుఁ డచ్చటన్. 80

ఉ. చేరువ కేఁగి రాజు పరి శీలన చేసితదీయపాద బ
ద్ధోరువిలేఖ్యవర్ణమవు డొయ్యన విచ్చి పఠించి యామహో
దారు నుదంత మంత విది తంబగుటన్ మది నుత్సహించి భా
షారమణీశవంశ్యు మృదు శైశవ సత్తుని దెచ్చి నెమ్మితోన్. 81

గీ. తనగృహంబున నిల్పి త ద్బాలవృత్త
మంతయును దేటపఱచి సు స్వాంతుఁ డగుచుఁ
బోషణముచేసి యారాస పుత్రుభంగి
నా ద్విజుఁ డనంతపాలితుఁ డగుటఁ జేసి. 82

అనంతపాలుఁడు దండపాలుఁడై కాంచిపైకి దాడి వెడలుట.

చ. అతని కనంతపాలుఁ డను నాహ్వయమున్ రచియించి సర్వస
మ్మతముగఁ బెంప నాతఁ డతి మానుషరూపకళాభివృద్ధిమై
శతమఖసూతివోలె రణ సాహసలీలల నొప్పఁ జూచి భూ
పతి యుపనీతికాల మని పన్నగ నాదిమశాఖవిప్రుఁడై. 83

క. పరగిన మాధవశర్మకుఁ
బరమపతివ్రతయునైన భాగీరథికిన్
శరజన్ముకరణిఁ గానన
సరణిం జనియించెఁ బ్రథమ శాఖ నలవడన్. 84

సీ. కావింపవలయును గా థంబుగా నని
రావించి యఖిల భూ దేవసమితి
కాబాలువృత్తాంత మంతయు నెఱిఁగించి
యాదిమశాఖాస మంచితముగ
వారిగోత్రంబున వడు గొనరించియు
విప్రసమ్మతముగ వేదశాస్త్ర
విద్యలు చదివించి వివిధసాధనముల
గరగరియగునట్లు గా నొనర్చి
తనతనూజ నృసింహాభి ధానుతోడఁ
గూడ నవ్విప్రసూతికిఁ గూర్మి మిగుల
నుద్వహముచేసి కౌతుకో ద్యుక్తుఁ డగుచు
ఘనత నలరంగఁ గతిపయ కాలమునకు. 85

గీ. ఆ యనంగభీము డంతజరాక్రాంత
దేహుఁడై కుమార మోహుఁ డగుచు
సారసుండునైన నారసింహునకుఁ ద
ద్రాజ్య మొసఁగి తనదు తనయకరణి. 86

క. రక్షించిన సుకుమారవి
చక్షున కాస్విక్షుకీ వి శారదగుణసం

ధుత్తున కనంతపాలున
కత్తియముగ నొసంగె సైని కాధ్యక్షతయున్. 87

వ. అదికారణంబుగా దండపాలుం డనంబరగె. 88

క. సేనాపతియై విష్వ
క్సేనునిక్రియ శివతనూజు సేనానికతిన్
దా నరివర్గజయోన్నతి
నానరసింహునకు ఘనప రాక్రమ మెసఁగన్. 89

వ. సత్యవ్రతప్రతిజ్ఞుండగు నృసింహభూతలేశ్వరుండు సైన్యాధిపతి సామర్థ్యం
బునం జేసి యత్యంతవిక్రమాన్వితుండై ప్రత్యర్థిపార్థివవర్గనిర్వాపణసమ
ర్థుండై నిరంతర బ్రాహ్మణ పోషణైక తత్పరుండై సకలప్రజానందకరంబుగా
సమస్తమేదినీపాలనం బొనరింపుచు నొక్కనాఁడు దనయనుజుం డనం బరగిన
దండనాథాగ్రణిం గనుంగొని, మహోల్లాసంబుగ నిట్లనియె. 90

గీ. సకలజనులుపొగడ సత్యవ్రతాహ్వయ
పుణ్యనగరమందు భూరిమహిమఁ
గరిగిరీంద్ర మలరు కమనీయసానువై
పరనృపాలజైత్ర పటిమఁ దనరి. 91

క. మనలో నెవ్వ రమైనను
(జని) విజిగీషాంక లిఖిత శాసన మట సం
తనముగ సంస్థాపించిన
మనమునకును హర్ష మగు న మాత్యవరేణ్యా. 92

చ. అన విని దండపాలుఁ డపు డా సభవారలు మెచ్చునట్లుగా
జనవర యీప్రయోజనమ శక్యము నా కటుగాన సౌఖ్యస
ద్ధనముగ మేదినీభరముఁ దాలిచి దిగ్విజయంబుగాఁ జనం
జనుం జగదేకవీరరణ సాహస విక్రమలీల నీ కిలన్. 93

వ. అయినను. 94

మ. భవదీయాజ్ఞ వహించి యేను జని గర్వగ్రస్తులైనట్టి శా
త్రవులన్ గెల్చియు హస్తిశైలమున సంస్థాపించెదన్ మేదినీ
ధవజైవాతృక తావకాధిక జయ స్తంభంబు నుద్యన్మహా
హావకృత్సైన్యయుతంబుగా నరిగెదన్ హర్షాతిరేకంబునన్. 95

వ. అని మఱియును. 96

మ. సరణిం బుణ్యనదీనదంబులు సుర స్థానంబులున్ భూరి భూ
సురవారంబు లనేకముల్ గజపుర క్షోణీశ యాభూములన్
మఱి దానాది తటాకకూప వన ధర్మస్థాపనంబుల్ పొరిం
బొరిఁ గావింపఁ బదార్థ సద్వ్యయ మగున్ పుణ్యం బగణ్యంబుగన్. 97

గీ. అక్కడక్కడ నీకీర్తి యతిశయిల్లఁ
జేసి వచ్చెద నవపుడు జిత్తగించి
దండితారాతియైన వే దండపతియు
లాలన ననంతదండ పాలకునితోడ. 98

క. పలికెను మన యిరువురిలో
పల భేద మొకింత లేదు పరికింపంగా
నలఘుభుజ నీవె నే నని
తలఁచెద సంశయము మాని తడయక నింకన్. 99

క. చతురంగ సైన్య యుతముగ
హితమంత్రి సమేతముగ యథేచ్ఛం జనుమా
పృతనాపతి యనుచును భూ
పతి యానతియిచ్చె వేగ భాసురలీలన్. 100

ఉ. పంప ననంతదండపరిపాలకుఁ డచ్చతురంగసేన శో
భింపఁగ శత్రుభీకరగ భీరథమామిక వీరకాహళుల్

సొంపుగ మ్రోయఁగా సమర । శూరజయధ్వను లుల్లసిల్లఁగాఁ
బెంపుగ వందిమాగధులు । పెక్కువిధంబుల సన్నుతింపఁగాన్. 101

వ. ఇవ్విధంబున నిఖిలసేనాపరివృతుండై ధనదుక్రియ ననుకరించి మహో
న్నతంబుగాఁ గదిలి చని యెడనెడ మార్గమధ్యంబునం గల పుణ్యక్షేత్రం
బుల సురాలయనికర [1]నిర్మాణ ద్విజస్థాపనాది ధర్మంబు లొనరించుచుం జని
శ్రీకూర్మనాయకు నారాధించి యచటు గదిలి సింహాచలంబున కరిగి తద్దే
వున కతిభక్తి నతియపచితివిధానంబు లాచరించి యనంతరంబ గోదావరీ
తటంబున కరిగి యానది నవగాహనానుష్ఠానంబులు దీర్చి ప్రసన్నమన
స్కుండై ధరామర నికరంబునకుం గోరిన యట్ల ధేనుధనవసుంధరా ద్యపరి
మిత విశేష విహాయితంబు లొనరించి గౌతమీస్రవంతి నుత్తరించి. 102

మహాస్రగ్ధర.-చని యాదుర్వారసేనాసమితి గొలువఁగా । సాహసోద్రేకలీలన్
ఘన భేరీ డాండడాండోత్కరరవ మడరన్ । గాహళుల్ మ్రోయుచుండన్
వినుతిం గైవారికుల్ దిగ్విజయముఁ బొగడన్ । విప్రు లాశీర్వదింపన్
గనియెన్ శ్రీసహ్యజా భూకలుషహరసరిత్ । కంధికాంతాగ్రగణ్యన్. 103

గీ. తేరి చూచి [2]యసికినయాతీరమందుఁ
గాకుళక్షేత్రతలమున । ఘనత మెఱయ
నఖిలసేనాప్రవాహ సమన్వితముగ
విడిసె గజరాజయువరాజు । విభవ మలర ! 104

అనంతపాలుఁడు శ్రీకాకుళమునఁ దన తల్లిదండ్రులను గుర్తించుట.

శా. ఆ కృష్ణానదియందు సద్ద్విజుల తో । నత్యంత సంతుష్టుఁడై
సాకల్యాతిశయాఘమర్షణ చణ । స్నానాద్యనుష్ఠాన మ
స్తోక ప్రౌఢి నొనర్చి విప్రులకు నా । తుష్యంబుగా దానముల్
సౌకర్యంబుగఁ జేసి యంశుకచతు । శ్శాలస్థలిం జెందియున్. 105

క. ఆసీనుండై సుఖంబుగ
నాసీరమునందు నుండి । నయముగ మది ను
ల్లాసముగ మున్ను జనకుఁడు
వ్రాసిన యా[3]క్షేత్ర లిపి స । వర్ణముగాఁగన్. 106

1. క. సింగణ. 2. చ. యసీకినితీర. అసికినయా=కృష్ణా. 3. చ. ' పత్ర '.

గీ. తోఁచినను దల్లి దండ్రులఁ । జూచువేడ్క
నెమ్మనంబునఁ జింతించె । నేర్పు మిగుల
వారు జీవింతురేని మ । ద్భాగ్యవశతఁ
బెంపు దీపింప నిపుడు ద । ర్శింపఁగలుగు. 107

చ. అని యాభంగిని వారిఁ గోరి మరునాఁ । డభ్యాశమందున్న స
ర్వవర గ్రామనివాసభూసురుల సం । భావించి వేర్వేఱఁ ద
జ్జననాఖ్యాప్రవరాభిగోత్రతతిశ । శ్వత్ పృచ్ఛఁ గావించి పూ
జనముల్ సేయుచు నొయ్య నొయ్య నరయన్ । సమ్యగ్విధానంబునన్.

వ. ఇవ్విధంబున నమస్కృతు లొనర్చుచుం జని జనకునిం గదిసి యన్వయగోత్ర
నామంబు లడుగం దత్పత్రలిపిప్రకారంబున సర్వంబును నెఱుంగించినం
దెలియ విని సంతుష్టాంతరంగుండై యతని నారాధించి యంతట సమస్త
ద్విజులకు ననుజ్ఞయొసంగి యాతని నుండ నియమించి తన సమీపమందు
మున్ను లిఖియించి యునిచికొనిన తాళపత్రంబు విప్రున కొసంగినం గనుం
గొని మాధవుం డతిమోదంబునఁ బురాతనవృత్తాంతంబు మనంబునకు
జ్ఞప్తియగుటయుం బుత్త్రుదెస నిరీక్షించి యీ వృత్తాంతం బంతయుఁ దొల్లి
పంచవింశతివత్సరంబుల క్రిందట నావిర్భవించిన మత్తనయుం దండకారణ్యం
బున నునిచి యొక్క పర్ణంబున సౌవర్ణంబుగా లిఖియించి యా శిశుచర
ణంబునం బంధించితి. ఇప్పుడు మగిడి మీ సన్నిధిం గనుంగొంటి. నా
తనయుం డెచట వర్తించునో, యిది భవదీయ సమీపంబున కెట్లు వచ్చె
నానతీవలయు నని యడుగుటయు నాదండనాథుండు. 109

క. తన వృత్తాంత మశేషము
వినయంబునఁ దేట పఱచి । పితృచరణయుగం
బున కెఱఁగ నతఁడు పెన్నిధిఁ
గనుపేద తెఱంగునన్ సు । ఖప్రియ మలరన్. 110

క. పరిరంభ మాచరించియు
శిర మాఘ్రాణంబు చేసి । చేతోజాత

స్ఫురణుఁ డగు దండపాలుని
వెర వారఁగ గారవించి వేడుకతోడన్. 111

వ. ఇక్కార్యము మనమిరువుర మెఱుంగుటయ కాని బహిఃప్రకాశంబు సేయ వలదు. యుష్మన్మాత భాగీరథి. ఏను మీజనకుండను. మద్వంశోద్వహ పూర్వాపరతరంబుల వారిం దరియింపం జేయఁదగుదువు. సంశయంబు లేదు. కావున నిచట చతురంగసైన్యయుతంబుగా నిలువు మని పలికి మాధవుం డతిత్వరితగమనంబున భవనంబునకుం జని తద్వృత్తాంతం బెఱింగించి మఱునాఁ డరుణోదయంబునం గుటుంబినీయుతంబుగాఁ గాకుళంబున కేతెంచి పుత్త్రునిం గనుంగొనుటయు. 112

గీ. అంత దండపాలుఁ డాతలిదండ్రుల
నర్ఘ్యపాద్యవిధుల నాదరించి
పూజ లొనరఁ జేసి భూషణాంశుకచయ
కనకరత్నరజత గణములెల్ల. 113

క. చేతోమోదంబుగ నిడి
మాతాపితృసహితుఁ డగుచు మహిమ దలిర్పన్
బ్రీతిగ విప్రులఁ బ్రోచుచు
నాతఁడె బహువాసరంబు లచట నిలిచియున్. 114

వటురూపియైన శ్రీ వల్లభదేవుఁ డనంతపాలుని వలన భూదానము ప్రతిగ్రహించుట.

వ. శ్రీకాకుళేశ్వరమాహాత్మ్యం బంతయు విని విస్మయానంద హృదయుండయి తత్ప్రదేశంబున దివ్యప్రతిష్ఠ విధ్యుక్తప్రకారంబుగా నొనరించుటకు గృహక్షేత్రాదివసతు లొసంగి, ద్విజవరుల నిలుపుటకు నిర్ణయించి భగవద్విగ్రహాన్వేషణం బొనరింపుచు బ్రాహ్మణగవేషణపరత్వంబున శ్రోత్రియపరీక్షా ప్రవణుండై యున్న సమయంబునఁ బూర్వోక్తకారవేల్లాలవాల ధరణీబిలాంతర్వర్తి యగు లక్ష్మీవిభుండు. 115

సీ. అజినోత్తరీయ సమ్యగ్దండ కౌపీన
ధారియై వామనాకార మమర
నూతన వికచకంజాత సునేత్రుఁడై
సకల సులక్షణాధికతఁ దనరఁ

జారు ద్విజబ్రహ్మచారిరూపముఁ దాల్చి
హరినీలసదృశ సంహనన మమరఁ
గందర్పకోటి సంకాశ ప్రకాశంబు
గా సభాస్థలి కతి కాంతి యొసఁగఁ
జని కదిసి దండనాథునిఁ గని ముదమున
సేమ మగుఁగాక యంచు నాశీర్వదించి
పలికె నిట్లని సువ్యక్త వచన రచన
లలరఁ బురుషోత్తముఁడు మహాహ్లాదుఁ డగుచు. 116

ఉ. క్షేత్రముఁ గోరి వస్తి నృపశేఖర కశ్యపగోత్రుఁడన్ ఫణి
చ్ఛత్రపురాధివాసుఁడ విశాలపవిత్రయజుర్విశేష స
త్పాత్రుఁడ దానపాత్రుఁడ జతుర్దశవిద్యలయందుఁ జైత్రుఁడన్
శ్రోత్రియుఁడన్ బరిగ్రహకరుండను వల్లభనామధేయుఁడన్. 117

క. దాతవు నీవు పరిగ్రహ
పూతాత్ముఁడ నేను సుకృతముగ విద్యా సం
జాతపరీక్ష యొనర్పన్
శ్రౌతవ్రాతంబులోఁ బ్రశస్తం బలరన్. 118

క. పాత్రుఁడ నని తోఁచిన నీ
ధాత్రిని గృష్ణాభిధాన తటినీతటి సు
క్షేత్ర మొసంగుము విఘనస
సూత్రాగమపాంచరాత్ర శుభసంవిత్తిన్. 119

GOVERNMENT ORIENTAL MSS LIBRARY 20 OCT 1943 TRIPLICANE P.O. MADRAS

క. ఈ విధమున సువ్యక్తము
గా వచియింపంగ వటునిఁగని ఘూర్ణింపన్
బోవక చిత్తరురూపుల
భావంబున సభికు లెల్లఁ బలుకకయున్నన్. 120

గీ. అంత దండపాలుఁ డా సభాసదులును
జోద్యమందుచున్నఁ జూచి పలికె

ధీరవర్యులార! । మీర లీబాలునిఁ
జేరి సత్పరీక్ష । చేయరేమి? 121

వ. అని యడిగిన. 122

క. వారు నృపప్రేరితు లయి
చారుతరోదార నిగమ । శాస్త్రాగమ స
త్పౌరాణామ్నాయాంత వి
చారిత రాద్ధాంత సరణిఁ । జర్చించి మరిన్. 123

సీ. తర్కమీమాంసా[1]వి । తర్క ప్రవీణులు
సర్వేతిహాస ప్ర । శంసకరులు
లలిఁగావ్య నాటకా । లంకార పారగుల్
భాట్ట ప్రభాకర । ప్రవణమతులు
వైశేషికాగమా । వేశవిజ్ఞానులు
పాతంజలికశాస్త్ర । ఫక్కిచణులు
వేదవేదాంత [2]ప్ర । వృత్తులు నానార్థ
దర్శనగ్రంథ సం । దర్భపరులు
వివిధ భంగులు ఘర్షించి । విప్రుఁ డని ప
రీక్షచేయుచు లోక సంరక్షకునకు
యుక్తు లిడలేక ప్రాజ్ఞు ల । శక్తు లగుచు
హర్షముగ దండపాలుతో । ననిరి యపుడు. 124

ఉ. బాలుఁడు గాఁ డితండు నర । పాలక లోకము లెల్ల నేలఁగాఁ
జాలిన సర్వ భవ్యగుణ । జాలసమగ్రుఁడు నిందిరామనో
లోలుఁడు మర్త్యరూపమున । లోకమునం జరియించువాఁడు గాఁ
బోలును గాకయున్న మముఁ । బొంకము[3]తోను జయింప శక్యమే? 125

ఉ. ద్వాదశవర్ష విప్రపటు । వామనరూ పొనరంగఁ దాల్చి యీ
మేదిని సుందరోన్నతి స । మేతముగా సుకుమారమూర్తియై

1. క. 'సాఖిలశాస్త్ర ప్ర'. 2. క. 'ప్రవర్తకు'. 3. చ. ము గాఁగ.

వేదచయప్రశాస్త్రముల । వెర్వక తజ్ఞుల ధిక్కరింపుచున్
నీదగు భాగ్య సంపద గ । ణింప రమావిభుఁ డీనెపంబునన్. 126

గీ. వచ్చినాఁడుగాన । వసుమతీశవరేణ్య
యితనికాంక్ష యరసి । యిమ్మటంచు
విప్రవరులు పలుక । విని దండపాలుండు
హర్షవినయ యుక్తుఁ । డగుచు నగుచు. 127

ఉ. చక్కనిముద్దుబాలుఁ గని । సంతసమందుచుఁ దత్ప్రభావమున్
మిక్కుటమౌటెఱింగియు స । మీహిత మెయ్యది కోర్కె యెద్ది నీ
వెక్కడనుంచి వచ్చెద వ । హీనవిహాయత మొప్ప నీకు నే
మక్కువతో నొసంగెదను । మాణవకోత్తమ యానతి మ్మొగిన్. 128

గీ. అనిన దండపాలు । నాలోకనముచేసి
పలికె భాసురముగ । బ్రహ్మచారి
యాసభాజనంబు । లాహ్లాదులై తనుఁ
జూచుచుండ నపుడు । చోద్యముగను. 129

ఉ. ధాత్రిని విష్ణుపాదజని । తాతటభూతలమందు నయ్యహి
చ్ఛత్రపురంబు వాసి చని । శంకరపాలితబ్రహ్మకుండికా
క్షేత్రసమాశ్రయంబున వ । సించితి నచ్చట ద్వాదశాబ్దముల్
చిత్రముగాను జర్గె నర । సింహనృపాలకమంత్రిపుంగవా! 130

గీ. అచట నుంచి వస్తి । ననఘ శ్రీకాకుళ
క్షేత్రమందు నిలుచు । చిత్తవృత్తి
గలదు గాన నీదు । ఘనకీర్తి విలసిల్ల
విశదముగను వృత్తి । దశక మిచట. 131

క. ఇమ్మని యానతి యిచ్చిన
నమ్మహి నాదండపాలుఁ । డానందముతో
నెమ్మదిఁ దద్ద్విజ సన్నిధిఁ
గొమ్మని యవ్విప్రవటుని । కుడికేల వెసన్. 132

గీ. వారిపూర్వకముగ ధారవోయఁ గరస్థ
జల మొసంగునపుడు సలలితముగ
నానతిచ్చు మనవి నంగీకరింపుచుఁ
దజ్జ్ఞ లెల్లఁ గాంచి తను నుతింప. 133

శా. ధాత్రీవృత్తిదశాత్మకం భువి(చ)తే దత్తంవిభో పుత్రసత్
పౌత్రాసీక పరంపరాన్వయభవ తౌస్ఖ్యాభిభోక్తవ్య మ
సూత్రంబుల్ వచియించి యంచిత మనః స్ఫూర్తి దదీయోల్లస
త్పాత్రంబైన రమాధినాథునకు శ్ర ద్ధాభక్తియుక్తంబుగన్. 134

వ. ఇవ్విధంబునం బలికి యుదక పూర్వకంబుగ. 135

ఉ. దాన మొసంగి భూసురవి తానము లెల్లను భక్తి నప్పుడుర్
రా నియమించ నత్తఱిఁ జి రాలున వా రవగాహనాద్యను
ష్ఠాన మొనర్ప నేఁగ వటు సత్తముఁ బ్రార్థనచేయ వత్తు నం
చా నృపుచే ననుజ్ఞగొని యంచితరూపప్రమోహకారియై. 136

వ. అని యానతిచ్చిన. 137

క. వలను గని రౌమహర్షణి
పలుకులు విని శౌనకాది పరమమును లటా
వలి వృత్తాంత మశేషము
తెలియఁగ వినిపింపు మన ను దీర్ణప్రాఘిన్. 138

మ. దివిషల్లోకవిధేయలోకచయ సం దీప్త[1]ప్రభావా రమా
ధవ రాజర్షి వరేణ్యపూజిత సమ స్త ప్రాణిసంత్రాణ కే
శవ దుర్గాధిప సత్సహాయతర కృ ష్ణాపూర్వతీరోల్లస
ద్యవసాభ్యంతరభాసమానమణిము క్తాహార శార్ఙ్గాయుధా! 139

క. నతజన కల్పానోకహ
పతగేంద్ర తురంగ దాసకేభవభంగ శత

1. క. ' ప్రదుంద్ధార '.

క్రతు సన్నుతపదయుగ మ
త్కృతపుణ్యనికాయకథిత కేశవరాయా! 140

తోటకవృత్తము.—కరుణాకర శ్రీకర కాకుళమం
దిరభాసుర సుస్థిర దేహహరి
స్మరవైరినుతా మర పాలక భా
స్కరధామతిరస్కర చక్రధరా. 141

గద్య. ఇది శ్రీమత్తిరుమల తాతగురుగురుచరణారుణాబ్జయుగళసమాశ్రయణ దురితలతాలవిత్ర హారితసగోత్రపవిత్ర భట్లపెనుమర్తికులోద్భవ గోపాలస చివతనూద్భవ విద్వజ్జనవినుతాభిరామ కోదండరామ ప్రణీతం బయిన బ్రహ్మాండ పురాణోత్తరఖండంబున వల్లభాభ్యుదయం బనెడి శ్రీకాకుళ క్షేత్ర మాహాత్మ్యంబునందుఁ దృతీయాశ్వాసము.

వల్లభాభ్యుదయము

చతుర్థాశ్వసము

శ్రీకర దివిజానీక వ
శీకర కరవేల్ల శరణ । శేఖరమహితా
లోకసమాగత విలస
త్తాకుళసదనప్రదేశ । కమలాధీశా ! 1

గీ. హర్షముగ రామ హర్షణి । యానతీయఁ[1]
దొడఁగి యాశౌన కాదుల । తోడఁ జెప్పె
నపుడు నృపపుంగవు నను్జ్ఞ । నరిగినట్టి
విప్రనికరంబు భోజన । వేళఁ దెలిసి. 2

చ. వచ్చినవారిఁ గాంచి జన । వల్లభుఁ డల్లవటుండు లేఁ డతం
డెచ్చట నున్నవాఁ డనిన । నెవ్వర మాతనిఁ జూడలే దనన్
జెచ్చెర విస్మితుం డగుచు । శీఘ్రముగాఁ దమవారిఁగొందఱం
బుచ్చుచు మాటిమాటికి న । పూర్వముగా నరు దందుచున్ మదిన్. 3

గీ. ఎదురుచూచుచుండ । నెలమి నయ్యరుణగ
భస్తి పశ్చిమాబ్ధిఁ । బరఁగఁ జేర
శరధిశయనుఁ డయిన । శౌరి కచ్చటివార్త
లెఱుకపఱచుకొఱకు । నేఁగుకరణి. 4

ఉ. ఆరవి[2] చేర విచ్చెఁ జర । మాచలకూటతటిన్ సురక్తిగం
పారఁ బయోనిధిన్ వరుణుఁ । డర్మిలి భర్మమయంపు జంపుఁగై
వారపుఁ బద్మరాగమణి । వన్మహనీయపతాక నిల్పెనో
వారిజనాభుపజ్జ నన । వావిరి విస్మయరశ్మిరమ్యమై. 5

1. క. చ. తివ్వ. 2. చ. కోర.

గీ. అంత దిక్కులఁ జీఁకటు । లతిశయిల్లెఁ
బరమ పద నాయకుని దివ్య । భవనమందు
సంకుమద మిశ్ర కస్తూరి । పంక మలరఁ
బూఁత వెట్టిన మేచక । స్ఫూర్తు లనఁగ. 6

ఉ. ఆ పరమేశ్వరాశ్రయమ । హాలయమంటప గోపురోపరిం
బ్రాపుల వప్రకుడ్యతల । రాజిత గేహములందు నిందుకాం
తోపల పద్మరాగతతి । నొప్పుగ వేల్పు లనేకదీపికా
రోప మొనర్చినా రనిన । రూఢిగఁ దోఁచె నపారతారకల్. 7

ఉ. శ్రీసఖుఁడైన యట్టిసర । సీరుహలోచను సన్నిధిం బయో
జాసను శాసనంబున వి । హాయసదీపిక లెత్తిరో యనన్
భాసిత దీపగర్భ మణి । భాజనముల్ గడుఁదేజరిల్లె సం
ధ్యాసమయంబునన్ వరగృ । హాంతరనిర్మితయంత్రవీథులన్. 8

వ. అప్పుడు. 9

క. కరదీపికా శతంబులు
నరవరునాజ్ఞన్ వహించి । నానాసేనా
పరివృఢులు హితులు భృత్యులు
వరుసన్ మరి వారివారు । వారున్ వారున్. 10

క. అరిగియును [1]దదన్వేషణ
పరులై యాహ్వానములను । బహుభంగుల న
ల్లరసి [2]యుబాలుం గానక,
మరలం జనుదెంచి యనిరి । మసలక యంతన్. 11

గీ. పొదల నదుల పట్లఁ । బులినతలంబులఁ
దరువులందుఁగూప । తటములందు
సరసులందు వటుని । జాడయించుక లేదు
ధరణిపైన నంత । దండపాల ! 12

1. క. దధారోపణ. 2. క. యొండొకటి

వ. అని విన్నవించుటయును విని యతిదీనవదనుండయ్యు నంతట సమస్తద్విజులి భుజింపంజేసి, తా నట భోజనవివర్జితుండై యొక శుచిప్రదేశంబున దర్భాస్తరణం బొనరించుకొని సమాహితస్వాంతుం డయి తద్విధంబునకు బహువిధధ్యానగరిష్ఠుం డగుటయుఁ గొంతదడవునకు దైవానుగ్రహంబున నిద్రాసమన్వితుం డగుటయుఁ దదీయస్వప్నంబునం దస్వప్నవిభుం డగు శ్రీహరి యివ్విధంబున. 13

అనంతపాలునకు స్వప్నమున శ్రీ హరి ప్రత్యక్షమగుట.

సీ. ఘననీల మేఘ సం§ కాశ దేహముతోడఁ
గమనీయ శంఖ చ§ క్రములతోడ
దర్పకకోటి సౌం§ దర్యరూపముతోడఁ
గమలాధివాస వ§ క్షంబుతోడ
నరవింద విలసితా§ యతనేత్రములతోడఁ
జంద్రమండల నిభా§ స్యంబుతోడ
... ...
... ...
దినకర సహస్ర సదృశ సం§ దీప్తితోడ
సకల భూషణ భూషిత§ చాకచక్య
కలిత మగువల్లభ స్వామి§ కరుణతోడ
దండపాలునిమోలఁ బ్ర§ త్యక్షమైన. 14

క. కనుఁగొని సంప్రీతిఁ బునః
పున రభినుతు లొనరఁ జేసి§ భూభుజుఁడు మహా
వినయమున దేవదేవునిఁ
గొనియాడఁ దొడంగె నతుల§ కుతుకాన్వితుఁడై. 15

భుజం. జగన్మోహనాకార§ జంభాసురారి
ప్రగణ్యాపరంధామ§ భక్తాంతరంగా
ఖగానీకరాడ్వాహ§ కంజాయతాక్షా
దిగంత స్ఫురత్కాంతి§ దేదీప్యమానా. 16

భుజం. అమర్త్యాభిధేయాభి§ యాతిప్రదాహా
సమస్త ప్రశస్తాబ్జ§ శార్ఙ్గారిబాహా
రమావాస వక్షః స్వ§ రాణ్ణీలదేహా
నమస్తే నమస్తే [1]ప్ర§ ణామాన్వితేహా. 17

చ. అని యటు దేవదేవుఁ గొని§ యాడి మహాత్మక, యెవ్వ రీవు వ
చ్చినకత మేమి యం చడుగఁ§ జెప్పఁ దొడంగెను దండపాలుతో
వనజదళాయతాక్షుఁడగు§ వల్లభదేవుఁడు మున్ను నాదినం
బున వటుపుంగవాకృతి న§ పూర్వముగాఁ జని నీదు సన్నిధిన్. 18

క. వినిపింప విని యెఱుంగుదు
[2]వనఘోత్తమ తావక స్వ§ హస్తంబున నేఁ
గొన నే భూవృత్తిదశక
మనువుగ దానంబు వల్ల§ భాఖ్యుఁడ ననుచున్. 19

గీ. జనవరోత్తమ యే నహి§ చ్ఛత్రపురము
వలన నెడఁబాసి యిచ్చట§ వచ్చి నిలిచి
యున్నవాఁడను క్షిప్రమ§ యుర్విలోన
మత్ప్రతిష్ఠయు గావింపు§ మహితముగను. 20

చ. నృపవర బ్రహ్మకుండి తటి§ నీతటి శంకరదివ్యధామ మొ
ప్పు పురమునందు విప్రకుల§ ముఖ్యుఁడు వామనశర్మగేహమం
దపరిమితార్థసిద్ధి యగు§ నట్లు కటిల్లకవీరుదాలవా
లభువిని బౌరుషద్వయ బి§ లంబుననే వసియించి యంతటన్. 21

గీ. అస్మదీయప్రతిష్ఠకై§ యభిలషించి
విప్రవటురూపధరుఁడనై§ విభవ మలరు
తావకీనసభాప్రాప్తిఁ§ దనరి యేను
నర్థితార్థ ప్రదాయినై§ యర్థికరణి. 22

1. క. ప్రణామస్వదేహా. 2. చ. ఎఱుంగుదు ననఘాత్మక.

క. వెలువక వేఁడితి దివ్యుల
కొలఁకై మును బలిని నాదు । కొలఁకై యిపుడున్
నరవర నిను యాచించితి
ధరణీదానంబు సర్వ । దా నుతి కెక్కన్. 23

మ. అఖిలైశ్వర్య సమేతుఁ డబ్జభవము । ఖ్యధ్యేయుఁడు న్నిందిరా
సఖుఁ డీభంగిని విప్రవేషధరుఁడై । సర్వంకషప్రజ్ఞమై
శిఖ విభ్రాజితమూర్తి యాచకుగతిన్ । క్షేత్రంబు రాజేంద్రుచే
సుఖసంగ్రాహకుఁ డయ్యె నంబువులతో । సూరిస్తవం బొప్పఁగన్. 24

చ. కలియుగమందుఁ బార్థివులు । కల్మషులైనను నీమహాకథా
విలసన మాలకించినను । వృత్త్యపహర్తలు గారు మేదినీ
వలయములోన నీవాసఁగ । వాంఛలు దీఱఁ దదీయవృత్తియున్
వలనుగ నారగించుచు ని । వాసముగా వసియింతు నిచ్చటన్. 25

వ. అని విమర్శజ్ఞానచిత్తుండనై యతిధార్మికుండ వగు నిన్నుం జెంది యుగధర్మం
బూహించి యేను కుహనంబుగా యాచించితి నదికారణంబుగా నస్మదా
కర్షణం బొనరించి యథావిధిక్రమంబుగా మత్ప్రతిష్ఠ యొనరించి యసమాన
కీర్తి వహించి సమస్తభోగభాగ్య సంపద్వైభవంబులం జెందు మింక నుప
వాసంబునం గృశింపక భుజియింపు మని పల్కి యిందిరాధీశుం డదృశ్యుం
డయ్యె నయ్యెడ. 26

ఉ. పూతచరిత్రుఁడై భువన । ముల్ వెలుఁగొందఁగఁ జేయునట్టి ప్ర
ద్యోతనుఁ డేఁగుదాఁకను మ । హోత్సవమున్ రచియింపఁ బూనియున్
భాతిగ విష్ణుసన్నిధి సు । పర్వు లొనర్చిన యట్టి యాజగ
జ్జ్యోతి యనంగ నొప్పెసఁగె । శుభ్రమరీచి యదభ్రదీధితిన్. 27

ఉ. పాండుపటీరరేఖ లనఁ । బర్వియు విర్విగఁ దేజరిల్లె బ్ర
హ్మాండ కటాహ భిత్తిని సు । ధాళను లచ్యుతు నుత్సవార్థమై
నిండు సుధానులేపమతి । నిర్మలభాతి నొనర్చినట్లు కన్
పండువుగాఁ బ్రపంచవిభ । వంబుగ నాహరిణాంకచంద్రికల్. 28

వ. అంత ననంతదండపాలుండు మేల్కాంచి యోగసమాధి చాలించియాస్వప్న
వృత్తాంతం బంతయు మంత్రి పురోహిత హిత ప్రభృతి సమస్తజన సన్నిధి
నెఱింగించి భోజన కృత్యంబు దీర్చి, యతి సౌఖ్యంబుగా నారాత్రి పుచ్చినం
బ్రభాతం బగుటయు. 29

ఉ. సోమ సువర్ణకాంతిగల । శుక్రబృహస్పతు లంత వేకువ
జామునఁ దోఁచిరన్ విమల । చారుసరోవరబింబితంబులో
స్వామికి నుత్సవం బలర । సన్నిధిఁ జేర్చిన వజ్ర (స్వర్ణ?) దండవ
చ్చామరరాజి నాఁ బరగె । శక్రదిశన్ మహనీయవైఖరిన్. 30

చ. కొలకొల మంచు వృక్షములఁ । గోకిల కీర మయూర శారికా
కలరవకూజితం బలరు । కాకుళదేవుని మేలుకొల్పు మం
గళతరతాళగానముల । కైవడి దిక్కులు తేజరిల్లఁగాఁ
బలపలవేగ నంత శశి । భాస్కరు లస్తమయోదయంబునన్. 31

చ. రజతహిరణ్యవైకృతి వి । రాజిత కుంభయుగంబునన్ సము
ద్రజలము నింపి వెన్నునకు । దాత్తత మజ్జన మాచరింప ది
గ్గజముల మీఁద వేల్పు లధి । కంబుగఁ దెచ్చిరి నాఁగ నొప్పి రం
బుజరిపుఁడున్ దివాకరుఁ డ । పూర్వముగాఁ జరమోదయాద్రులన్. 32

శ్రీకాకుళమున శ్రీ వల్లభుని బునఃప్రతిష్ఠ చేయుట.

వ. అంత ననంతదండపాలుండు కాల్యకరణీయంబులు దీర్చి వంది మాగధ
సందోహ పాఠకపఠన నిజవిజయాంకిత గీతంబు లాలకింపుచుం జని చని
నిఖిల విద్వజ్జన ప్రధాన పురోహిత సుహృద్భట దౌవారిక విలసితంబగు
నాస్థానాంశుకసదనంబునం బ్రవేశించి విప్రనికరాశీర్వాదనాదంబున కను
మోదింపుచు రమణీయ చీనాంశుక రత్నకంబళ విరాజితాస్తరణంబున
సుఖాసీనుండై యుండి యప్పుడు.

గీ. హితుఁడు విష్ణుభక్తి । యుతుఁడు విప్రశ్రేష్ఠుఁ
డతులగుణ గరిష్ఠుఁ । డైనయట్టి
తనపురోధు నంతఁ । దగ నవలోకించి
హర్షయుక్తి దనర । ననియె నిట్లు. 34

ఉ. వందనమయ్య విప్రకుల వర్యుఁడ నీకు సమస్తదేవతా
వందితు నిందిరావిభు న వశ్యము దోడ్కొని రమ్ము యిప్పుడే
పొందుగ వైష్ణవోత్తమ సు పుష్పక సత్పరివారధీరతా
బృందముతోడ నేఁగు తడ వియ్యెడ నిల్వకు మంచుఁ బల్కినన్. 35

మ. విని విప్రశ్రీయు వారిఁ దోడ్కొనుచు స ద్విశ్వాసపూర్వంబుగాఁ
జని యప్పట్టణమందు వామను నివే శంబుం బ్రవేశించి చ
య్యన నప్పాఱునిఁ బూజచేసియుఁ దదీ యానుజ్ఞచే మేదినీ
ఖననంబుల్ రచియించి యంచితరసా గర్భస్థు సర్వేశ్వరున్. 36

సీ. దళముగాఁ బా తాళ తలవాసు లనుదిన
మర్చించు చందన చర్చతోడ
నకలంకభూషిత సక లాభరణమాల్య
తతులతో నాయుధ వితతితోడ
నలరు శ్రీవల్లభు నవలోకనముచేసి
ప్రేమాంతరంగులై వినయవినతు
లతిభక్తి నొనరించి యర్ఘ్యపాద్యాదుల
నపచితి గావించి యలఘుయోగ్య

యానగతుఁ జేసి పరివార సేనతోడ
శంఖకాహళమురజని స్వాణవాద్య
జాతనినదసిత ధ్వజ చ్ఛత్రచామ
రములతో వందిజనగేయ రవముతోడ. 37

వ. ఇవ్విధంబుగ మహావైభవాన్వితంబుగా నప్పురంబువలనం గదలి చని కాకుళ
క్షేత్రంబు చేర నేతెంచు సమయంబున. 38

చ. అనువుగ మున్ను శంకర మ హాలయసన్నికటావనీబిలం
బున వసియించి వచ్చుతఱిఁ బూర్వసుహృత్త్వము వాయలేమి న
ర్జునహితకారి యాటయు ని రూఢిగ నల్లఁ బ్రసన్నమల్లికా
ర్జునయుతయాయి యైన మధు సూదనువార్త వినఁ రయంబునన్. 39

ఉ. దండధరప్రతాపుఁ డతి ధార్మికుఁడైన యనంతదండపా
లుండును సంశయంబు మది లోనఁ దొలంగి సమస్తయాధవే
దండముఖాంగముల్ నడువ దవ్వునకై యెదురేఁగి కోటి మా
ర్తాండవిరాజమానుఁ డగు తామరసాయతనేత్రుఁ గాంచియున్. 40

గీ. నతులు వేమా రొనర్చి వినమ్రుఁ డగుచుఁ
దనపురోహితుఁగాంచి సం తసముతో స
పర్యగావించి యత్యంత భక్తి వివిధ
వాద్యనృత్తవినోద వై భవము మెఱయ. 41

వ. ఇవ్విధంబున మహోల్లాసంబుగాఁ జని యనంతరంబ శుభదివసనక్షత్ర
యోగయుక్తంబగు సమ్యఙ్మహూర్తంబున శుభలక్షణలక్షితుం డైన
శ్రీవల్లభదేవుని విష్వక్సేనాది నిత్యసూరి పరివార సమేతంబుగా విఖనస
సూత్రాగమోక్తంబునం బ్రతిష్ఠించి మఱియును. 42

గీ. వీరభద్రకుమారక విఘ్నరాజ
పార్వతీ నంది భృంగీశ భైరవ యుత
భవునిఁ దత్ క్షేత్ర పాలక పటిమ దనర
నిష్ఠతో దక్షిణదిశం బ్రతిష్ఠచేసి. 43

సీ. మరకత మణిమయ మహితాలయద్వార
చామీకరకవాట చంద్రకాంత
సోపానవేదికా సాలభంజీస్తంభ
సంభృతమంటప సముచితంబు
ప్రాకారగోపురా నీకవిచక్షణ
ధ్వజ పటాభి శ్రేణి భాసురంబు
కల్యాణచందనా గారతోరణకుడ్య
పాంచాలికాయంత్ర సంచయంబు

రాణ నిర్మాణ మొనరించి రథవితాన
హాటకాందోళికా గజహంసవాజి

వాహనము లొసఁగి నిఖిలోత్సవంబు లమర
వివిధవాద్యము లర్పించి ~ వినుతి మెఱయ. 44

గీ. చారు నవరత్న ఖచితసుజాతరూప
మంజుమంజీర కేయూర ~ మకుటహార
కటకకింకిణికాంచికా ~ కర్ణకుండ
లాంగుళీయా ద్యలంకారి ~ తాంగుఁజేసి. 45

చ. నగరకృతప్రతిజ్ఞుఁ డయి ~ నవ్యగృహాంగణసౌధవీధికా
ద్యగణితధాన్యకర్బుర స ~ మగ్రము సర్వజనప్రపూరితం
బుగ నొనరించె మఱి సుమతి ~ భూపతియుఱ రచియించినట్లుగా
నిగమచయ ప్రశాస్త్రక్రమ ~ నీయము కాకుళపట్టణాఖ్యమున్. 46

సీ. నిలయంబులను రత్న ~ నివహసమీచీన
మైనకవాటసం ~ ధాన మమర
వాచస్పతి సమాన ~ వాగ్వైభవవిచిత్ర
వేదశాస్త్రాభిజ్ఞ ~ వైదికులకు
బీభత్ససదృశ వి ~ భీషణ రణజయో
పార్జితులైనట్టి ~ బాహుజులకు
శ్రీశున కెనయన ~ సిరులఁ బెంపందు న
త్యూర్జితవాణిజ్య ~ [1]సర్జులకును
నపరిమితధాన్య కర్ష కకోహలవితాన
సంపదున్నతు లైనట్టి ~ చరణజులకు
నిత్యమాధవకైంకర్య ~ నిపుణమహిమ
కాపురంబగుకాకుళా ~ ఖ్యాపురంబు. 47

చ. అనుదినపక్షమాసయుగ ~ హాయనసర్వమహోత్సవంబులఱ
దనరి మృదంగవాద్యపటు ~ తాళవితానసుగానపద్ధతిఱ
వనజదళాక్షు సన్నిధి న ~ వశ్యము నర్తన కేళి కప్సరో
వనితలఁ బోలినట్టి బహు ~ వారవిలాసిను లుందు రప్పురిన్. 48

1. "కార్జు". సర్జు=వణిక్కు.

చ. చలదళ తింత్రిణీవకుళ ~ చంపక కేసర నారికేళవం
జుల కదళీతమాల వట ~ చూతకపిత్థక బిల్వ సాలజం
భల పనసాది భూరి తరు ~ వార వనావలు లప్పురంబుచెం
తల నిరువంకలం దనరు ~ నందనచైత్రరథంబులో యనన్. 49

క. సరసిజ కైరవ హంసో
త్కరకోకబకాది కలిత ~ గంభీరజలా
కరములు మూఁడును నాలుగుఁ
బరగుఱ దత్పురముచుట్టు ~ వార్ధులో యనగన్. 50

క. తత్తద్విధమున నొనరిచి
విత్తవ్యయమునకు నోర్చి ~ విఖ్యాతిమెయిఱ
మత్తారిరాటకదంబము
నత్తఱి విజిగీషుకాంక్షుఁ ~ డై యటమీఁదన్. 51

గీ. వల్లభస్వామి కతి భక్తి ~ వందనములు
పొందుగాఁ జేసి తదనుజ్ఞఁ ~ బొంది మఱియు
దండయాత్రాసముత్సాహ ~ తరగభీర
రణజయార్చిత నిస్సాణరావ మడర. 52

అనంతపాలుఁడు కాంచీపురమును జయించి విజయాంక శాసనమును స్థాపించుట.

సీ. కదలి హేమాద్రి సం ~ కాశంబు లైనట్టి
యతిశతాంగశ్రేణు ~ లభిగమింప
మేచకాభ్రావలి ~ సూచకం బైనట్టి
భద్రగజానీక ~ పటిమ దనర
గంధవహాంచిత ~ గమనంబులైనట్టి
సైంధవ సముదాయ ~ బంధురముగ
దంభోళిశకల సం ~ రంభాంగులైనట్టి
పటు పదాతిగ పరం ~ పరలు నిగుడ
వివిధ చతురంగసైనిక ~ వితతి గొలువ
దస్యుపరివార గర్వ వి ~ దారుఁ డగుచు

నాఖువాహనసహజ వి శాఖు కరణి
దండపాలుండు నాహవోద్దండలీల. 53

చ. అరిగియుఁ గాంచికాపురము నందలిమార్తుర నెల్లఘోర సం
గర విజిగీషువై తదధి కారులచే నరి గొంచు నచ్చటన్
స్థిరవిజయాంకశాసన ము దీర్ఘతరంబుగ నిల్పి మర్లి వే
గిరి కటకాభిధాన పురి కిం జనుదెంచె నుదంచితార్భటిన్. 54

శ్రీకాకుళేశుని మాహాత్మ్యమునకు నిదర్శనములు.

వ. అంత నిక్కడ. 55

శా. గంగాకూలముఁ బాసి శ్రీహరియు రం గత్తుంగ కృష్ణాసరి
త్సంగప్రాంగణభూమి కేఁగియు మను ష్యశ్రేణి సేవింప నీ
భంగిం గామితకామ్యదాయి యగుచున్ భాసిల్లి యెల్లప్పుడున్
శృంగారంబుగ దండపాలకమహా శిష్టప్రకారంబునన్. 56

గీ. చేయునట్టి నిత్య సేవలు గైకొంచు
భక్త సుప్రసన్న భావ మమరఁ
బంకజాక్షుఁ డెపుడుఁ బద్మా సమేతుఁడై
నిలిచియుండు నంత నెమ్మితోడ. 57

గీ. పుడమిలోపల నుత్కల భూభుజునకుఁ
గూఁతు రొక్కతె కలిగియుఁ గొడుకు లంత
లేకయున్న నిరంతర వ్యాకులమును
జెంది యిలుతీర్థముగ నటు చేర నరిగి. 58

మ. ప్రకటస్తోత్రము లొప్పఁ గాకుళపతిం బ్రార్థించి పుత్రార్థియై
యకలంకంబుగ వేఁడ నానృపుని స మ్యగ్భక్తికిన్ భక్తపో
షకుఁడైనట్టి జనార్దనుం డఖిల వి శ్వస్తుత్యుఁడై రాజపు
త్త్రికనుం బుత్త్రునిగా నొనర్చె నిజశ క్తిన్ విస్మయఖ్యాతిగన్. 59

గీ. మఱియు నొకనాఁడు సజ్జనమాన్యుఁడైన
దండనాథపురోహితు ధనముఁ జోరు

లపహరించుటయును మనోవ్యాకులమునఁ
గాకుళాధిపుఁ గూరిచి గారవమున. 60

క. నతి నుతు లొనరించుచు స
మ్మతితో ధ్యానంబుసే యు మహితద్విజు నా
శ్రితవత్సలుఁ డగు లక్ష్మీ
పతి యాప్రార్థనముచేతఁ బరమప్రీతిన్. 61

మ. అతిదూరాగతుఁడైన తస్కరుని న త్యంతవ్యథాయోగజ
క్షితుగాఁ జేసి యపహ్నవద్రవిణమున్ శీఘ్రంబుగాఁ గ్రమ్మరన్
జతనం బొప్పఁగ దెచ్చిపెట్టుటకు నై సర్గంబుగాఁ జేసి యా
శ్రిత రక్షామణి సర్వవేద్యుఁ డెఱఁగిం చెన్ దద్ద్విజశ్రోత్రికిన్. 62

వ. వెండియు నొక్క సమయంబున. 63

చ. నిరుపమపుణ్యశీల కమ నీయ శుభావహ విప్రభార్య శ్రీ
ధరునకు ధేనుదుగ్ధము లు దారత నెల్లెఁడఁ గాఁచి మంజు మా
సరసహితంబుగాఁగ నని శంబు సమర్పణచేయుచున్న భూ
సురునిమహిష్య నొక్కతెఁ జోరకుఁ డర్థి నపహ్నవించినన్. 64

క. వారలు ప్రార్థన చేయఁగ
గారవమున వానిఁ జూడఁ గనునట్లుగఁ దా
నారూఢిగ నెఱిఁగించి యు
దారత నిప్పించె మహిషిఁ దస్కరుచేతన్. 65

వ. మఱియు నొక్కకాలంబున. 66

క. పరిచారకుఁ డొక చామీ
కరపాత్రము బయల నునిచి కడు సందడి నే
మరియుండ నొక్క దుర్మతి
దరి దప్పియుఁ దస్కరించి తగఁ గొని చనియెన్. 67

చ. అది యొకచోట విక్రయన మర్థత లేక దురంతవేదనన్
మది భయ మంది వేగ నభి మానముతోఁ గొనివచ్చి క్రమ్మఱన్

నొడిఁగి ధరాప్రదేశమున నుంచి నమస్కరణం బొనర్చి దే
వ దురితకర్ముఁడన్ జడుఁడఁ బాలసుఁడన్ గృప నన్నుఁ గావవే. 68

క. అని యాంధ్రనాథు నీగతిఁ
గొనియాడి యనంతరంబ గోష్ఠంబుగ వాఁ
డును జనియె నిజగృహంబున
కనువుగ శ్రీకాకుళేశ్వ రాజ్ఞాభిజ్ఞన్. 69

వ. మఱియు నొక్కవిశేషంబు. 70

గీ. అత్యనాచారపరుఁడు వేశ్యాభుజంగుఁ
డై రమా వల్లభస్వామి కను దినంబు
నర్చ లొనరించు నం దొక యర్చకుండు
హృదయ మందున లజ్జా విహీనుఁ డగుచు. 71

వ. అంతట. 72

చ. శ్రీ విభుసేవ చేయుటకుఁ జిత్తము రంజిల నేఁగి యామహా
భూవరుఁ డొక్కనాఁ డచటి పూజలఁ జూచి తిరస్కరించి వే
పోవఁగ నాతనిం దఱిమి పూతచరిత్రకుఁ డైనయర్చకుల్
వావిరి నిత్య [1]కైంకరియ వైభవముల్ రచియింపఁ జేసినన్. 73

గీ. సంతతాచార సంపత్తి సహితముగను
పూజ గావింపగా మన స్ఫూర్తిచేత
వల్లభస్వామి యా నృపుస్వప్నమందు
హర్షముగ నేఁగి యిట్లని యానతిచ్చె. 74

క. నృపపుంగవ, మద్భక్తుల
కపవిత్రత గలదె నాకు నతఁడే హితుఁ డా
నపచితిఁ గావించుట కనఁ
గృప నతనిన్ మగిడి కూర్చెఁ గేశవుమహిమన్. 75

1. ‘కైంకర్య’ అనుటకు ‘కైంకరియ’ అని కవి యుపయోగించియుండును.

క. పతితానుపావనంబులు
సతతం బాంధ్రాధినాథు సచ్చరితంబుల్
నుతియింప నద్భుతంబులు
హితులకు నత్యంతముక్తి హేతుకరంబుల్. 76

గీ. ఇవ్విధంబునఁ గాకుళాధీశ్వరుండు
భక్తజనసేవ్యుఁడై ముక్తిపదనివాసు
కరణి సంతోషచిత్తుఁడై ధరణిమీఁద
శ్రీసతీ సంయుతముగ వేంచేసియున్న. 77

వ. ఇట్టి విష్ణుపురోత్తమం బన నొప్పు శ్రీకాకుళభర్తసన్నిధియందు. 78

మ. జను లాషాఢవళక్షపక్షహరివాసం బందు శ్రీస్వామి న
ర్చన గావించి మహోత్సవంబు రచియించం దృప్తుఁడై వారు కో
రిన కోర్కుల్ కృపసేయుచుండు హరిదారిద్ర్యఘు సంహారికాం
చన పీతాంబరధారి భూరికరుణాసంచారి దైత్యారియున్. 79

వ. వెండియు. 80

మ. అతుల శ్రావణ కృష్ణపక్షయుత సమ్యక్కృష్ణజన్మాష్టమిన్
దతనాదాన్విత గీతవాద్యములచే తద్గంధపుష్పాద్యలం
కృతు లొప్పంగ సపర్యచేసిన హృషీకేశుండు సంతుష్టుఁడై
యతి కృత్పాపము లెల్లఁబాపి హృదయాహ్లాదం బొసంగున్ దయన్.

చ. మఱియును గార్తికాఖ్య శుభమాసము పాండురపక్షమందు శ్రీ
హరిదివసంబునన్ ఘనభవార్ణవ తారక యానపాత్రమై
పరగిన యిందిరా రమణు భక్తి నమస్య లొనర్చి మానవుల్
దురిత విదూరులై తుది నధోక్షజ లోకముఁ గాంతు రిమ్మగన్. 82

గీ. మనుజు లెవ్వరైనఁ గార్తికమాసమందు
శ్వేతపక్షాంచిత ద్వాదశీ దినంబు

కాకుళేశ్వరుఁ బూజింప । ఘనత మెఱసి
మోక్షసంప్రాప్తు లగుదురు । ముద మెలర్ప. 83

చ. తరణియుఁ జాపసంక్రమణ । తంబగు మాసమునందుఁ గాకుళే
శ్వరునకు ధూపదీపములఁ । జారుసుమంబులఁ బూజచేసి చా
మరధవళాతపత్రమణి । మండనమండితుఁ జేసియున్ మనో
హరముగ ముద్గభక్తపర । మాన్నము లర్పణ చేయువారికిన్. 84

గీ. సంశయంబులేదు । జగదీశుఁడగు రమా
వల్లభుండు వారి । వాంఛలెల్ల
సఫలితంబుచేయు । సర్వ సర్వంసహా
రక్షకుండు దనుజ । శిక్షకుండు. 85

క. మకరాయనకాలంబున
నకలంకోద్యానవన స । మాశ్రియుఁ గడునం
దకధరు నిరుపమ భక్తిని
సుకృతాత్మకు లెవ్వరైనఁ । జూచెద రేనిన్. 86

గీ. కలుష నిర్ముక్తులై యతి । కౌతుకమునఁ
బొదలి పిమ్మట నిర్వాణ । పదముఁ గాంతు్ర
కాకుళాధిప మహిమ నే । కాంతభక్తు
లాత్మ నుతియింప శ్రీహరి । హర్షమునను. 87

వ. అధికంబుగా ననుగ్రహించు నివి మొదలగు సమస్త పుణ్యదినంబులయందు హృషీకేశు నారాధించు మర్త్యు లిహంబునం దనుదినభోగభాగ్యసంపద్వైభవంబులం బొదలి యనంతరంబ శరీరావసానసమయంబున నిత్యముక్త సేవితంబగునట్టి వైకుంఠపద ప్రాప్తు లగుదు రనిన విని మునులు సంతుష్టాంతరంగులై రంత సూతుండు మఱియు నిట్లనియె. 88

క. నిరతము నీగతి సంవ
త్సరములు మాసర్తు పక్ష । సకలదినములన్
వరుస సమర్చన లలరన్
తిరుకల్యాణోత్సవం బుదీర్ణత వెలయున్. 89

వ. అది యెట్లనిన. 90

ఉ. వాహన యాగశాలలు వి । వాహ సుఖోచితరత్నమంటప
ప్రాహిత రత్నకుడ్య నవ । రంగ కవాట వితానగోపుర
శ్రీహరి మందిరాంగణ వి । చిత్ర నవధ్వజ సత్రగేహ సం
దోహసుతోరణాదు లతి । తోరముగా రచియింపఁ జేసియున్. 91

క. గిరి సదృశతర శతాంగో
త్కర కరిచయ తురగశత ప । దాతిగ సేనా
పరివృతులై చని కాకుళ
పురగోపురమందు నృపులు । పొరిఁబొరి ధరణిన్. 92

గీ. విడియ నియమింప సైనిక । వితతి యలరు
రంగదభ్రంకషోర్మి వా । రాశికరణిఁ
బటకుటీర సితధ్వజ । బహుళమనుజ
హలహలధ్వను లెసఁగఁ గా । హళలు మొఱయ. 93

వ. అంత. 94

ఉ. కోరిన పప్పు బియ్యములు । కూరలుఁ గాయలు నాజ్యతైలకా
శ్మీరపటీర చూర్ణ నవ । చిత్రపటంబులు ఖండశర్కరల్
నారికెడంపుబోళ లద । నంబుగఁ గంచ బిడారు డొక్కల్ బిం
డారము లుల్లసిల్లు నిబి । డంబుగ నేత్రమహోత్సవంబుగన్. 95

ఉ. అంతట సహ్యజా సరి దు । దంచిత తీర్థకృతావగాహు శ్రీ
కాంతుని యోగ్యయానగతు । గా నొనరించియు భద్రమంటపా
భ్యంతర సీమ చారుమణి । హాటక శోభిత సింహపీఠి వే
దాంతవచోవిలాస వసు । ధామరకోటి భజింపఁ బెంపుగన్. 96

క. ఆక్షీణ విభవ మెసఁగ వి
లక్షణ వాద్యప్రభేద లాస్యము లలరన్
లక్ష్మీకళ్యాణాత్మక
దీక్షం బాంచాహ్నికాను దిన శుభ మొనరన్. 97

మ. కలమాన్నంబు నపూపసూపఘృతాం గారప్రసూపాది భు
క్తుల సంతృప్తులఁ జేసి విప్రజనసం దోహంబులం బొందుగా
నలజైత్రంపువళక్షపక్షతిరుక ల్యాణోత్సవం బర్థి ది
గ్వలయఖ్యాతిగఁ జేయఁగా హరిశతాం గప్రాంగణారూఢతన్. 98

సీ. హాయలుగా నచటిచై త్రోత్సవ సమయంబు
నందున నంత బ్ర హ్మాండనాథుఁ
డాద్యంతశూన్యుండు హరవిరించ్యర్థితుఁ
డగు రమావల్లభుఁ డతులమహిమ
నుదయాద్రిమీఁదఁ బ్ర ద్యోతనుకై వడి
రత్నసానుమనోహ రమ్యమైన
రథముపై శోభా వి రాజితంబుగ సిత
చ్ఛత్ర ధ్వజాంచిత చామరములు
మెఱయ వేంచేసి జనపరం పరలు పొగడ
వందిమాగధకోటి కై వార మమర
గాననృత్యవినోద సం తాన వివిధ
భూరి భేరీనినాదముల్ భోరుకలఁగ. 99

సీ. సురభిచంపక తైల పరిషి క్తరంజిత
కరదీపికాసము త్కరము వెలుఁగ
స్వరయు క్తఋగ్యజు స్సామ గానంబుల
బ్రాహ్మణశ్రేణులు భజనసేయ
మాళవ నేపాళ మలయాళ పాంచాల
చోళ భూపాలకుల్ సురటు లిడఁగ

GOVERNMENT ORIENTAL MSS LIBRARY
20 OCT 1943
TRIPLICANE P.O. MADRAS

కటక కళింగాంగ కాశ్మీర పతులు హ
స్తములతో నాలవ ట్టములు పట్ట

గీ. సకలజనరంజనీయ సం చార విరళ
వైఖరికి నగ్రతలమున వలను మిగుల
మాటికిని వేత్రహస్తు లా ర్భాటముగను
దెరపి గావించుచును బరా బరులు సేయ. 100

ఉ. రంగులుమీఱు చొక్కపుఁ జె రంగులఁ జీరలు బెళుకు పింజలున్
రింగులు వారఁ గట్టి బవి రెల్ గొలుసుల్ మొదలైనజాళువా
బంగరు సొమ్ములంగముల బాగుగఁ దాలిచి మేళయుక్తవా
రాంగన లుర్విపై నభిన యంబున నాడ వినోదవైఖరిన్. 101

ఉ. రాజపథంబునం జనఁగ రాజనిభానన లప్పురంపు వి
భ్రాజితసౌధవీధి నను రాగము లుప్పతిలంగ నెక్కి నీ
రాజనభాజనంబులు క రంబుల రంజిల నొప్పు దేవతా
రాజి విమానరాజముల రత్నపుటారతు లెత్తిరో యనన్. 102

చ. నగరపురంధ్రు లెల్లెడఁ బు నఃపున రుత్సవవేళలందునన్
సొగసుగ మేడలం బొలిచి శుభ్రితరాక్షత పుష్పమౌక్తికా
ద్యగణితమైనసేసలు న యంబునఁ జల్లఁగఁ జూడ నొప్పునీ
పగిదివిమానయానసుర భామలపువ్వులవానకైవడిన్. 103

ఉ. ఇందు నిభాస్య లుప్పరిగ లెక్కి గవాక్షల నిక్కి చూచుచో
నైందవఖండమౌళు లయి యం గన లచ్యుతసేవ కేఁగి గో
విందుని రెండుపార్శ్వముల వియ్యపు మేళముల న్వహించి రన్
చందము దోఁచెఁ జక్రధరు సన్నిధిసౌధము లద్భుతంబుగన్. 104

ఉ. కొందఱు మందగామినులు కుంఠితమంగళరంగవల్లికా
సుందరభిత్తిభాగపరి శోభితతోరణపార్శ్వభూము లం
దందము మీఱ మౌక్తికపు టారతు లర్పణసేయు టొప్పుఁబౌ
రందరభామ లెల్ల పరి రంభణకేళికి వేడిరో యనన్. 105

ఉ. హారవిభూషణాంబర చ యాద్యకలంకపరిష్కృతాంగులై
వారిజనేత్ర లిర్వు రొక వంకఁ గనుంగొనఁ బొల్చి రాబహి
ర్ద్వారము చెంత నంచిత భు జాంతర భాజనయుగ్మరంజిత
స్ఫారకుచద్వయ ద్విగుణ భర్మఘటంపునివాళులో యనన్. 106

మ. అరవిందాక్షియొకర్తు పాండురపటీ రాలేప మైనంతటన్
హరి యేతేరఁ బ్రపత్తి హస్తములఁజే యం గన్గొనం బొల్చె ని
ష్ఠురతత్పీనపయోధరద్వయ మనే సుస్వర్ణఖర్జూర క
ర్కరికాకుంభయుగంబు కానిక యొసం గం దెచ్చెనో నా వెసన్. 107

ఉ. అంగన లాగృహాంగణము లందుఁ గనుంగొన నిల్తు రట్లు శ్రీ
రంగదురంబు సామి శిబి రంబులకేఁగెడు వేళఁ దత్పుర
ప్రాంగణ వాటికాతలము లందు విచిత్రముగా రచించి యీ
సంగతి రంగుగా నిడిన చక్కని బంగరుబొమ్మలో యనన్. 108

ఉ. చక్కని మోహనాంగి యల జవ్వని చివ్వన లేచి నవ్వుచున్
నిక్కుచు మ్రొక్కుచుం దను వి నిర్మలకాంతులు పర్వ గర్వపుం
జక్కవదోయిఁ బోలెడి కు చద్వయముం గరు పారఁ దారుచుం
దక్కుచు వచ్చె నొక్కవని తామణి తామరసాక్షు డాయగన్. 109

ఉ. తెల్లనిచీరగట్టుక ర తిక్రియ కాయిత మైనయట్లు గా
నల్లనఁ జిన్నిచన్గవ నొ యారపుఁబయ్యెదఁ దూఁగ నబ్జుమే
నల్లుని నల్లగల్వపువు టమ్ము విధమ్మున వల్పు గుల్కగా
నల్లనిమేనితో నలరె నాతియొకర్తు సమీపవర్తియై. 110

ఉ. చాన యొకర్తు చన్నుగవ సందునఁ బయ్యెద నివ్వటిల్లుత
త్పీనపయోధరద్వయము పిక్కటిలన్ వెసఁ గంచుకంబునన్
గానఁగ నయ్యె నాహరికిఁ గానుక దెచ్చుదదీయయావనో
ద్యానవనోచితాతిగమ తంగజజంభల సత్ఫలాకృతిన్. 111

చ. కులుకుమిటారి గబ్బి చను గుబ్బలకోమలి యొర్తు ధూర్తతన్
వలిపపురైకపై జరుగు వాటముగా వలెవాటుపైఁట కొం

గలర మురారిఁ గన్గొన ర యంబున రాఁ గుచయుగ్మ మయ్యెడన్
వల నిడి తెచ్చుజక్కవగ వం దలఁపించు మనోహరాకృతిన్. 112

చ. మగువలు కొంద ఱల్లెడల మాడుగులన్ వసియించి గుంపులై
జగదభివంద్యుఁడైన హరి చందము పొందుగఁ జూచి నెమ్మదిన్
బొగడఁ దొడంగి రీగతి న భోమణి జృంభితకాంతిజాలునిన్
నగధరుఁ బద్మనాభు సుగు ణాంబులుఁ బల్మరు నుగ్గడింపుచున్. 113

దశావతారములు

ఉ. చామ యితండు తామరస సంభవునిం గికురించి నైగమ
స్తోమ [1]మలిమ్లుచుం డుదధిఁ జొచ్చినఁ దా మగమీనురూపమై
సోమకుఁ ద్రుంచి యానలిన సూతికిఁ దెచ్చి తదీయఋగ్యజు
స్సామములు న్నథర్వణ ము సంగెను దొల్లి యుదారవైఖరిన్. 114

మ. అమృతాపేక్షను దేవదానవులు దు గ్ధాబ్ధిన్ మహామందరా
గముఁ గవ్వం బొనరించి వాసుకి నమో ఘస్థైర్యతన్ రజ్జుగా
సమరం జుట్టి మథింపఁ దద్గిరి భరం బై యాఁగఁలేకున్నఁ దాఁ
గమఠాకారముఁ బూని తాల్చెఁ జరమాం గంబందుఁ గంజాననా. 115

చ. పుడమియుఁ జుట్టఁ జుట్టుకొని పోవఁగ నాతపనీయనేత్రునిన్
బొడ వడఁగించ వే సవన పోత్రియునై రభసం బెలర్ప మున్
జలనిధిఁ జొచ్చి యాతఁ డతి సాహసశాలి సురానుకూలుఁడై
తడయక కొమ్మునన్ ధరణిఁ దాలిచి క్రమ్మర నుద్ధరింపఁడే. 116

చ. వెరవక ఆతికంబమున వెల్వడి దివ్యులు సన్నుతింపఁగా
నరహరివేషధారి యయి నాలి నతం డతినిష్ఠురంబునన్
బొరలు తఱిన్ హిరణ్యకశి పున్ నఖరోగ్రతరాసిధారలన్
బొరిగొని తత్తనూభవునిఁ బ్రోచె ననూనపరాక్రమంబునన్. 117

1. క. మువల్లభుండు, చ. మమలివల్లభుండు.

ఉ. వారిజనేత్రి తొల్లి సుర । వర్యునకై బలిచక్రవర్తినిం
జేరి పదత్రయం బవనిఁ । జిత్తము రంజిల వేఁడి యామహా
దారురసాతలంబునకుఁ । దాఁచిన వామనదివ్యమూర్తి నిం
డారఁగ నాక్రమించె నభి । యాతివిఘాతి జగత్ప్రపూర్ణుఁడై. 118

చ. ఇరువది యొకమాఱు వసు । ధేశవరేణ్యుల గండ్రగొడ్డటన్
బోరిఁ బరిమార్చి తద్రుధిర । పూరము నైదునదంబులై తగన్
ధరణి నొనర్చి దేవపితృ । తర్పణముల్ రచియించినట్టి యా
పరశువహాభిరామతను । భాసితుఁడై నతఁ డీతఁడే సుమీ!. 119

ఉ. చందనగంధి శౌరిగుణ । సంగతు లద్భుతరీతులౌ దశ
స్యందననందనుండయి ర । యంబునఁ గానలకేఁగి జానకీ
సుందరిఁ గోలుపోయి రణ । శూరకపిప్రకరంబుఁ గూర్చియున్
బొందుగ వార్ధి గట్టి శర । పూరముచే దశకంఠుఁ ద్రుంపఁడే. 120

చ. కరమున లాంగలం బమరఁ । గాళియభేదికి నగ్రజన్ముఁడై
సురభులఁ గాచి బాల్యమునఁ । జొక్కపు గోపనితంబినీసము
త్కరపరిరంభకేళిఁ దగి । దైత్యసమూహముఁ ద్రుంచి హస్తినా
పురిఁ బెకలించె నీ పురుష । పుంగవుఁ డద్భుతవిక్రమంబునన్. 121

చ. చలదళకోటరంబునఁ బ్రి । సన్నత నొందియు బౌద్ధభావనా
బలమున రాక్షసాంగనలు । భగ్నతరవ్రతజాలు లౌటగా
నలరిచి మార్గణాకృతియు । నై త్రిపురంబులు నొక్కపెట్టునం
గెలిచెఁ దదీయసాహసము । కేవలమే వివరింప మానినీ. 122

చ. కలికి తురుష్కరాణ్ణికర । గర్వ మడంప హయాధిరూఢుఁడై
మెలఁగుచు మార్తురం గెలిచి । మేదినిఁ దొల్లిటిభంగి ధర్మముల్
నిలుపఁగలం డితండు కమ । నీయ గుణాకరు డబ్జనేత్రుఁడు
జ్వలకనకాంబరుండు రిపు । జాలనిబర్హణశౌర్యధుర్యుఁడై. 123

మ. లలనా, యాతఁ డనంతపాలకునిపా । ర్లన్ బాలవిప్రక్రియా
కలనాటంభత భూమిదాన మడుగం । గారుణ్యుఁడై యియ్యఁ భూ

తలదానంబు పరిగ్రహించె నిల న । ద్ధాత్రీశుభాగ్యంబు పెం
పలరం గాపుర మీపురంబు రమణీ । యం బయ్యె నం చెంచఁగాన్. 124

లక్ష్మీ శ్రీహరుల వాదము.

చ. విభవ మెలర్పఁ జక్రి తిరు । వీథులఁ కేఁగి జగజ్జిగష స
ద్రభస మహార్భటిం దిరిగి । రా నపు డాధ్వని యాలకింపఁగా
నభినవగీతవాద్యనట । నాదివినోదపటిష్ఠుఁ డో స్వయం
ప్రభు వని తోఁచి లక్ష్మియుఁ గ । వాట నిబంధన దండన ప్రథన్. 125

క. ప్రణతరుచిరాంగ నారా
యణ దోరంతర నిరంత । రాశ్రయ యగుచున్
బ్రణయామర్షణమున స
ద్గుణవతియగు చెలిమికత్తె । తో నిటు పలికెన్. 126

ఉ. ద్వారసమీపభూస్థలి న । దభ్రతరార్భటిభేరికానుభాం
కారనినాదభైరవము । గాఁ బరివారమహాజనంబుతోఁ
జేరఁగ వచ్చి నిల్చిరి వి । చిత్రము వా రెవ రిట్లు రాత్రి రాఁ
గారణ మేమి యం చడిగి । గ్రక్కున నాకు నెఱుంగఁ జెప్పుమీ! 127

వ. అని నియమింప నచ్చేటికిం జని వారలతో నిట్లనియె. 128

ఉ. రాయ మహానుభావ యప । రాతిరి లోకభయంకరంబుగా
నాయుధపాణు లయ్యు నభి । యాతిపరంపరఁ బెం పణంప వి
చ్చేయుటగాక యంచు మదిఁ । జింతిలి నిన్నడుగంగఁ బంపె నీ
చాయ విరోధు లెవ్వ రని । సంశయ మెత్తి రమావధూటియున్. 129

వ. అనిన శ్రీహరి యిట్లనియె. 130

ఉ. వారిజగంధి దిగ్విజయ । వైఖరి లోకచయంబునందు బృం
దారకవారయుక్తముగ । నారదతుంబురగీయమాన సం
చారుఁడ నౌ టెఱింగియును । సాగరజాధవు నన్ను నాఁగి యీ
చేరిక రాయబారము వి । చిత్రముగా రచియింప నేటికిన్. 131

వ. అనిన శ్రీదేవి యిట్లనియె. 132

ఉ. కైరవబాంధవున్ విడని | కౌముదిచాడ్పున మేఘయుక్తశృం
గారతటిద్విభాతిఁ గుతు | కం బలరం భవదీయచారువి
స్ఫారభుజాంతరాశ్రయముఁ | బాయని నన్నిటు నిల్పి రాత్రిసం
చార మొనర్చు టేమి కడు | జాగుగ నిట్లు జనార్దనాహ్వయా. 133

వ. హరి యిట్లనియె. 134

ఉ. సుకరముగా ప్రవేశమగు | సూరిజన స్తవనీయ నన్ను నే
టికి బహు తర్జనంబులఁ గ | డింది వివర్ణత చూచి దేవతా
ప్రకరయుతంబుగా బయట | వాకిట నిల్పి మదీయసేవకా
నికరము లెల్ల నించుక గ | ణించక తాపనసేయు దిందిరా !. 135

వ. శ్రీదేవి యిట్లనియె. 136

ఉ. కాముకవృత్తి నింత కని | కారము లేక భవత్ప్రసేవక
స్తోమయుతంబుగా రజని | దొంగలు ద్రిమ్మరునట్టి ప్రొద్దునం
జామరు రీతిగాఁ దిరిగి | పాయని కూరిమితోడ వచ్చి తౌ
నేమము గల్గు నీదు కర | ణీయము తేటపడన్ జనార్దనా ! 137

వ. హరి యిట్లనియె. 138

ఉ. పాతకులన్ వధించి నిర | పాయముగా నిల సజ్జనౌఘముం
బ్రీతి దలిర్పఁ బ్రోచి యభి | వృద్ధిగ ధర్మము నిల్పఁ గోరి వి
ఖ్యాతిగఁ బుట్టెదన్ బ్రతియు | గంబున నెప్పుడు దుష్టరాక్షస
వ్రాతముతోడ యుద్ధ మొన | రన్ బహుకాలవిలంబ మయ్యెడిన్. 139

వ. శ్రీదేవి యిట్లనియె. 140

చ. శిరమున నావహిల్లు తుల | సీసముదంచితసౌరభంబు మీ
యురమున శ్రీ సుగంధ మగు | చుండును దేవరకుక్షిలో జగ
ద్భరణనితాంత వాసనలు | తావకనాభివిధాతసౌరభం
బిరువుగఁ బాదపద్మముల | నేర్పడుఁగా నిగమాంతవాసనల్. 141

గీ. అట్టి నీతీరు మేనియందనఘచరిత
గంధమృగ నాభికాపుష్ప | కలితముగను
పరిమళించుట దేమొకో | భాసురముగ
వింతలయి తోఁచు మదికి న | త్యంతముగను. 142

వ. హరి యిట్లనియె. 143

చ. దుష్టనిశాచరేంద్రుల నె | దుర్కొని భండనసీమలోన నా
కష్టుల నందఱం దునిమి | కౌతుక ముప్పతిలంగఁ జేయఁ దా
మిష్టతరంబుగా సుర ల | నేకవిధంబులఁ బుష్పపూగముల్
వృష్టి యొనర్ప నయ్యె నభి | వృద్ధిగ వాసన నిందిరాసతీ !. 144

వ. శ్రీదేవి యిట్లనియె. 145

చ. సురుచిర పూర్ణచంద్రుగతి | సొంపగు మీముఖమండలంబు నే
డరయ హిమాంబుశీకర చ | యంబునఁ దోఁగు కుశేశయంబు నా
జిరుచెమ టావహిల్లుటకుఁ | జిత్ర మి దే మొకొ జారచోరశే
ఖర కపటప్రవీణగుణ | కౌశల కేశవ నందశైశవా ! 146

వ. హరి యిట్లనియె. 147

చ. గమనశతాంగ ముద్ధతము | గాఁ జనునప్పుడు చామరాతప
త్రములు వహించువారు ననుఁ | దార్కొని కూడఁగలేక పిమ్మటన్
గ్రమమున నిల్పగాత్రమున | రాత్రి సమీరము సోఁకకున్న నీ
చెమటయు నంకురించె సర | సీరుహసద్వదనా నిరంజనా !. 148

వ. శ్రీదేవి యిట్లనియె. 149

ఉ. బాలశశిప్రభన్ మదన | భాసురచాపశిఖాభవక్రరే
ఖాలలితంబులై మృదుల | గాత్రము కింశుకపుష్పసామ్యకీ
లాలము లుల్లసిల్ల బహు | ళంబుగ నీనఖరాగ్రరేఖ లే
లోలితమయ్యెఁ దామరస | లోచన యానతి యిమ్ము సమ్మతిన్. 150

వ. అనిన శ్రీహరి యిట్లనియె. 151

చ. అడవులయందుఁ జెంది మృగ ॰ యారతి భూరుహకుంజపుంజముల్
తడయక చొచ్చి వచ్చుతఱి ॰ దాఁకినమంద్రసకొంకిముండ్లచే
నొడలున జీర లయ్యె నఖ ॰ రోగ్రకృతంబులు గావు కాయమే
ర్పడఁ గనుఁగొంటివేని యప ॰ కీర్తి మనంబును జెంద దిందిరా. 152

వ. అనిన శ్రీదేవి యిట్లనియె. 153

చ. అరయఁగ మౌక్తికానికట ॰ మందు వసించిన విద్రుమంబు నా
దరహసిత ప్రదీప్తమగు ॰ తావకబింబఫలాధరంబు ని
ష్ఠురతర కీరచంచుపుట ॰ చుంబితపల్లవరేఖఁ బొల్చు సుం
దర రదనక్షతవ్రణ యు ॰ తంబుగ నేమికతంబొ తెల్పుమా ! 154

వ. శ్రీహరి యిట్లనియె. 155

చ. సురసముదాయమాన్యము[1] వ ॰ చో పరుషాసురసైన్యదైన్యముల్
బరువడి నొందఁజేయుశశి ॰ భాసుర పాండుర పాంచజన్యముల్
ఉరవడి నొత్తి యూఁద నధ ॰ రోష్ఠతలంబున నిట్లు గంట్లుగా
నొరసిన యట్టె నొక్కు-, లివి ॰ యోకలశాంబుధికన్యకామణీ !. 156

వ. శ్రీదేవి యిట్లనియె. 157

క. హరినీల నిభశ్యామల
తరసుందర తావకాచ్ఛ ॰ తనువందున సు
స్థిరకాశ్మీర హరిద్రా
స్ఫురితాంకము లేమొ ॰ పురుషపుంగవ చెపుమా ! 158

వ. హరి యిట్లనియె. 159

క. వికచారవిందహల్లక
నికరాకర నికటభూమి ॰ నిలిచినయెడల్
ప్రకటముగ మారుతాహతి
నకలంక ప్రసవరజము ॰ లంటె శుభాంగీ ! 160

1. "వచోఽపరుషా" వచఃపరుష అనుటకు కవి "వచోపరుష" అని వాడియుండె నేమో !

వ. శ్రీదేవి యిట్లనియె. 161

గీ. పుండరీక నిభంబులై ॰ భువనమోహ
నంబులైనట్టి మీ నయ ॰ నంబు లిప్పు
డరుణకాంతి [1] యుతంబులు ॰ నగుట కేమి
కారణంబు సుధాబ్ధి సం ॰ చార చెపుమ !. 162

వ. హరి యిట్లనియె. 163

ఉ. వనజదళాక్షి దైత్యపరి ॰ వారమునెల్ల నమర్షణంబుచేఁ
గనుఁగొన నయ్యె నీ యరుణ ॰ కాంతి మదీయ విలోచనంబు లీ
యనువుగ నున్నరీతియు య ॰ థార్థతరంబుగ సాక్షిరూపణం
బును రచియింతు నింకఁ దల ॰ పోయక నమ్ముము నెమ్మనంబునన్. 164

వ. శ్రీదేవి యిట్లనియె. 165

చ. జగములకెల్ల సాక్షి వయి ॰ సర్వమయుండవునైన నీకునున్
[2]దగవగుసాక్షి యెవ్వ రిలఁ ॰ దామరసాక్ష యెఱుంగఁ జెప్పుమా
మగువలు ముగ్ధలౌదు రను ॰ మానము మానుపు మన్న నా సమీ
పగు లగు నింద్రుఁ జంద్రుని న ॰ భస్వ దనంగుల నుగ్గడించినన్. 166

వ. శ్రీదేవి (మఱియు) నిట్లనియె. 167

చ. చపలత నర్ధరాత్రికడ ॰ సంయమివర్యునిపంచఁ జేరి నీ
చపుఁగృకవాకుచందమున ॰ శబ్ద మొనర్చియు గౌతమాంగనన్
గపటము చేసి కూడెనటు ॰ గాక జగం బెఱుఁగంగ గోత్రభే
దపునటకుండు నీకుఁ దగు ॰ తథ్యపుసాక్షి బిడౌజుఁ డచ్యుతా ! 168

చ. జనకుని వెల్లఁబుచ్చి సహ ॰ జాగ్రహవాటికిఁ జేటొనర్చి వం
చన గురుపత్నిఁ జెందియు ని ॰ శాచరుఁడైన కళంకదేహి పు
ట్టిన సుతుతోడ వైరము క ॰ డిందిగఁ బూనుచునున్ బ్రదోష మం
దున నవతారమైన బహు ॰ దోషి నిశాపతి సాక్షి కర్హమా. 169

1. చ. క్షమన్వితంబులగు 2. దగియగుసాక్షి.

వ. మఱియు గంధవహా నిందితంబు. 170

ఉ. చంచల రీతి లోకపరి । చారకవృత్తి సమస్తమానినీ
వంచకుఁడయ్యు మర్మము ల । వశ్యము లంటుచు నుండుఁ గానరా
వించుకయైన సద్గుణము । లీతనియందు గణింపఁ గంచుకీ
సంచయభుక్తమై తనరి । చావక చిక్కి సమీరుఁ డారయన్. 171

ఉ. వావిరిఁ బూవుటమ్మలను । వారక చెల్లెలుఁ దల్లికూఁతురుల్
భావముఁ దక్కి యెల్లపుడు । పాలసువృత్తిని నేర్చుచుండి యా
పోవక మానభంగ మయి । పోడిమి లేక చరించు నీగతిన్
వావి యెఱుంగనేరని వి । వర్ణుఁడు భావజుఁ డెన్నిభంగులన్. 172

క. కొరగాని యట్టి కుహనా
పరివారము మీకుఁ గలదు । బహుసాక్షికి భా
సురముగ నెల్లపు డదియే
వెరవుగ నటియించుమా వి । వేకధురీణా !. 173

వ. హరి యి ట్లనియె. 174

ఉ. శతమఖముఖ్యులైనబహు । సాక్షులనెల్లఁ దిరస్కరించి ప
ల్కితి వీక నెద్ది యైనఁ బరి । కింప నుపాయ మెఱుంగరాదు స
మ్మత మగునట్లుగా నొక ప్ర । మాణ మొనర్చెద నన్న నప్పుడున్
జతురతరాప్రమేయగుణ । శాలివి నీపరిమాణ మెట్టిదో. 175

వ. హరి మఱియు ని ట్లనియె. 176

చ. సలిలభరప్రవాహమున । సత్యమునల్పెద జాతవేదకీ
లలవడిఁ జొచ్చి నేను మృదు । లంబుగ వచ్చెద ఘోరసర్పముల్
వలనుగఁ గేలఁ బట్టెద ధ్రు । వంబుగ నమ్మిక దోఁచునట్లుగా
సలిపెద బాస చంద్రసహ । జా జలజాయతచారులోచనా !. 177

వ. శ్రీదేవి యి ట్లనియె. 178

ఉ. వారిధి మధ్యమందిర మ । వశ్యము నొంది దవానలంబునన్
బారణచేసి క్రూరతర । పన్నగరాట్పరితల్పమందునన్
ధీరతఁ బవ్వళించుటయు । దేవరవారికి నైజకృత్యముల్
గారడి చూప నేమిటికిఁ । గాంతలచెంతల వింతగా హరీ ! 179

వ. అనిన హరి యి ట్లనియె. 180

చ. సరసిజపత్రనేత్రి నెర । జాణవు నీవు నసత్యముం దిర
స్కరణమొనర్చి పల్కినను । సాహసవైఖరి దూఱితౌ బళీ
పరుషతరాంతరంగలు కృ । పారహితల్ తరుణుల్ తలంప వే
గిరముగ నీదు కోర్కె యెఱిఁ । గింపుము తద్విధ మే నొనర్చెదన్. 181

వ. అనిన. 182

ఉ. శ్రీపతి నాదరంబునఁ గు । శేశయమిత్రునిఁ గర్మసాక్షి ను
ద్దీపితలోకలోచనునిఁ । దిగ్మకరున్ భువనాప్తు వేదవి
ద్యాపరిచర్య నర్యము న । హఃపతి సాక్షి యొనర్పుమీ తిరు
క్కాపులు పుత్తు నంచుఁ బలు । కన్ హరి హ్లాదకటాక్షవైఖరిన్. 183

ఉ. భావమునం దలంచినవి । భాకరుఁ డేఁగఁగఁ దూర్పునెఱ్ఱగాఁ
గావిరిపాఱ నంతట శు । క ప్రకరార్భటు లుల్లసిల్లఁగాఁ
గోవెల నెల్లెడం జెలఁగి । కూయఁగఁ బుష్కరగేహ చయ్యనన్
గావలివారినిం బిలిచి । కాపులు దీయ ననుజ్ఞ యిచ్చినన్. 184

వ. అంత. 185

క. రాజప్రేరిత లైపుర
రాజానన లెల్ల దేవ । రాజున కొగి నీ
రాజనము లొసఁగి పూవులు
లాజలు నక్షతలుఁ జల్లి । లాలనచేయన్. 186

క. పొలయలుక మాని యొయ్యనఁ
గలుముల జవరాలు విభునిఁ । గన్గొని కొతూ

హాల మలరఁ గలసి కాంతుఁయుఁ
దళుకొత్త వినోదరీతి ¦ దనరఁగ మఱియున్. 187

సీ. శ్రీకాకుళాహ్వయ ¦ క్షేత్రంబునందున
రచియించు సుకృతంబు ¦ రమ్యముగను
కొంచెమైననుగోటి ¦ గుణితమై యొప్పంగ
నచ్చటఁజేసిన ¦ యఘములెల్ల
నప్పుడె నశియించు ¦ ననుమానమేలేదు
హరికృతంబులు విన ¦ నఘహరములు
ఈ ప్రకారంబున ¦ నెసఁగు కాకుళపతి
మాహాత్మ్యమనెడి ¦ యామహితమైన

వల్లభాభ్యుదయ మిది ¦ వలను మిగుల
వినినఁ జదివినవారికి ¦ విభవయుక్తి
నాయురారోగ్యసంపద ¦ లతిశయిల్లు
నిందిరానాథుకరుణఁ ¦ జెన్నొంది యెపుడు. 188

మ. హరినారాయణవాసుదేవ నరసిం ¦ హానంద గోవింద శ్రీ
ధర దామోదర చక్రపాణి యనుచుఁ ¦ ధ్యానంబుఁగావించు న
న్నరజాలంబున కిష్టవస్తుఫలసం ¦ తానం బొసంగున్ దయా
పరుఁ డాద్యంతవిహీనుఁ డచ్యుతుఁడు గీ ¦ ర్వాణార్చితాంగుం డిలన్. 189

గీ. హితము మెఱయసూతుఁ ¦ డీప్రకారమ్మున
నానతీయశౌన ¦ కాదిమునులు
విని ముదంబుతోడ ¦ విశదంబుగాఁ గాకు
ళేశుభక్తిఁ బొదవి ¦ రెలమి మిగుల. 190

మ. అనిశధ్యానమునీంద్రలోకహృదయా ¦ బ్జాధిష్ఠపాదారవిం
దనతానంద జగన్నివేశవరదుం ¦ డాదుర్జనశ్రేణిఖం

డనచక్రాసి గదాదిసాధనసుకృ ¦ ష్ణాకూలదేశాధివా
స నరాధీశ్వరపూజతాంఘ్రియుగ సం ¦ సారార్ణవోత్తారకా. 191

క. శ్రీరమ్యతర భుజాంతర
నారదతుంబురసుగాన ¦ నందితగంగా
తీర శరణ్య సమాగత
వారిజ భవ రుద్రగేయ ¦ వల్లభరాయా! 192

స్రగ్విణి. శ్రీరమా వల్లభా ¦ క్షీరవారాశి సం
చార ఘోరాబ్ధి సం ¦ సారరత్నాక రో
త్తారపాదారవిం ¦ దానతానీక మం
దార బృందారకా ¦ ధారనారాయణా!

గద్య. ఇది శ్రీమత్తిరుమల తాత గురు గురుచరణారుణాబ్జయుగళ సమాశ్రయణ దురితలతాలవిత్ర, హారితసగోత్రపవిత్ర భట్లపెనుమర్తికులోద్భవ గోపాలసచివతనూభవ విద్వజ్జనవినుతాభిరామ కోదండరామప్రణీతంబైన బ్రహ్మాండపురాణోత్తరఖండంబున వల్లభాభ్యుదయం బనెడి శ్రీకాకుళక్షేత్ర మాహాత్మ్యంబునందు సర్వంబును జతుర్థాశ్వాసము.

గీ. విక్రమాఖ్యాబ్ద కార్తిక ¦ విశదపక్ష
పూర్ణమాసికి వల్లభా ¦ భ్యుదయమెల్లఁ
బూర్తిగ నొనర్చె భట్లపెన్ ¦ మర్తివంశ
రత్న మీభువి కోదండ ¦ రామసుకవి.